RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

ఆదివారం 09.02.2025 | సంపుటి : 11 సంచిక : 209 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

27 ఏళ్ల విరామం తర్వాత

ఢిల్లీ పీఠం భాజపా కైవసం

48 సీట్లలో బీజేపీ విజయదుందుభి

22 సీట్లకే పరిమితమైన ఆప్ • ఖాతా తెరవని కాంగ్రెస్ • డబుల్ ఇంజిన్ సర్కార్‌కే హస్తిన ఓటు

- 'హ్యాట్రిక్' కోసంచూసిన ఆప్‌కు చేదుఅనుభవం
- ఓటమి బాట పట్టిన ఆమ్ ఆద్మీ అగ్రనేతలు
- పర్వేశ్ సింగ్ వర్మ చేతిలో కేజ్రీవాల్ పరాజయం
- చివరి రౌండులో బయటపడ్డ సిఎం అతిషి

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఘోర పరాజయం పాలైంది. రెండున్నర దశాబ్దాల సుదీర్ఘ విరామం తరవాత బిజెపి అక్కడ అధికారం చేపట్టబోతోంది. అవినతిని ఏరేస్తానంటూ గద్దెనెక్కిన ఆప్‌ను ప్రజలు ఊడ్చి అవతల పడేశారు. ఈ నెల 5న జరిగిన ఎన్నికలకు సంబంధించి శనివారం ఓట్ల లెక్కింపు జరిగింది. 70 సీట్లకు గాను బిజెపి మ్యాజిక్ ఫిగర్‌ను దాటి 48 సీట్లలో విజయం సాధించింది ఎగ్జిట్ పోల్స్ అంచనాలే కౌంటింగ్‌లో కనిపించాయి. కాంగ్రెస్ ఎక్కడా ఖాతా తెరవలేదు. పోటీ బిజెపి, ఆప్ మధ్యే జరిగినట్లు ఫలితాలు వెల్లడించాయి. మొత్తంగా డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడబోతోంది. ఫలితాలపై బిజెపి హర్షం వ్యక్తం చేయగా, ప్రజల తీర్పును స్వాగతిస్తున్నట్లు అరవింద్ కేజ్రీవాల్ప్రకటించారు. ఇకపోతే ఫలితాల తీరును గమనిస్తే..ముఖ్యంగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఎఫెక్ట్ ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. ఆప్ కీలక నేతలంతా ఒక్కొక్కరుగా ఓటమి పాలయ్యారు. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సహా మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్, సోమనాథ్ భారతి వంటి కీలక నేతలు ఓడిపోయారు. లిక్కర్ స్కామ్‌లో జైలుకెళ్లిని కేజ్రీవాల్, సిసోడియా, సత్యేందర్ జైన్ ఓడిపోవడం గమనార్హం. సాధారణంగా జైలుకు వెళ్లి వచ్చిన ఏ నాయకుడికైనా సానుభూతి వస్తుంది, అయితే ఢిల్లీ ఓటర్లు మాత్రం లిక్కర్ స్కామ్‌లో వీరి హస్తం ఉందని భావించినట్లు

మిగతా 2లో..

అభివృద్ధికి పూచీ నాది

ఢిల్లీ ప్రజల రుణం తీర్చుకుంటాం: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఆప్ నుంచి విముక్తి లభించిందని దిల్లీ ప్రజలు సంతోషంగా ఉన్నారని, దిల్లీని అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటామని ప్రధాని నరేంద్రమోదీ

మిగతా 2లో..

ప్రజల్లోనే ఉంటాం.. సమస్యలపై పోరాడుతాం

ఢిల్లీ ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం : మాజీ సీఎం కేజ్రీవాల్

న్యూఢిల్లీ(జనంసాక్షి): ప్రజా సేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చామని.. ఎన్నికల్లో ఓడినా ప్రజల వెంటే ఉంటామని ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. దిల్లీ ప్రజల తీర్పును

మిగతా 2లో..

విపక్షాల అనైక్యత వల్లే

భాజపాకు అధికారం

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ..

భాజపాకు	ఆమ్ ఆద్మీకి	కాంగ్రెస్
46%	43%	6 %

భాజపాకు,ఆప్‌కు తేడా కేవలం 3 శాతమే

కేజీవ్రాల్, బీజేపీ అభ్యర్థికి మధ్య ఓట్ల అంతరం

4,089 ఓట్లు

మాజీ సీఎం షీలా దీక్షిత్ తనయుడు సందీప్ దీక్షిత్‌కు వచ్చిన ఓట్లు

4,568 ఓట్లు

కేజ్రీవాల్‌కు ఓటమికి కాంగ్రెస్ ఓట్లే కారణం

న్యూఢిల్లీ(జనంసాక్షి): దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల శాతాన్ని ఒకసారి గమనిస్తే.. భారతీయ జనతా పార్టీ దాదాపు 46 శాతం ఓటింగ్‌తో అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఆమ్ ఆద్మీకి 43 శాతం ఓటింగ్ వచ్చింది. కాంగ్రెస్‌కు సైతం 6 శాతం ఓట్లు పోలయ్యాయి. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో వీరిద్దరూ కలిసి పనిచేసి ఉంటే ఫలితం ఇంకోలా ఉండేదని విశ్లేషకులు అంటున్నారు.కాగా దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ కేజీవ్రాల్ న్యూదిల్లీ స్థానం నుంచి ఓటమి చవిచూశారు. భాజపా అభ్యర్థి పర్వేశ్ వర్మ చేతిలో 4,089 ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. ఇదే స్థానంలో పోటీ చేసిన మాజీ సీఎం షీలా దీక్షిత్ తనయుడు సందీప్ దీక్షిత్‌కు 4,568 ఓట్లు రావడం గమనార్హం. దిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోదియా జంగ్‌పురాలో విజయం దక్కలేదు. తన సమీప భాజపా అభ్యర్థి తర్వీందర్ సింగ్ చేతిలో కేవలం 675 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ.. కాల్‌కాజీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఆది నుంచి వెనుకంజలో ఉన్న ఆమె

మిగతా 2లో..

తెలంగాణకు రావాల్సిన నిధులు విడుదల చేయండి

రూ.408.40 కోట్లు చెల్లించాలని ఆర్థికమంత్రి నిర్మలకు డిప్యూటీ సీఎం భట్టి వినతి

న్యూఢిల్లీ(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ను భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర ఆర్థికమంత్రిని ఢిల్లీ సఫ్దర్ జంగ్ రోడ్డులోని ఆమె అధికారిక నివాసంలో డిప్యూటీ సీఎం కలిశారు. గతంలోనూ ఈ అంశాలకు సంబంధించి కేంద్రానికి రాసిన లేఖలను సైతం నిర్మలా సీతారామన్‌కు అందజేశారు.అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని పలు అంశాల పైనా చర్చ జరిగింది. వివిధ కార్పొరేషన్లు ఋణ పునర్వ్యవస్థీకరణపై ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ని భట్టి కోరారు. తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.408.40 కోట్లు తిరిగి చెల్లించేలా పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 విభాగం 94(2) ప్రకారం,

మిగతా 2లో..

అత్యంత ప్రముఖ ప్రాంతంగా మీరాలం బ్రిడ్జిని తీర్చిదిద్దాలి

90 రోజుల్లో డీపీఆర్ తయారు చేసి.. 30 నెలల్లో నిర్మాణం పూర్తి చేయాలి

హైదరాబాద్‌లో కొత్తగా నిర్మిస్తున్న ఫ్లైఓవర్లపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

హైదరాబాద్(జనంసాక్షి): నగరంలో నిర్మిస్తున్న కొత్త ఫ్లైఓవర్లపై మరింత లోతుగా అధ్యయనం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మీరాలం చెరువుపై బ్రిడ్జి నిర్మాణానికి 90 రోజుల్లో డీపీఆర్ తయారు చేసి..30 నెలల్లో నిర్మాణం పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు.హైదరాబాద్‌లోని పలు ప్రాజెక్టులపై పురపాలకశాఖ, జీహెచ్ఎంసీ అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. మీరాలం చెరువుపై సుమారు 2.5 కి.మీ బ్రిడ్జి నిర్మాణానికి అధికారులు మూడు ప్రతిపాదనలు సమర్పించారు. వాటికి పలు మార్పులు, చేర్పులు సూచించిన సీఎం.. రెండు రోజుల్లో పూర్తి సమాచారంతో రావాలని తెలిపారు. మీరాలం బ్రిడ్జిని హైదరాబాద్‌లో అత్యంత ప్రముఖ ప్రాంతంగా తీర్చిదిద్దాలని చెప్పారు. హైదరాబాద్‌లో రహదారుల విస్తరణకు సంబంధించి పలు సూచనలు చేశారు. హైదరాబాద్ లో నిర్మిస్తున్న కొత్త ఫ్లైఓవర్లపై మరింత లోతుగా అధ్యయనం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. మీరాలం చెరువుపై బ్రిడ్జి నిర్మాణానికి 90 రోజుల్లో డీపీఆర్ తయారు చేసి 30 నెలల్లో నిర్మాణం పూర్తి చేయాలని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని పలు ప్రాజెక్టులపై పురపాలక శాఖ, జీహెచ్ఎంసీ అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. మీరాలం చెరువుపై సుమారు రెండున్నర

మిగతా 2లో..

ఎలాంటి ఆదేశాలూ ఇవ్వలేదు

తెలంగాణలో కొత్త రేషన్ కార్డు దరఖాస్తులకు బ్రేక్ ప్రచారంపై ఈసీ వివరణ

హైదరాబాద్,ఫిబ్రవరి8(జనంసాక్షి):కొత్త రేషన్ కార్డులు, కొత్త రేషన్ కార్డుల్లో చేర్పులు, మార్పులకు అవకాశం కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ఎన్నికల కమిషన్ బ్రేక్ వేసిందన్న ప్రచారంతో గందరగోళం నెలకొంది. మీ సేవలో దరఖాస్తు చేసుకునే అవకాశానికి ఇసి బ్రేక్ వేసింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 41 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించిన విషయం తెలిసిందే.. కొత్త రేషన్ కార్డులు, పాత కార్డుల్లో మార్పులు చేర్పులకు మీ సేవా ద్వారా దరఖాస్తులు పెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇది నిరంతర ప్రక్రియ అని అర్హులు దరఖాస్తు చేసుకోవాలని శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా ఇసి బ్రేక్ వేసిందని వార్తలు ప్రచారం జరిగాయి. గతంలో ప్రజాపాలన సదస్సులు ఇటీవల జరిగిన గ్రామ, వార్డు సభల్లో భారీగా దరఖాస్తులు అందాయి. హైదరాబాద్ ప్రజాభవన్‌తో పాటు జిల్లాల్లో ప్రజావాణి కార్యక్రమం లోనూ దరఖాస్తులు వస్తున్నాయి. మీసేవ

మిగతా 2లో..

రూపాయి విలువను శాసిస్తున్న మార్కెట్ శక్తులు

రోజువారీ మార్పులపై పెద్దగా ఆందళన అవసరం లేదు

దీర్ఘకాల, మధ్యస్థ కాలంలో రూపాయి విలువ మార్పుపైనే ఆర్‌బీఐ దృష్టి సారిస్తుంది

ఆర్థికమంత్రి నిర్మలతో ఆర్‌బిఐ గవర్నర్ భేటీ అనంతరం ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి

న్యూఢిల్లీ(జనంసాక్షి): డాలరుతో రూపాయి విలువను మార్కెట్ శక్తులు నిర్ణయిస్తాయని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. దేశీయ కరెన్సీ రూపాయి విలువ క్షీణించడంపై సంజయ్ మల్హోత్రా స్పందించారు. రూపాయి విలువ రోజువారీ మార్పులపై ఆర్‌బీఐ పెద్దగా ఆందళన చెందబోదని తెలిపారు. దీర్ఘకాల, మధ్యస్థ కాలంలో రూపాయి విలువ మార్పుపైనే ఆర్‌బీఐ దృష్టి సారిస్తుందని చెప్పారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అనంతరం ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. డాలరుతో రూపాయి మారకం విలువ 87.50గా ఉంది. ఆర్‌బీఐ తాజాగా 25 బేసిస్ పాయింట్ల మేర రెపోరేటును సవరించిన నేపథ్యంలో 9 పైసలు మేర బలపడింది. ఈ నేపథ్యంలో

మిగతా 2లో..

కాంగ్రెస్‌ది అసమర్థ పాలన

ఆ పార్టీ నాయకులు ప్రజల్లోకి వెళ్లే పరిస్థితి లేదు : కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి):సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థత పాలన వల్ల ఆ పార్టీ నాయకులు ప్రజల్లోకి వెళ్లే పరిస్థితి లేదని, ఒకవేళ వెళితే మాత్రం వెంటపడి మరీ తంతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా పోలీస్ సెక్యూరిటీ లేకుండా బయట తిరిగే అవకాశం లేదని చెప్పారు. ప్రజలు తిడుతున్న తిట్లకు రేవంత్ రెడ్డి కాకుండా వేరే వాళు ఉంటే ఆత్మహత్య చేసుకునేవారని ఆరోపించారు. తెలుగు భాషలో ఉన్న అన్ని తిట్లను ప్రజలు కాంగ్రెస్ పార్టీని తిడుతున్నారని చెప్పారు. సిర్పూర్ కాగజ్‌నగర్ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం

మిగతా 2లో..

ట్రంప్ ఆదేశాలకు బ్రేకులు

ఉద్యోగుల సెలవుపై ఆర్డర్‌కు కోర్టు బ్రేక్

న్యూయార్క్(జనంసాక్షి):ప్రపంచంలోని అతిపెద్ద సహాయ సంస్థ అయిన 'అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ' లోని ఉద్యోగులను సెలవుపై పంపిస్తూ అధ్యక్షుడు ట్రంప్ జారీ చేసిన సంగతి ఆదేశాలకు తాజాగా బ్రేక్ పడింది. అమెరికాలోని ఫెడరల్ న్యాయమూర్తి కార్ల్ నికోల్స్ ట్రంప్ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ట్రంప్ నిర్ణయంతో విదేశాలలోని యూఎస్ ఏఐడీ ఉద్యోగులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అసోసియేషన్, అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ గవర్నమెంట్ ఉద్యోగులు వాదించారు. ఈ వాదనలతో కోర్టు ఏకీభవించింది. దీంతో ట్రంప్ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేస్తునట్లు జడ్జి పేర్కొన్నారు. అంతేకాక.. ఇప్పటికే సెలవులో ఉన్న యూఎస్ఏఐడీ సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించారు. అంతకుముందు 'యూఎస్ఏఐడీని మూసివేయాలి' అంటూ ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా రాసుకొచ్చారు. యూఎస్ఏఐడీలో 10 వేల మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు. ఈ సంఖ్యను 300 దిగువకు తీసుకురావాలని సూచిస్తున్నారు. కేవలం 294 మంది మాత్రమే ఏజెన్సీలో పనిచేసేలా ట్రంప్ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అందులోభాగంగా 30 రోజుల్లోగా వారంతా ఇళ్లకు తిరిగి వెళ్లాలని ఆదేశించారు. ఆదేశాలకు ముందు ఈ సహాయ సంస్థను తీవ్రవాద ఉన్మాదులు నడుపుతున్నారని, వాళ్లందరినీ వెళ్లగొట్టేస్తానని ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అటు డోజ్ విభాగ సారథి, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా దీనిపై మాట్లాడుతూ..

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
09.02.2025

ఢిల్లీలో సీఎం రేసులో పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ!

విజయంతో ముఖ్యమంత్రి అభ్యర్థిపై చర్చ

తెరపైకి పలువురు పేర్లు

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఢిల్లీ రాష్ట్రం బీజేపీ వశం అయ్యింది. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ అసెంబ్లీని భారతీయ జనతా పార్టీ దక్కించుకున్నది. ఈ గెలుపుతో బీజేపీలో కొత్త ఉత్సాహం వచ్చింది. ఢిల్లీలో 70 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. మ్యాజిక్ ఫిగర్ 36 స్థానాలకు మంచి బీజేపీ స్పష్టమైన ఆధిక్యంలో దూసుకెళ్లింది. ఈ క్రమంలోనే ఢిల్లీలో బీజేపీ సీఎం అభ్యర్థి ఎవరు.. రేసులో ఎవరు ఉన్నారు అనేది చర్చగా మారింది. పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ. బీజేపీ కీలక నేత. ఆప్ అగ్రనేత కేజీవ్రాల్‌ను గట్టిగా ఢీకొట్టిన లీడర్ గా పేరుంది. న్యూ ఢిల్లీ స్థానం నుంచి అరవింద్ కేజీవ్రాల్ పై బీజేపీ అభ్యర్థిగా రంగంలోకి దిగారు. కేజీవ్రాల్ ను ఓడించారు. 3 వేల 182 ఓట్లతో కేజీవ్రాల్ పై గెలిచారు. ఇతను ఢిల్లీ మాజీ సీఎం సాహిబ్ సింగ్ వర్మ కుమారుడే ఇతను. సీఎం రేసులో ఉన్న మొదటి వ్యక్తి ఇతనే. ఆప్ పార్టీని ఛాలెంజ్ చేసి.. కేజీవ్రాల్ పై పోటీ చేసి మరీ గెలిచి.. ఢిల్లీ సీఎం రేసులో మొదటి స్థానంలో ఉన్నారు పర్వేష్ సాహెబ్ సింగ్ వర్మ.మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీనే రమేష్ బిదూరి. ఇతను కరుడుగట్టిన ఆర్ఎస్ఎస్ వాది. మొదటి నుంచి బీజేపీ పార్టీలోనే ఉన్నారు. సంఘ్ పరివార్ తో గట్టి అనుబంధం ఉంది. ఢిల్లీ సీఎం ఆతిశీపై పోటీ చేశారు. చివరి వరకు గట్టి పోటీ ఇచ్చారు. కేవలం వెయ్యి ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఢిల్లీలోనే పుట్టి పెరిగిన రమేష్ బిదూరి.. వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ తరచూ వార్తల హెడ్ లైన్స్ లో ఉంటుంటారు. ప్రియాంక గాంధీ, ఆతిశీలపై ఈ ఎన్నికల ప్రచారంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసి హైలెట్ అయ్యారు. ఢిల్లీ సీఎం రేసులో గట్టిగా వినిపిస్తున్న పేర్లలో రమేశ్ బిదూరి ఒకరు. కాకపోతే ఓడిపోవటం అనేది ఆయన కొద్దిగా మైనస్. అయినా సంఘ్ పరివార్ నుంచి గట్టి మద్దతు అతని ప్లస్ కాబోతున్నది. ఢిల్లీ మాజీ సీఎం సుష్మా స్వరాజ్ కుమార్తెనే బన్సూరి స్వరాజ్. న్యూ ఢిల్లీ లోక్ సభ స్థానం నుంచి బీజేపీ ఎంపీగా ఉన్నారు. లాయర్ కూడానూ. అధిష్ఠానం దగ్గర మంచి పరిచయాలు ఉన్నాయి. మోదీ, అమిత్ షాతో ఉన్న పరిచయాలు కలిసి వచ్చే అంశం. ఢిల్లీ సీఎంగా మహిళను చేయాలి అనుకుంటే మాత్రం పరిశీలించే పేర్లలో బన్సూరి స్వరాజ్ ఒకరు. మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ పేరు కూడా ఢిల్లీ సీఎం రేసులో వినిపిస్తున్న పేర్లలో ఒకరు. మాజీ ఎంపీ. రాహుల్ గాంధీని 2019 ఎన్నికల్లో ఓడించారు. 2024 ఎన్నికల్లో రాహుల్ గాంధీపై ఓడిపోయారు. ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో బాగా పని చేశారనే పేరు ఉంది. మీడియాలో కాకుండా గ్రౌండ్ వర్క్ చేశారని నేతలు చెబుతున్నారు. మోదీకి దగ్గర వ్యక్తి. హైకమాండ్ తో మంచి సంబంధాలు ఉన్నాయి. ఢిల్లీ సీఎం రేసులో వినిపిస్తున్న పేర్లలో స్మృతి ఇరానీ ఒకరు. దుష్యంత్ గౌతమ్ బీజేపీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. దళిత నాయకుడిగా పేరుంది. ఈ ఎన్నికల్లో కరోల్ బాగ్ అసెంబ్లీ సీటు నుంచి పోటీ చేసిన దుష్యంత్ కుమార్ గౌతమ్.. ఆప్ అభ్యర్థి విశేష్ రవి చేతిలో ఓడిపోయారు. ఇది ఆయన మైనస్ పాయింట్. ఇదే సమయంలో దళిత నాయకుడిగా.. బీజేపీ పొలిట్ బ్యూరోలో మంచి పట్టున్న నేత. ఇది ప్లస్ అయినా.. ఓడిపోవటం అనేది మైనస్. దళిత లీడర్ నుంచి చూస్తే అతనికే ప్రయార్టీ ఉంటుంది అంటున్నారు.

అవినీతి వల్లే ఆప్ ఓటమి

కాంగ్రెస్ పార్టీ

న్యూఢిల్లీ(జనంసాక్షి): దేశ రాజధాని దిల్లీ లో భాజపా విజయంతో పార్టీ నేతలంతా సంబరాల్లో మునిగిపోయారు. గత 27 ఏళ్లుగా కాంగ్రెస్, ఆప్‌లకు అధికారమిచ్చిన ప్రజలు ఈసారి కాషాయ పార్టీకి పట్టం కట్టారు. ఫలితాలపై భాజపా నేతలతో పాటు ప్రతిపక్ష నేతలు కూడా స్పందించారు. 'తప్పుడు వాగ్దానాలతో తమను మోసం చేయలేరని దిల్లీ ప్రజలు ఓటేసి నిరూపించారని హోంమతం÷-రి అమిత్ షా అన్నారు. కలుషితమైన యమునా, తాగునీటి సమస్య, అస్తవ్యస్తంగా మారిన రోడ్లు, మురుగు కాలువలు, మద్యం దుకాణాలు ఇలా ప్రతి దానికి సమాధానం ఇచ్చారని అన్నారు. దిల్లీలో భాజపా విజయం కోసం అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలకు నా అభినందనలు. మహిళల పట్ల గౌరవం, స్వయం ఉపాధికి అవకాశాలు ఇలా ఎన్నో భాజపా ప్రభుత్వంలోనే సాధ్యం. ప్రధాని మోదీ నేతృత్వంలో ఇప్పుడు ఆదర్శవంతమైన రాజధానిగా రూపుదిద్దుకుంటుందని కేంద్రమంత్రి అమిత్ షా హామీఇచ్చారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించినదాని కన్నా భాజపా భారీ విజయం సాధించిందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ప్రజలు మాపై విశ్వాసం ఉంచారు. దేశ రాజధానికి కాలుష్యం నుంచి విముక్తి కల్పిస్తాం. సుందరమైన నగరంగా తీర్చిదిద్దుతాం అని స్పష్టం చేశారు. దిల్లీ ప్రజలకు నా ధన్యవాదాలు. ఇది ప్రధాని మోదీ విజయం. ఇప్పుడున్న ఆప్.. 2015 నాటిది కాదని నేను ఆ పార్టీకి రాజీనామా చేసిన సమయంలోనే చెప్పాను. ఇప్పుడు దానికి ప్రజలు సమాధానం ఇచ్చారని భాజపా నేత కైలాశ్ గహ్లోత్ అన్నారు. అవినీతి, కుంభకోణాల పార్టీలను దిల్లీ ప్రజలు తిప్పికొట్టారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ద్వారా అభివృద్ధిని కోరుకున్నారని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అభిప్రాయపడ్డారు. ఇది ఆమ్‌ఆద్మీకి ఎదురుదెబ్బే. కానీ, ప్రజల తీర్పును అంగీకరిస్తున్నాం. వారి అభిప్రాయాన్ని గౌరవిస్తున్నాం. భాజపా నియంతృత్వానికి వ్యతిరేకంగా తమ పోరాటం కొనసాగిస్తాం అని ఢిల్లీ సీఎం ఆతిశీ అన్నారు. ప్రధాని మోదీ విధానాలకు సమర్థన కన్నా.. కేజీవ్రాల్ మోసపూరిత రాజకీయాలకు తిరస్కరణను ఈ ఫలితాలు చాటిచెప్పాయి. కేజీవ్రాల్ హయాంలో జరిగిన వివిధ కుంభకోణాలను కాంగ్రెస్ కూడా ఎత్తిచూపిందని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ అన్నారు. ప్రస్తుత పాలనతో దిల్లీ ప్రజలు విసిగిపోయారు. వారు మార్పు కోరుకున్నారని వయనాడ్ ఎంపి, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ అన్నారు. ఈ ఫలితాలను తాము విశ్లేషించుకుంటామని అన్నారు. మహిళల గౌరవానికి భంగం కలిగించి.. వారిని ఇబ్బందులకు గురి చేసే వాళ్లని భగవంతుడు శిక్షిస్తాడని ఆప్ ఎంపీ స్వాతి మాలీవాల్ అన్నారు.

మా అమ్మను గృహనిర్బంధం చేశారు

మెహబూబా కూతురు ఇల్తిజా ఆరోపణ

శ్రీనగర్(జనంసాక్షి):తనను, తన తల్లి, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ పిడిపి అధినేత్రి మెహబూబా ముఫ్తీలను శనివారం గృహ నిర్బంధంలో ఉంచినట్లు పిడిపి నాయకురాలు ఇల్తిజా ముఫ్తీ పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో వీడియోను పోస్టు చేసారు. బుధవారం సైన్యం కాల్పుల్లో మరణించిన ట్రక్ డ్రైవర్ కుటుంబాన్ని పరామర్శించడానికి పిడిపి అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ సోపోర్‌కు వెళ్ళాలని అనుకున్నారు. ఆమె మాట్లాడతూ 'నా తల్లిని, నన్ను గృహ నిర్బంధంలో ఉంచారు. సైన్యం వసీం మీర్‌ను కాల్చి చంపిన సోపోర్‌ను సందర్శించడానికి ఆమె వెళ్లాల్సి ఉన్నందున మా గేట్లు మూసివేశారు'

27 ఏళ్ల విరామం తర్వాత..

ఢిల్లీ పీఠం భాజపా కైవసం

ఉన్నారు. అందుకే ముగ్గురిని కూడా చావుదెబ్బ తీశారు. తనను కావాలనే బీజేపీ టార్గెట్ చేస్తోందని కేజీవ్రాల్ పదేపదే ఆరోపించినప్పటికీ ఢిల్లీ ఓటర్లు నమ్మలేదు. లిక్కర్ స్కామ్‌కి తోడు శీష్ మహల్, ప్రభుత్వ వ్యతిరేకత, మధ్య తరగతి వర్గాలు బీజేపీ వైపు వెళ్లడం ఇవన్నీ ఆప్ ఓటమికి కారణమని చెప్పవచ్చు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌ని విచారిస్తున్న సీబీఐ, ఈడీలు ఈ కేసులో ఆప్ నేతల్ని అరెస్ట్ చేశారు. బెయిల్‌పై బయటకు వచ్చిన కేజీవ్రాల్ తన పదవికి రాజీనామా చేసి, అతిశీ మార్లెనాకు ఢిల్లీ పగ్గాలు అప్పగించి, అనధికార సీఎంగా పనిచేశారనే వాదనలు ఉన్నాయి. అయితే, తన నిజాయితీని ఢిల్లీ ప్రజలు నమ్ముతారని, మళ్లీ తననే అధికారంలోకి తీసుకువస్తారని కేజీవ్రాల్ భావించారు. తన నిజాయితీకి అసెంబ్లీ ఎన్నికలు రెఫరెండం అని, తనను కాపాడే బాధ్యత ఢిల్లీ ఓటర్లదే అని సెంటిమెంట్ కామెంట్స్ చేశారు. అయినా కూడా జైలుకు వెళ్లి వచ్చిన ముగ్గురు నేతలకు ఓటమి తప్పలేదు. ఇకపోతే కేజ్రీవాల్‌ను మాజీ సిఎం సాహిబ్‌సింగ్ వర్మ కుమారుడు బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ ఓడించి సంచలనం సృష్టించారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో దిల్లీ ఓటర్లు భాజపాకు పట్టం కట్టారు. ఘన విజయాన్ని అందించారు. కమలదళం హోరులో.. గత మూడు పర్యాయాలు అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ కొట్టుకుపోయింది. శనివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్ (36)ను దాటి 43 స్థానాల్లో విజయం సాధించింది. మరో 5 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. అంటే 48 స్థానాల్లో కమలం హవా కనబర్చింది. వరుసగా నాలుగోసారి అధికారంలోకి రావాలనుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఆశలకు భాజపా గండికొట్టింది. అంతేకాదు.. ఆప్ అధినేత కేజీవ్రాల్ సహా పలువురు పార్టీ పెద్దలకూ ఓటమి తప్పలేదు. ఫలితాల్లో ఆప్ 19 చోట్ల విజయం సాధించింది. మరో 3 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. మొత్తంగా 22 స్థానాలకు పరిమితమైంది. ఇక, కాంగ్రెస్ ఈ ఎన్నికల్లోనూ ఏ మాత్రం ప్రభావం చూపించలేక పోయింది. కనీసం ఒక్క స్థానంలోనూ ఆధిక్యం సాధించలేకపోయింది. దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ కేజీవ్రాల్ న్యూదిల్లీ స్థానం నుంచి ఓటమి చవిచూశారు. భాజపా అభ్యర్థి పర్వేశ్ వర్మ చేతిలో 4,089 ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. ఇదే స్థానంలో పోటీ చేసిన మాజీ సీఎం షీలా దీక్షిత్ తనయుడు సందీప్ దీక్షిత్‌కు 4,568 ఓట్లు రావడం గమనార్హం. దిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోదియా జంగ్‌పురాలో విజయం దక్కలేదు. తన సమీప భాజపా అభ్యర్థి తర్వీందర్ సింగ్ చేతిలో కేవలం 675 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ.. కాల్‌కాజీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఆది నుంచి వెనుకంజలో ఉన్న ఆమె చివరి రౌండ్లలో అనూహ్యంగా పుంజుకున్నారు. భాజపా అభ్యర్థి రమేశ్ బిధూరిపై 3,521 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఆప్ సీనియర్ నేత సత్యేంద్ర జైన్ షాకూరి బస్తీలో ఓటమిపాలయ్యారు. ఇక్కడ భాజపా అభ్యర్థి కర్నాల్ సింగ్ 20,998 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ గ్రేటర్ కైలాష్ స్థానంలో పరాజయం పాలయ్యారు. ఈ స్థానంలో భాజపా నాయకురాలు శిఖా రాయ్ 3,188 ఓట్ల తేడాతో నెగ్గారు. బిజ్వాసన్ నియోజకవర్గం నుంచి భాజపా నేత కైలాశ్ గెహ్లోత్ విజయం సాధించారు. తన సమీప ఆప్ అభ్యర్థి సురేందర్ భరద్వాజ్‌పై 9,833 ఓట్లతో గెలుపొందారు. భాజపా నేత అర్వింద్‌కర్ సింగ్ లవ్లీ గాంధీ నగర్‌లో విజయం సాధించారు. ఆప్ అభ్యర్థిపై 12,748 ఓట్ల మెజార్టీతో నెగ్గారు.'ఇంకా కొట్టుకుంటూ ఉండండి' అంటూ ఒమర్ అబ్దుల్లా వంటి ఇండియా కూటమి నేతలు అసహనం వ్యక్తంచేయడమూ విపక్షాల అనైక్యతకు అద్దం పడుతోంది. ఓ విధంగా ఇదే అనైక్యత భాజపాకు వరంగానూ మారుతోంది. అలాగని భాజపా సొంత బలాన్ని కొట్టిపారేయలేమని, పోరాట స్ఫూర్తిని తక్కువ చేయడానికి లేదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అవినీతి వ్యతిరేక ఉద్యమం ద్వారా దిల్లీ ఎన్నికల్లో విజయం సాధించిన ఆమ్ ఆద్మీ పార్టీకి, కాంగ్రెస్‌కు మధ్య మొదటి నుంచీ పిల్లి-ఎలుక వైరమే. 2013లో తొలిసారి ఆమ్ ఆద్మీ పార్టీ

ప్రజల్లోనే ఉంటాం.. సమస్యలపై పోరాడుతాం

శిరసావహిస్తామన్నారు. పదేళ్లలో దిల్లీ ప్రజల కోసం ఎంతో చేశామని చెప్పారు. విద్య, వైద్య మౌలిక సదుపాయాల కోసం ఎంతో కృషి చేసినట్లు వెల్లడించారు. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను భాజపా అమలు చేయాలన్నారు. గెలిచిన భాజపా నేతలకు ఈ సందర్భంగా కేజ్రీవాల్ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో గట్టిగా పోరాడిన ఆప్ నేతలు, కార్యకర్తలకూ కేజ్రీవాల్ ధన్యవాదాలు తెలిపారు.తమ పార్టీ అధికారం కోసం రాజకీయాల్లోకి రాలేదని..ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో తాము ఆప్‌ను స్థాపించామని కేజ్రీవాల్ అన్నారు. నిరంతరం ప్రజల అభివృద్ధి, హక్కుల కోసం పోరాడామని వెల్లడించారు. తమ ప్రభుత్వం దిల్లీ ప్రజలకు ఉచిత విద్య, కరెంట్, వైద్యం, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించిందని..మరే పార్టీ ఈ విధమైన సౌకర్యాలు అందించలేదని పేర్కొన్నారు. దిల్లీ సీఎం ఆతిశీ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి ఆప్‌కు ఎదురుదెబ్బ అని అన్నారు. తనపై నమ్మకంతో కాల్‌కాజీ ఓటర్లు తనను గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఇది సంబరాలు చేసుకునే సమయం కాదని..భాజపా చేస్తున్న అక్రమాలకు, అవినీతికి వ్యతిరేకంగా తమ పార్టీ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు.ఆప్‌నేతల పాలనా వైఫల్యాలు, కుంభకోణాల ఆరోపణలు, యమునా నది కాలుష్యం మొదలైన వాటి వల్ల అధికార ఆమ్‌ఆద్మీ దిల్లీ ఎన్నికల్లో పరాజయం పాలయ్యింది. పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సహా పలువురు సీనియర్ నేతలు ఓటమిని ఎదుర్కొన్నారు. దాదాపు 27 ఏళ్ల తర్వాత భాజపా దేశ రాజధానితో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది.

అభివృద్ధికి పూచీ నాది

అన్నారు.దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా భాజపా శ్రేణులు ఆ పార్టీ ప్రధాన కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మోదీని గజమాలతో సత్కరించారు. విజయోత్సవ సభలో ప్రధాని మాట్లాడుతూ.. దిల్లీ ప్రజల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోందన్నారు. దిల్లీ విజయంతో భాజపా కార్యకర్తల్లో ఉత్సాహం పెరిగిందన్నారు."దిల్లీలో విజయం సామాన్య విజయం కాదు. వికసిత్ రాజధానిగా మార్చే అవకాశం మాకు ఇచ్చారు. దిల్లీని అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటాం. మా పార్టీపై నమ్మకం ఉంచిన దిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు. దిల్లీ ప్రజలు చూపించిన ప్రేమను అనేక రెట్లు పెంచి తిరిగిస్తాం. పదేళ్ల కష్టాలు, సమస్యల నుంచి దిల్లీకి విముక్తి లభించింది. పదేళ్లపాటు దిల్లీని అహంకారంతో పరిపాలించారు. ఇక నుంచి దిల్లీలో వికాస్, విజన్, విశ్వాస్ నినాదాలతో పరిపాలన. దిల్లీ విజయానికి కష్టపడిన కార్యకర్తలకు అభినందనలు. నిజమైన విజేతలు దిల్లీ ప్రజలే. అడ్డదారుల్లో వచ్చిన వారికి ప్రజలు షాక్ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా 3 సార్లు మొత్తం సీట్లు మాకే ఇచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కారుపై ఇక్కడి ప్రజలు నమ్మకం ఉంచారు. హరియాణా, మహారాష్ట్రలో కూడా గొప్ప విజయం సాధించాం.దిల్లీ మామూలు నగరం కాదు.. మినీ భారత్. దిల్లీలో గెలిచామంటే దేశమంతా భాజపాను దీవించినట్లే. దిల్లీ అభివృద్ధికి నాది గ్యారెంటీ. మెట్రో పనులు ముందుకెళ్లకుండా ఆప్ నేతలు అడ్డుకున్నారు. ఆయుష్మాన్ భారత్ లాభం దిల్లీ ప్రజలకు దక్కకుండా చేశారు. దిల్లీలో అభివృద్ధికి ఎవరు అడ్డుపడుతున్నారో ప్రజలు గ్రహించారు. అన్నీ ఆలోచించే ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కారును కోరుకున్నారు. దిల్లీ అభివృద్ధి కోసం పగలు, రాత్రి పనిచేస్తాం. పూర్వాంచల్ ప్రజల ప్రేమ, విశ్వాసం ఎప్పటికీ మరిచిపోలేం. ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో నిజమైన అభివృద్ధి చూడొచ్చు. మన పనితీరు చూసే అనేక రాష్ట్రాల్లో మళ్లీ మనకే అధికారం కట్టబెట్టారు. హరియాణాలో సుపరిపాలనకు నాంది పలికాం. మహారాష్ట్ర రైతులకు అన్ని విధాలా అండగా ఉన్నాం. ఏపీలో చంద్రబాబు తన ట్రాక్ రికార్డు నిరూపించుకున్నారు. సుపరిపాలన ఫలాలు పేదలు, మధ్యతరగతి ప్రజలకు దక్కాయి. దిల్లీ మెట్రోను మొట్టమొదట మేమే ప్రారంభించాం. అనేక నగరాల్లో విమానాశ్రయాలు ఏర్పాటు చేస్తున్నాం. దిల్లీని వాయుకాలుష్యం, పారిశుద్ధ్య సమస్యలు పీడిస్తున్నాయి. దిల్లీని సరికొత్త ఆధునిక నగరంగా మారుస్తాం" అని మోదీ హామీ ఇచ్చారు. "దిల్లీలో చరిత్రాత్మక విజయం సాధించాం. ఈ విజయం కోసం కార్యకర్తలు ఎంతో కృషి చేశారు. మోదీ నేతృత్వంలో పార్టీ వరుస విజయాలు సాధిస్తోంది. దిల్లీ ప్రజలు మా పార్టీపై విశ్వాసం ఉంచారు. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లోనూ దిల్లీ ప్రజలు మా వెంట ఉన్నారు. 7 లోక్‌సభ సీట్లలోనూ మా పార్టీని గెలిపించారు. పేదలు, బలహీనవర్గాల జీవితాల్లో మార్పు తేవడమే మోదీ లక్ష్యం. దిల్లీలో సుపరిపాలన అందించేందుకు కట్టుబడి ఉన్నాం. దిల్లీ ప్రజలు సురక్షితమైన తాగునీరు, మంచి రహదారులు కోరుకుంటున్నారు అని అన్నారు.

కాంగ్రెస్‌ది అసమర్థ పాలన

శనివారం తెలంగాణ భవన్‌లో జరిగింది. స్థానిక ఎన్నికలపై బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. 140ఎకరాల భూమి కోసం కొడంగల్‌ల్లోని ఒక ఊరికి 450మంది పోలీసులను సీఎం రేవంత్ పంపించారని ఆరోపించారు. తెలంగాణలో పేదవాళ్లు బతుక వద్దా అని ప్రశ్నించారు. ఖచ్చితంగా వాళ్ల ఇళ్లను, దుకాణాలను రేవంత్ రెడ్డి కూలగొడతారని అన్నారు. అప్పుడప్పుడు సూర్యుడు కూడా మబ్బుల చాటుకు వెళ్తాడని.. కేసీఆర్ కూడా తప్పకుండా తిరిగి ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ అధికారంలోకి వస్తారని తెలిపారు. సిర్పూర్ కాగజ్‌నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉందని తెలిపారు. కాగజ్ నగర్‌లో బీఆర్ఎస్‌ను బలోపేతం చేశామని అన్నారు. కాగజ్‌గర్ పేపర్ మిల్లును తెరిపించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నం చేశానని గుర్తుచేశారు. కేసీఆర్‌తోనే బహుజనుల అభివృద్ధి జరుగుతుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నమ్మారని తెలిపారు. 8మంది చొప్పున కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణ నుంచి గెలిచిన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి తెచ్చింది శూన్యమని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వలేమని చెప్పినా.. ఒక్క కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఎందుకు నోరు మెదపలేదని నిలదీశారు. లోక్‌సభలో తాము ఉండుంటే కేంద్ర ప్రభుత్వంపై కోట్లాడే వారమని కేటీఆర్ తెలిపారు.

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి నోటీసులు

హైదరాబాద్(జనంసాక్షి):మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి అల్వాల్ పోలీసులు ఇండియన్ కోడ్ సెక్షన్ 35(3) ప్రకారం శుక్రవారం నోటీసులు జారీ చేశారు. గతేడాది మార్చిలో జీహెచ్ఎంసీ అల్వాల్ సర్కిల్ కార్యాలయంలోకి విధుల నిర్వహణకు డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరెడ్డి వెళ్తుండగా ఎమ్మెల్యే, ఆయన అనుచరులు అడ్డుకుని విధులకు ఆటంకం కలిగించారని డీసీ అల్వాల్ పోలీసులకు 6 మార్చి, 2024లో ఫిర్యాదు చేశారు. డిప్యూటీ కమిషనర్‌పై ఎమ్మెల్యే ఆయన అనుచరులు భౌతికదాడికి ప్రయత్నించడంతో పాటు అసభ్యంగా మాట్లాడారని, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆయన అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీసీ లిఖిత పూర్వకంగా పోలీసులను కోరారు. దీంతో దర్యాప్తు చేపట్టిన అల్వాల్ పోలీసులు ఎమ్మెల్యేతో పాటు మరో ఇద్దరికి నోటీసులను పంపారు.

విపక్షాల అనైక్యత వల్లే భాజపాకు అధికారం

చివరి రౌండ్లలో అనూహ్యంగా పుంజుకున్నారు. భాజపా అభ్యర్థి రమేశ్ బిధూరిపై 3,521 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఆప్ సీనియర్ నేత సత్యేంద్ర జైన్ షాకూరి బస్తీలో ఓటమిపాలయ్యారు. ఇక్కడ భాజపా అభ్యర్థి కర్నాల్ సింగ్ 20,998 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ గ్రేటర్ కైలాష్ స్థానంలో పరాజయం పాలయ్యారు. ఈ స్థానంలో భాజపా నాయకురాలు శిఖా రాయ్ 3,188 ఓట్ల తేడాతో నెగ్గారు. బిజ్వాసన్ నియోజకవర్గం నుంచి భాజపా నేత కైలాశ్ గెహ్లోత్ విజయం సాధించారు. తన సమీప ఆప్ అభ్యర్థి సురేందర్ భరద్వాజ్‌పై 9,833 ఓట్లతో గెలుపొందారు. భాజపా నేత అర్వింద్‌కర్ సింగ్ లవ్లీ గాంధీ నగర్‌లో విజయం సాధించారు. ఆప్ అభ్యర్థిపై 12,748 ఓట్ల మెజార్టీతో నెగ్గారు.'ఇంకా కొట్టుకుంటూ ఉండండి' అంటూ ఒమర్ అబ్దుల్లా వంటి ఇండియా కూటమి నేతలు అసహనం వ్యక్తంచేయడమూ విపక్షాల అనైక్యతకు అద్దం పడుతోంది. ఓ విధంగా ఇదే అనైక్యత భాజపాకు వరంగానూ మారుతోంది. అలాగని భాజపా సొంత బలాన్ని కొట్టిపారేయలేమని, పోరాట స్ఫూర్తిని తక్కువ చేయడానికి లేదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అవినీతి వ్యతిరేక ఉద్యమం ద్వారా దిల్లీ ఎన్నికల్లో విజయం సాధించిన ఆమ్ ఆద్మీ పార్టీకి, కాంగ్రెస్‌కు మధ్య మొదటి నుంచీ పిల్లి-ఎలుక వైరమే. 2013లో తొలిసారి ఆమ్ ఆద్మీ పార్టీ అధికారం చేపట్టింది కూడా కాంగ్రెస్ అధికారాన్ని కూలదోసే! ఆ ఎన్నికల్లో 28 సీట్లు గెలుపొందిన ఆమ్‌ఆద్మీ పార్టీ.. అదే కాంగ్రెస్ మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం గమనార్హం. అయితే 49 రోజులకే ఆ ప్రభుత్వం కుప్పకూలింది. మళ్లీ 2015 ఎన్నికల్లో ఏకంగా 67 సీట్లలో, 2020 ఎన్నికల్లో 62 సీట్లతో వరుస ఘన విజయాలు సాధించింది. ఆయా ఎన్నికల్లో భాజపా రెండో స్థానంలో నిలవగా.. కాంగ్రెస్ మూడో స్థానానికి పరిమితమైంది. ఒక్క దిల్లీలోనే కాదు పంజాబ్‌లోనూ కాంగ్రెస్‌ను కూలదోసి ఆప్ అధికారంలోకి వచ్చింది. అంటే రెండు చోట్లా కాంగ్రెస్ ప్రభుత్వాలకు గండి కొట్టింది ఆమ్ ఆద్మీనే.2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు భాజపా విజయాన్ని అడ్డుకోవడమే లక్ష్యంగా ఇండియా కూటమి ఏర్పడింది. ఆ ఎన్నికల్లో భాజపా వ్యతిరేక పార్టీలన్నీ జట్టుకట్టాయి. దిల్లీలో కాంగ్రెస్, ఆప్ కలిసి పోటీ చేశాయి. అయినా ఏడుకు ఏడు సీట్లూ భాజపా ఖాతాలోనే పడ్డాయి. పంజాబ్‌లో మాత్రం మళ్లీ వేర్వేరుగా పోటీ పడ్డాయి. అక్కడ ఈ రెండు పార్టీల మధ్యే ప్రధాన పోటీ నడిచింది. కాంగ్రెస్- 7, ఆప్-3 స్థానాలు గెలుచుకున్నాయి. మళ్లీ హరియాణాలో 10 స్థానాలకు గానూ రెండు పార్టీలు కలిసి పోటీ చేశాయి. ఇక్కడ భాజపా, ఇండియా కూటమి పార్టీలు ఐదేసి స్థానాలు గెలుపొందాయి. అక్కడికి కొన్ని రోజులకే జరిగిన హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారానికి దూరం చేసి భాజపా విజయం సాధించడం గమనార్హం.ఇండియా కూటమిలో ఆప్, కాంగ్రెస్ మాత్రమే కాదు.. ఇతర పార్టీలదీ అదే వైఖరి. కేరళలో కాంగ్రెస్, సీపీఎం నేతృత్వంలోని కూటముల మధ్యే పోటీ నడిచింది. పశ్చిమ బెంగాల్‌లో వచ్చేసరికి అవే రెండు పార్టీలు కలిసి పోటీ చేశాయి. ఇండియా కూటమిలో భాగమైన తృణమూల్ కాంగ్రెస్ వేరుగా పోటీ చేసింది. తాజాగా దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే సీన్ రిపీట్ అయ్యింది. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత ఓ దశలో

అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ నిధులు విడుదల చేయండి

- పేదలను విద్యకు దూరం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజం

హైదరాబాద్ (జనంసాక్షి) : అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ నిధులు విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు విదేశీ విద్యను దూరం చేస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఫీజు రియంబర్స్ మెంట్ నిధులను కూడా విడుదల చేయకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తుందని ఎమ్మెల్సీ కవిత గళమెత్తారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద ఎంపికై వివిధ దేశాల్లో చదువుకుంటున్న తెలంగాణకు చెందిన విద్యార్థులతో ఏర్పాటు చేసిన జూమ్ మీటింగ్ లో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. దాదాపు 200 మంది విద్యార్థులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... బీఆర్ఎస్ హయాంలో సదుద్దేశంతో కేసీఆర్ ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. పేద విద్యార్థులకు కూడా విదేశీ విద్య అందాలన్నది కేసీఆర్ ఆలోచన అని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకం ఉద్దేశాలకు తూట్లు పొడుస్తున్నదని ధ్వజమెత్తారు. రెండో విడత నిధులను ఎందుకు విడుదల చేయడం లేదు కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులను ప్రభుత్వం ఎందుకు చులకనగా చూస్తున్నదని నిలదీశారు. స్కాలర్ షిప్ అందక అనేక మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, దానికోసం వేచి చూస్తున్నారని పేర్కొన్నారు. కాంట్రాక్టర్లకు డబ్బులు విడుదల చేస్తున్నారు కానీ విద్యార్థుల చదువుకు బకాయిలు విడుదల చేయడానికి మాత్రం డబ్బులు లేవా అని ప్రశ్నించారు. ఓవర్సీస్ స్కాలర్ షిప్ మాత్రమే కాకుండా ఇతర స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను కూడా ప్రభుత్వం విడుదల చేయకపోవడం శోచనీయమని విమర్శించారు. కాబట్టి తక్షణమే ప్రభుత్వం మొద్దు నిద్రను వీడి తక్షణమే నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. లేదంటే ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఖరిని ఎండకట్టి ముక్కు పిండి నిధులను విడుదల చేయించుకుంటామని హెచ్చరించారు.

స్థానిక ఎన్నికలకు స్పీడ్ పెంచిన ఎన్నికల సంఘం

జిల్లాకు పది మంది చొప్పున మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌ల ఎంపిక

హైదరాబాద్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే క్రమంలో ఎన్నికల సంఘం స్పీడ్‌ను పెంచింది. ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాకు పది మంది చొప్పున మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లను ఎంపిక చేసింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ పంచాయతీ ఎన్నికల్లో పాల్గొనే అధికారులకు రాష్ట్ర ఎన్నికల సంఘం శిక్షణ ఇవ్వనుంది. ఇప్పటికే మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లకు ఎంసీహెచ్‌ఆర్డీలో ఎన్నికల సంఘం ట్రైనింగ్ ఇచ్చింది. జిల్లా కలెక్టర్లకు తెలంగాణ ఎలక్షన్ కమిషన్, కీలక ఆదేశాలు జారీ చేసింది. మండల, జిల్లా పరిషత్, పంచాయతీ రిటర్నింగ్ అధికారులను ఫిబ్రవరి 10వ తేదీ లోపు ఎంపిక పూర్తి చేయాలని ఆదేశించింది. పంచాయితీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల కోసం ఎంపిక చేసిన రిటర్నింగ్ అధికారులకు ఫిబ్రవరి 12లోపు శిక్షణ పూర్తి కావాలని తెలిపింది. పోలింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లకు ఈ నెల 15లోపు శిక్షణ పూర్తి చేయాలని సూచించింది. పోలింగ్ సిబ్బందికి మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్‌తో శిక్షణ పూర్తి చేయాలని తెలంగాణ ఎలక్షన్ కమిషన్ ఆదేశించింది.

ఢిల్లీలో అవినీతి ఆప్‌ను చీపురుతో ఊడ్చేశారు

- అవినీతికి రాజకీయాల్లో తావు లేదని తేల్చారు
- ఢిల్లీ ఫలితాలపై కేంద్రమంత్రి బండి వ్యాఖ్యలు

కరీంనగర్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : ఢిల్లీ ప్రజలు చీపురుతో ఆమ్ ఆద్మీ పార్టీని ఊడ్చేశారని , ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. ప్రజాస్వామ్య బద్ధమైన పాలన ఢిల్లీ ప్రజలు కోరుకున్నారని చెప్పారు. ఇక తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలు గెలవబోతున్నామని అన్నారు. తెలంగాణలో రాబోయేది బిజెపి అధికారమేనని అన్నారు. శనివారం కరీంనగర్‌లో బీజేపీ పట్టభద్రుల సంకల్పయాత్ర జరిగింది. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఈ యాత్రలో పాల్గొన్నారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. అవినీతి, కుంభకోణాలు, జైలు పార్టీలు తమకు వద్దని ప్రజలు అనుకున్నారని బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఢిల్లీలో కాషాయ జెండా ఎగురుతుందని ముందు నుంచి ఊహించిందేనని అన్నారు. మేధావివర్గం అంతా బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. తెలంగాణలో కూడా అధికారం లోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మేధావివర్గం, ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. శాసనసభలో ప్రజా సమస్యలపై ప్రశ్నించేది బీజేపీ ఒక్కటేనని బండి సంజయ్ పేర్కొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఫోకస్

హైదరాబాద్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : స్థానిక సంస్థల ఎన్నికలపై బీఆర్ఎస్ ఫోకస్ పెట్టింది. లోకల్ బాడీ ఎన్నికలకు కేడర్‌ను గులాబీ పార్టీ సిద్ధం చేస్తోంది. శనివారం ఉదయం 11గంటలకు తెలంగాణ భవన్‌లో వికారాబాద్ జిల్లా నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలపై కేడర్‌కు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలని గులాబీ పార్టీ పట్టుదలతో ఉంది. మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా బీఆర్ఎస్ ఉంది. ఈ నేపథ్యంలో గ్రామాలను ప్రభావితం చేసే స్థానిక సంస్థల ఎన్నికలపై కారు పార్టీ దృష్టి సారించింది. మాజీమంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ బీసీ నేతల సమావేశం ఆదివారం జరగనుంది. ఆదివారం ఉదయం 11గంటలకు తెలంగాణ భవన్‌లో ఈ సమావేశం నిర్వహించనున్నారు. బీసీల కులగణనతోపాటు ప్రస్తుత రాజకీయాలపై బీఆర్ఎస్ తరఫున కార్యాచరణ ప్రకటించే అవకాశం ఉంది.

పంచాయతీ ఎన్నికలకు సిద్ధం కావాలి

- బిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి పిలుపు

రంగారెడ్డి, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : రాష్ట్రంలో త్వరలో జరగబోయే పంచాయతీ ఎన్నికలకు బీఆర్ఎస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కార్యకర్తలు ఎక్కడా ఇబ్బందులకు గురి కావాలని ఆయన పిలుపునిచ్చారు.అబద్ధాలతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్‌ను బొంద పెట్టేందుకు బీఆర్ఎస్ శ్రేణులు నడుం బిగించాలని మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండల విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశాన్ని ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు బుగ్గరాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అమలు కాని అబద్ధపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలను నట్టేట ముంచిందని విమర్శించారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెడితే, కాంగ్రెస్ సర్కారు వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. ప్రజల ఓట్లతో గెలుపొంది గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాల్సిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పెత్తందారిగా వ్యవహరిస్తున్నారని మంచిరెడ్డి కిషన్ రెడ్డి విమర్శించారు. సమస్యలు పరిష్కరించాలని తమ వద్దకు వెళ్లిన కార్యకర్తలను గ్రామీణ ప్రాంత ప్రజలను పట్టించుకోవటం లేదని తెలిపారు. అతనితోపాటు వెళ్లిపోతున్న ఇతర నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కోట్లాది రూపాయల నిధులతో తమ నియోజకవర్గాలను అభివృద్ధి చేసుకుంటుంటే, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మాత్రం ప్రజల ఓట్లతో గెలుపొంది ప్రజలను పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పూర్తవుతున్నప్పటికీ ఇబ్రహీంపట్నం ప్రాంతంలో ఏ అభివృద్ధి పనికి కూడా త్టటెడు మట్టి పోయలేదని విమర్శించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉండాలని క్యాంప్ కార్యాలయాలు నిర్మించి ఇచ్చారని.. కానీ అది ఇబ్రహీంపట్నంలో ఎందుకు పనికి రాకుండా పోయిందని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ క్యాంపు కార్యాలయంలో నివాసం ఉన్నానని ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా ఎప్పటికప్పుడు పరిష్కరించేవాడని తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీఆర్ఎస్ కార్యకర్తలను కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పోలీసుల అండదండలతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. మా కార్యకర్తలను ఎక్కడ కూడా ఇబ్బందుల గురిచేసిన పోలీస్ స్టేషన్ ముందు ధర్నా దిగుతామని ఆయన హెచ్చరించారు. పోలీసు అధికారులు ప్రభుత్వ ఉద్యోగుల సమాజంలో మెలగాలని అన్నారు. మా కార్యకర్తల దగ్గరికి వస్తే ఊరికించి కొడతామన్నారు.

కాంగ్రెస్ నాయకులు బుద్ధి తెచ్చుకోవాలి

- మెదక్ ఎంపీ రఘునందన్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి8 (జనంసాక్షి) : ఢిల్లీ ఎన్నికలు చూసైనా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, సీఎం రేవంత్‌రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. ఏబీఎన్‌తో రఘునందన్ రావు మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్‌కు దమ్ము ఉంటే 76 అసెంబ్లీ 12 పార్లమెంట్‌ల పరిధిలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయడం లేదో చెప్పాలని అన్నారు. ఢిల్లీ ఎన్నికలకు కేటీఆర్‌కు ఏం సంబంధమని ప్రశ్నించారు. కేటీఆర్‌కు కాంగ్రెస్ మీద అంత ప్రేముంటే బీఆర్ఎస్‌ను కాంగ్రెస్ పార్టీలో మెర్జ్ చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో బీజేపీ సత్తా ఏంటో తెలుస్తోందని అన్నారు. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేసే మొహం లేని వాళ్లు మాట్లాడితే తాము స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు. కేటీఆర్ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత బెటర్ అని చెప్పారు. ఢిల్లీ ఎన్నికల్లో రాహుల్ గాంధీకి గాడిదగుడ్డు వచ్చిందని ఎద్దేవా చేశారు. లోకల్ బాడి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఢిల్లీ ఫలితాలే పునరావృతం అవుతాయని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాజకీయాలను ప్రభావితం చేయబోతున్నాయని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ తెలిపారు. 27 ఏళ్ల తర్వాత అవినీతి సామ్రాజ్యం హస్తినలో కూలిందని అన్నారు. మార్పు కోసమే ఢిల్లీ ప్రజలు బీజేపీని ఆదరించారని ఉద్ఘాటించారు. తాను ఢిల్లీలో పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని తెలిపారు. దేశ రాజధానిలో మంచినీళ్లు దొరికే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీ అధ్యక్ష రేసులో తాను ఉండొచ్చని.. అది హై కమండ్ నిర్ణయమని చెప్పారు. రేవంత్ రెడ్డికి లోకల్ బాడి ఎన్నికల భయం పట్టుకుందని విమర్శించారు. అందుకే ముందు జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు తర్వాత సర్పంచ్ ఎన్నికలు అంటున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం ఎదురు అవుతోందని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు.

10న జరిగే మహా ధర్నాను జయప్రదం చేయండి

- తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్ వీరయ్య పిలుపు

హైదరాబాద్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : కార్పొరేట్ అనుకూల కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10న హైదరాబాదు ఇందిరాపార్కు వద్ద జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్ వీరయ్య పిలుపునిచ్చారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని రైతుసంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన పోస్టర్ విడుదల సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ అదాని, అంబానీలకు మేలు చేకూర్చే విధంగా రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలు, మైనారిటీలు, మహిళలకు వ్యతిరేకంగా ఉన్నదని అన్నారు. విద్యా, వైద్య రంగాలను ప్రజలకు దూరం చేసే విధంగా ఉన్నదని, ఉపాధి అవకాశాలను దెబ్బతీసే విధంగా ఉన్నదని, దీనిని సవరించే వరకు ఐక్యంగా పోరాడుతామని అన్నారు. ఉద్యోగులకు పన్ను మినహాయింపులు ఇస్తున్నామని తెలంగాణ నుండి ఎన్నికైన కేంద్ర మంత్రులు గోరంత చేసి కొండంత చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. వాస్తవంగా ఉద్యోగులకు 30శాతం విధించి, కార్పొరేట్ల నుండి మాత్రం 22 శాతం మాత్రమే వసూలు చేస్తున్నారు. కార్మికుల కనీస వేతనాల గురించి పట్టించుకోలేదు. రైతుల ఆత్మహత్యల పరంపరను నివారించే ప్రయత్నం చేయలేదు. ఎరువుల సబ్సిడీకి కోత విధించారు. గ్రామీణ ఉపాధి హామి పథకానికి కోతలు పెట్టారు. తెలంగాణ రాష్ట్రానికి విభజన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదని, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, హైస్పీడ్ రైల్వే లైన్, ప్రాజెక్టులకు జాతీయ హోదా ఏ ఒక్కటీ ఈ బడ్జెట్‌లో పెట్టలేదు. తెలంగాణ రాష్ట్రం నుండి ఎనిమిది మంది పార్లమెంట్ సభ్యులు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ ఏమీ సాధించలేకపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య, ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్, సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, సిఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ రమ, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎండి అబ్బాస్, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి టి స్టైలాబ్‌బాబు, గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ శ్రీరాంనాయక్, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మోడీపై నమ్మకంతో బిజెపి గెలుపు

- ఢిల్లీ ఫలితాలపై చంద్రబాబు వ్యాఖ్య

అమరావతి, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఉన్న నమ్మకంతోనే దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. దిల్లీ ఎన్నికల ఫలితాలపై ఉండవల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. దిల్లీ ప్రజలు సరైన సమయంలో సరైన పార్టీని ఎన్నుకున్నారన్నారు. '1991 తర్వాత దేశంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. ఆర్థిక సంస్కరణలను తెలుగుబిడ్డ పీవీ తీసుకువచ్చారు. 1995-2024 మధ్య మన తలసరి ఆదాయం 9 రెట్లు పెరిగింది. సంపద సృష్టిస్తేనే ఆదాయం పెరుగుతుంది.. మౌలిక వసతులు వస్తాయి. తెలుగు రాష్ట్రాల్లో 3వేల డాలర్ల (సుమారు రూ.2.63 లక్షలు) తలసరి ఆదాయం ఉంది. బిహార్‌లో తలసరి ఆదాయం ఇంకా 750 డాలర్లే ఉంది. టెక్నాలజీ సాయంతో మనం ముందుకెళ్లాం. మనకు ఐటీ, మౌలిక వసతులు గేమ్‌ఛేంజర్‌గా మారాయి. సరైన సమయంలో సరైన నాయకత్వం చాలా కీలకం. సుపరిపాలన ఇస్తే మంచి రాజకీయాలకు నాంది పలికినట్టే. చాలా రాష్ట్రాలను దాటుకుని గుజరాత్ తలసరి ఆదాయం పెరిగింది. స్థిరమైన పాలన, పాలసీలు, గ్రోత్ గుజరాత్ అభివృద్ధికి కారణం. కొందరు నాయకులు సంక్షేమ కార్యక్రమాల పేరుతో అవినీతి చేస్తున్నారు. కొందరు నేతల వల్ల రాజకీయాల్లో కాలుష్యం పెరుగుతోందని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

ఢిల్లీలో మారోమారు చేతులెత్తేసిన కాంగ్రెస్

- ఒక్కసీటు కూడా గెలవకుండా జీరోకే పరిమితం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : కాంగ్రెస్ మరోసారి ఢిల్లీలో చేతులెత్తేసింది. ఒకప్పుడు ఢిల్లీ కోటను అప్రతిహతంగా ఏలిన హస్తం పార్టీ వరుసగా మూడో సారి కూడా సున్నా సీట్లకే పరిమితమై రిక్త హస్తాలతో మిగిలింది. చివరకు ఢిల్లీలో ఆ పార్టీ ఉనికే ప్రశ్నార్థకంగా మారిపోయింది. పంతాలకు పోయి తాను అవమానం పాలవడమే కాకుండా ఆప్ పార్టీకి కూడా కష్టాలు తెచ్చిపెట్టింది. 2008లో చివరిసారిగా ఢిల్లీలో అధికారం సాధించిన కాంగ్రెస్ ఆ తర్వాత క్రమంగా బలహీన పడింది.వ్యూహాత్మకంగా కాంగ్రెస్ చేసిన తప్పులు ఆ పార్టీతో పాటు ఆప్‌ను కూడా ఢిల్లీ ఎన్నికల్లో దెబ్బకొట్టాయి. ఇండియా కూటమిలో భాగస్వాములైన కాంగ్రెస్, ఆప్ పార్టీల మధ్యన కొరవడిన సమన్వయం బీజేపీకి కలిసి వచ్చింది. ఇన్నాళ్లూ ఆప్‌తో కలిసి బీజేపీని తిట్టిన కాంగ్రెస్, ఢిల్లీ ఎన్నికలకు వచ్చే సరికి ఆప్‌ను కూడా తీవ్రంగా విమర్శించింది. ఆ ద్వంద్వ నీతిని చాలా మంది హర్షించలేదు. అలాగే ఎన్నికల్లో నడిపించే నాయకుడు కూడా లేకుండా పోవడంతో కాంగ్రెస్ నామమాత్రపు పార్టీగా మిగిలిపోయింది. ఢిల్లీ పీఠాన్ని 1998లో గెలుచుకున్న కాంగ్రెస్ వరుస విజయాలు సాధించి తనకు ఎదురు లేదనిపించుకుంది. షీలా దీక్షిత్ నాయకత్వంలో 1998, 2003, 2008 ఎన్నికల్లో వరుస విజయాలు సాధించింది. అయితే ఆ తర్వాత ఢిల్లీలో పరిస్థితి మారింది. 2012లో దేశ రాజధానిలో జరిగిన నిర్భయ ఘటన దేశం మొత్తాన్ని ఉలిక్కి పడేలా చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతకు కారణమైంది. ఆ తర్వాత అన్నా హజారే, అరవింద్ కేజ్రివాల్ అవినీతిపై చేసిన వ్యతిరేక పోరాటం ఢిల్లీలోనే కాదు, దేశం మొత్తం మీద కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించింది. అప్పట్నుంచి ఢిల్లీలో కాంగ్రెస్ కోలుకోలేకపోయింది. 2013లో ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావం కాంగ్రెస్‌ను కోలుకోలేని దెబ్బ కొట్టింది. 2013 ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్ బ్యాంక్ చాలా వరకు ఆప్ వైపు మొగ్గింది. దీంతో కాంగ్రెస్ కేవలం 8 సీట్లకే పరిమితమైంది. ఇక, 2015 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆ ఎనిమిది స్థానాలను కూడా కోల్పోయి చేతులెత్తేసింది. అప్పట్నుంచి వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ ఒక్క సీటు కూడా సాధించలేక చతికిలపడింది. బీజేపీ విధానాలు, సిద్ధాంతాలు నచ్చని వారు ఇంతకు ముందు కాంగ్రెస్ వైపు ఉండేవారు. ఆప్ వచ్చిన తర్వాత ఢిల్లీ, సరిహద్దు రాష్ట్రాల్లో కాంగ్రెస్ మసకబారడం మొదలైంది. కాంగ్రెస్ సాంప్రదాయ ఓటు బ్యాంక్ ఆప్ వైపు మళ్లిపోయింది. అప్పట్నుంచి కాంగ్రెస్‌కు ఢిల్లీలో సరైన నాయకుడే లేకుండాపోయాడు.

భీమిలి బీచ్‌లో అక్రమంగా నిర్మాణాలు

- హైకోర్టు ఆదేశాలతో జిఎంసి అధికారుల సర్వే

విశాఖపట్నం, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : సీఆర్‌జడ్ నిబంధనలకు విరుద్ధంగా భీమిలి బీచ్‌లో నిర్మాణాలు చేపట్టారని హైకోర్టులో పిటిషన్ దాఖలు కాగా, దీని విచారణ చేసిన కోర్టు విచారణకు ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలతో భీమిలి బీచ్‌లో జీవీఎంసీ అధికారులు శనివారం సర్వే చేపట్టారు. సీఆర్‌జడ్, ఆర్‌డీవో, పీసీబీ, మున్సిపల్ అధికారులు సర్వేలో పాల్గొన్నారు. విశాఖ జిల్లా భీమిలి తీర ప్రాంతంలో కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్‌జడ్) పరిధి ఎంతో సర్వే చేయాలని, అక్రమ నిర్మాణాలుంటే కూల్చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈ వ్యవహారంపై వారంలో నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది. విశాఖ జిల్లాలో సీఆర్‌జడ్ పరిధిని తేల్చి, అందులో అక్రమ నిర్మాణాలను కూల్చడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒక శాఖ అధికారులు మరొక శాఖపై బాధ్యతను నెట్టుకుంటూ అలసత్వం ప్రదర్శిస్తున్నారని, ఇకనైనా మేల్కొనాలని ఘాటుగా వ్యాఖ్యానించింది. సీఆర్‌జడ్ పరిధిని తేల్చడానికి ఇబ్బందేంటని సూటిగా ప్రశ్నించింది. ఏపీ కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఏపీసీజడ్ఎంఏ), జీవీఎంసీ కమిషనర్, విశాఖ జిల్లా కలెక్టర్‌తో కమిటీని ఏర్పాటు చేసింది.నిబద్ధత గల అధికారుల బృందంతో సర్వే చేయించాలని కమిటీకి స్పష్టం చేసింది. ప్రస్తుతం సర్వేను భీమిలికి పరిమితం చేస్తున్నామని, తర్వాత భీమిలి నుంచి విశాఖలోని ఆర్‌కే బీచ్ వరకు సర్వే చేయిస్తామని తేల్చి చెప్పింది. నివేదిక ఇవ్వడంలో విఫలమైతే తదుపరి విచారణకు హాజరుకావాలని కమిటీ సభ్యులను ఆదేశించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో అధికార యంత్రాంగంలో కదలిక వచ్చింది. భీమిలి బీచ్ వద్ద సముద్రానికి అతి సమీపంలో సీఆర్‌జడ్ నిబంధనలకు విరుద్ధంగా వైకాపా మాజీ నేత విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి కాంక్రీట్ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని జనసేన కార్పొరేటర్ పీఎల్‌వీఎన్ మూర్తి యాదవ్ గతంలో హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. భీమునిపట్నం (భీమిలి) సీఆర్‌జడ్ జోన్ పరిధిలో శాశ్వత రెస్టోబ్రార్ల ఏర్పాటుతో తాబేళ్ల ఉనికికి ప్రమాదం పొంచి ఉందంటూ గ్రామాభివృద్ధి సేవా సంఘం అధ్యక్షుడు గంటా నూకరాజు మరో పిల్ వేశారు. ఈ వ్యాజ్యాలపై విచారణ జరిపిన హైకోర్టు.. సీఆర్‌జడ్ పరిధి నిర్ణయించి, అక్రమ నిర్మాణాలు ఉంటే కూల్చివేయాలని ఆదేశించింది.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
9 ఫిబ్రవరి 2025
తెలంగాణ

కేజ్రీవాల్ అతినమ్మకం ముంచింది

డిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, మాజీ డిల్లీ సిఎం అరవింద్ కేజిరి వాల్ అతి నమ్మకానికి నిదర్శనంగా పేర్కొనక తప్పదు. ఆయన లిక్కర్ స్కాంలో జైలుకు వెళ్లి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రచారం కోసం బెయిలుపై వచ్చినప్పటికీ ఒక్క సీటు గెలువలేదు. అప్పటి నుంచి ఆయన బీజేపీని పీఎం నరేంద్ర మోడీనీ టార్గెట్ చేసుకుని మాట్లాడడం, కొన్ని ఆరోపణలు చేయ డం, తమ ఎమ్మెల్యేలను కోట్ల రూపాయలు పెట్టి కొనుగోలు చేయనున్నారని, చెప్పడం, దేనికి కూడా రుజువులు చూపక పోవడం, నేల విడిచి సాము వ్యవహరం, డిల్లీ లో సంక్షేమం తప్పితే అభివృద్ధి ఏమి లేకపోవడం, మంచి నీరు, యమున క్లీనింగ్, పొల్యూషన్, రోడ్ల అభివృద్ధి కుంటుపడడం, లాంటివి కూడా ఓటమికి కారణంగా పేర్కొనవచ్చు. డిల్లీ సిఎంగా ఉండి పార్టీ విస్తరణ పేరిట, అటు హర్యానా, గుజ రాత్, గోవా, పంజాబ్ రాష్ట్రాల్లో పర్యటనలు, పంజాబ్‌లో ఆమ్ పార్టీ కి అధికారం రావడం కూడా అయన కు పట్ట పగ్గాలు లేని పరిస్థితి వచ్చింది. ఆమ్ పార్టీకి జాతీయ హోదా కూడా వచ్చింది. ఇదే నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ భాగస్వామిగా ఉన్న ఇండియా కూటమిలో చేరి కూడా హర్యానాలో కాంగ్రెస్‌కు వ్యతిరకంగా ఆమ్‌పార్టీ అభ్యర్థుల ను దింపి బీజేపీ గెలుపుకు కేజ్రీవాల్ కారణం అయ్యాడు. కేజ్రీ వాల్ పార్టీని ఒక రకంగా దుందుడుకు వాదం వైపుకు తీసుకెళ్ళాడు. తెలంగాణ లో ఈ విషయంలో మాజీ సిఎం కేసీఆర్ కు కేజ్రీ వాల్ కు ఏమి తేడా లేదు. కాంగ్రెస్ తో డిల్లీ అసెంబ్లీలో పొత్తు పెట్టుకుని ఉంటే ఆమ్ పార్టీకి పరాజ యం ఎదురు అయ్యేది కాదు. ఈ విషయంలో అయన చాలా పెద్ద తప్పు చేశారు. గ్రౌండ్ లెవల్ ప్రచారం లోనూ అయన ఎక్కువ తిరుగులేదు. కేజ్రీవాల్‌లో మొదటి సారి అధికారం లోకి వచ్చినప్పటికీ, ఇప్పటికీ చాలా మార్పులు వచ్చాయి. మాటకారి తనం లోఅపనమ్మకం, అబద్ధం చెబుతున్నాడని, మనకు తెలిసి పోవడం వల్ల కూడా అయన జైలు విక్టిం కార్డు అంతగా, కాదు, అసలు పని చేయలేదు అని చెప్పక తప్పదు.

బీజేపీ విజయ రహస్యం కేజ్రీ వాల్ మీద వ్యతిరేకతే.

డిల్లీలో బీజేపీ విజయ రహస్యం కేజ్రీ వాల్ మీద ఉన్న వ్యతిరేకతే. కేంద్రంలో అధికారంలో ఉన్న వాళ్ళు రాష్ట్రాల్లో కూడా ఉంటే అభివృద్ధి జరుగుతుంది, అనే నమ్మకం. పోలింగ్ కు రెండు రోజుల ముందు 12 లక్షల లోపు ఆదాయం ఉన్న వారికి కేంద్ర బడ్జెట్ లో ఐటి మినహా యింపు ప్రకటించడం, డిల్లీలో చాలా మంది మధ్యతరగతి, కుటుంబాలకు ప్రయోజనం చేకూరడం బీజేపీ కి ప్లస్ అయ్యింది. కేజ్రీవాల్ అధికార నివాసం, అద్దాల మేడ అంటూ భారీ ప్రచారం, డబ్బులు పంచడం, ఉచితాల, గ్యారంటీల హామీలు, లిక్కర్ స్కాం లో కేజ్రీ వాల్, ఇద్దరు మంత్రులు జైలు కు వెళ్లి వచ్చిన ప్రచారం నెగెటివ్ చేయడంలో బీజేపీ విజయం సాధించింది. వ్యక్తిగతంగా కేజ్రీ వాల్ నాలుగు వేలపై చిలుకు ఓట్లతో ఓడిపోవడం అయనకు, అయన పార్టీకి పెద్ద దెబ్బే. కేజ్రీవాల్ ఇప్పటికైన ఈ ఎన్నికల్లో తన ఆమ్ పార్టీ ఓడినా, చాలా తక్కువ మార్జిన్‌తో, మంచి ఓట్ల షేరింగ్ సాధించి ఓడినవే కావడం విశేషం. కాంగ్రెస్ పార్టీ సీట్లు గెలువకున్నప్పటికి ఓట్ల శాతం పెంచుకున్నది. ఏది ఏమైనా డిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఎందరికో, ఎన్నో రాజకీయ పార్టీ లకు గుణపాఠం లాంటివి. అధికారం కోసం నానా గడ్డికరిచే వారికి కూడా ఒక లెసన్ లాంటివి ఈఎన్నికల ఫలితాలు అనక తప్పదు.

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

ఇండియా కూటమికి గుణపాఠం

ఇండియా కూటమికి డిల్లీ ఎన్నికల ఫలితాలు ఒక గుణపాఠంగా పేర్కొనవచ్చు. ఇక్కడకు సమాజ్ వాదీ పార్టీ నేత అఖిలేష్ యాదవ్ వచ్చి వచ్చి కేజ్రీ వాల్ పార్టీ కి మద్దతు ఇవ్వడం, అటు బెంగాల్ సిఎం మమత బెనర్జీ ఆమ్ పార్టీ కి మద్దతు పలకడం, మొత్తం పరిస్థితి ఇండియా కూటమి చీలింది అనే ప్రచారం జరిగింది.ఇది కూడా ఆమ్ పార్టీ ఓటమికి కారణం గా పేర్కొనవచ్చు. జైలులో ఉండి వచ్చినా. వివిధ కేసులలో జైలు జీవితం గడిపిన నాయకులు ముఖ్యమంత్రి అవుతారని, లేదా సాను భూతితో ఎన్నికల్లో విజయం సాధిస్తారనే సెంటిమెంటును ఢిల్లీలో పనిచేయ లేదు.

ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో జైలులో గడిపిన మాజీ ముఖ్య మంత్రి క్రేజీవాల్, మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, మరో మంత్రి సత్యేంద్ర జైన్ లు ముగ్గురు ఓటమి పాలు అయ్యారు. గతంలో జైలు జీవితం గడిపిన ఝార్ఖండ్ సిఎం హేమంత్ సోరేన్, మాజీ ఏపి సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి, ప్రస్తుత ఏపి సిఎం నారా చంద్రబాబు నాయుడు, సీఎం రేవంత్ రెడ్డి, జైలు జీవితం గడిపి జరిగిన ఎన్నికల్లో విజయం సాధించి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టారు. తమిళనాడు మాజీ సిఎం దివంగత జయలలిత కూడా జైలు జాబితాలో ఉన్నారు.

అన్నా హజారే చెప్పినట్లే

కేజ్రీవాల్ గురువు ఒక రకంగా డిల్లీ ప్రజలు ఆయనను నమ్మడానికి కారణం అయిన అన్నా హజారే కూడా కేజ్రీవాల్ విధానాలను వ్యతిరేకించే వారు. లిక్కర్ స్కాం విషయంలో అయన ఇలాంటి అవినీతి చర్యలు అవసరమా అని ప్రశ్నించారు.

నిర్బంధాన్ని పెంచడానికే అర్బన్ నక్సల్



దేశంలో సాయుధ రైతాంగ పోరాటం పుట్టినప్పటి నుండి ఎన్‌కౌంటర్ పేరుతో హత్యాకాండను ప్రభుత్వాలు కొనసాగిస్తున్నా యి. 90 దశకం నుండి ఆ పార్టీని కూడా నిషేదించి వారు ఎక్కడ నిరాయుధంగా దొరికినా పట్టుకొని కాల్చిచంపి ఎన్‌కౌంటర్ గా ప్రచారం చేస్తున్నారు. నిజాయితీగా ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేకుండా, ప్రజల కోసం ధైర్యంగా పని చేసే ప్రజాస్వామిక వాదులను నిర్బంధాలకు గురి చేయడం కోసం సాకుగా తీసుకునే పేరే అర్బన్ నక్సల్. నక్సలైట్లకోసం తీసుకువస్తున్న అన్ని నిర్బంధ చట్టాలు వారిపై అమలు చేసే అవకాశం ఈ అర్బన్ నక్సల్‌పేరు కల్పిస్తున్నాయి. దీనిలో భాగంగా సమా జంలో ఏ ప్రజాస్వామిక గొంతు కూడా వినకూడదనే అమల వుతున్న నిర్బంధంలో భాగమే కొనసాగుతున్న అర్బన్ నక్సల్ ప్రచారం. 31, మార్చి 2026కు నక్సల్ రహిత భారత్ అంటున్నారు కాని పార్లమెం టులో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీనే నక్సలైట్ అయితే, నక్సల్ రహిత భారత్ ఎక్కడి నుండి సాధికారత అవుతుంది, ప్రజలు, మేధావులు ఆలోచించాలి. నేరం చేయకపోయిన నిర్బంధాలకు గురి చేయడానికి అర్బన్ నక్సల్ అనే పదాన్ని ప్రభుత్వాలు వాడుతూ ప్రతిపక్ష నేతలనే కాదు ప్రజాసంఘాల నేతలను హక్కుల నేతలను తప్పనిసరిగా నిర్బంధాలకు గురిచేస్తామని హెచ్చరికలకు గురిచేయడంలో భాగంగానే అర్బన్ నక్సల్ అని ప్రచారం కల్పిస్తున్నారు. మీడియా కూడా అర్బన్ నక్సల్ పదాన్ని సాకుగా తీసుకొని ప్రధానంగా హక్కులసంఘ నేతలను అర్బన్ నక్సల్‌గా ప్రకటించే ప్రయత్నాలు చేస్తున్నా యి. ఇదే నిజమైతే ప్రజల సమస్యలను, పోరాటాలను ఉద్యమాలను బలపరిచే మీడియా కావచ్చు, వార్తా పత్రికలు కావచ్చు, ఎవ్వరైనా కూడా అర్బన్ నక్సల్‌గా ప్రభుత్వం భావించే స్థితిని తెలిసో తెలియకో మీడియా కూడా ప్రచారం చేసి కల్పిస్తుంది. కాబట్టి మీడియా కూడా ఈ పదం పట్ల జాగ్రత్తగా ఉండాలని సవినయంగా వారి దృష్టికి తీసుకువస్తు న్నాం. ఇదే నక్సలైట్లు ఒక విప్లవ రాజకీయపార్టీ అని విశ్వసించి సుమారు అన్ని రాజకీయ పార్టీలు బిజెపితో సహ చర్చలు చేసిన పార్టీలు ఉన్నాయి, చర్చలకు సిద్ధం అన్న పార్టీ లు ఉన్నాయి. వారు నేరస్తులు ఎలా అవుతారు. వాళ్ళు ఉగ్రవాదులు ఎలా అవుతారు. ఇదంతా ప్రభుత్వం ప్రజాస్వా మ్యబద్ధ పాలన చేయని స్థితిలో నుంచి ప్రశ్నించే గొంతులపై నిర్బంధాన్ని అమలు చేయడానికి అర్బన్ నక్సల్ అనే పదాన్ని సాకుగా వాడుకుంటుందని పేర్కొంటూ పౌరహక్కుల సంఘం ఈ పదాన్ని తీవ్రంగా ఖండిస్తుంది.

నేడు పార్లమెంటులోనే ప్రతిపక్ష నాయకుడైన రాహుల్ గాంధీని స్వయంగా ప్రధాని మోడీనే అర్బన్ నక్సల్‌గా పేర్కొనడాన్ని కాంగ్రెస్ పార్టీతో సహ ప్రతిపక్ష పార్టీలు ఏవీ కూడా ఖండించలేకపోవడం పూర్తి విచారకరం. ముఖ్యంగా అర్బన్ నక్సల్ అనే పదాన్ని చేతన్ భగత్ అనే రచయిత ఒక పుస్తకం ద్వారా వాడుకలోకి తెచ్చాడు. దాన్ని అవకాశంగా తీసుకున్న ప్రధానంగా బిజెపి ప్రభుత్వం బయటున్న ప్రజాస్వామిక వాదులను ప్రజాసంఘాల నేతలను హక్కుల కార్య కర్తలను అర్బన్ నక్సల్ పేరుతో నిర్బంధానికి గురి చేసే పరిస్థితి కల్పిస్తూ ఒకవైపు 85 ఏళు ళ ఉన్న వృద్ధులను సైతం నిర్బంధించి వ్యవస్థీకృత హత్యకు గురి చేసే విధానంలో భాగంగా జైళ్ళోనే హత్యకు గురి చేస్తున్న విధానం మనందరం చూస్తున్నాం. కానీ అర్బన్ నక్సల్ ఏమో గాని అడవిలో ఉన్న నక్సలైట్ల గురించే ఒకప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నక్సలైట్లే దేశభక్తులని అధికారం రాకముందు విస్తృతమై న ప్రచారం చేశాడు. అప్పుడు ప్రజల్లో నక్సలైట్ల పట్ల ఉన్న సానుభూతి మూలంగా ఊహించని విధంగా ఎన్‌టి రామారావు అధికారంలోకి రాగలిగాడు. జగిత్యాల జైత్రయాత్ర పోరాటం కూడా సఫలం కావడం, సింగరేణిలో కార్మిక పోరాటాల్లో సింగరేణి కార్మిక సమాఖ్య ప్రధాన భూమికగా ఉన్నందున సింగరేణిలో కార్మికుల ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించుకొని, చివరికి రోడ్లను శుభ్రం చేసే ఎడ్ల బండ్ల కార్మికులను కూడా శాశ్వత ఉద్యోగులుగా నియమించుకొనే డిమాండ్‌ను సాధించుకోగలిగారు.

ఇదే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడ మన్మోహ న్ సింగ్ ప్రధానమంత్రిగా, చిదంబరం హోం మంత్రిగా ఉన్నప్పుడే క్రూర నిర్బంధ చట్టమైన ఉపా చట్టం అమలులోకి వచ్చింది, అదే విధంగా ఆదివాసులపై మొట్టమొదటి మారణకాండ విధానంలో ప్రధానమైన సల్వాజుడుం కూడా ఉనికిలోకి వచ్చింది. అప్పటి నుంచే ఆదివాసీల పాదాల కింద ఉన్న వనరుల కోసం ఒప్పందాలు కొనసాగుతున్నా యి. ఒప్పందాలు కొనసాగుతున్నాయి కాని వనరుల వెలికితీతకు ఉద్యమాలు ఆదివాసీల శక్తులు పూర్తి అడ్డంకిగా ఉన్నాయి. అయితే మోడి కుదుర్చుకున్న 104 ఎంఒయు ల్లో భాగంగా అక్కడ ఆదివాసీలందరిని మావోయిస్టులుగా ప్రచారం చేస్తూ బూటకపు ఎన్‌కౌంటర్లతో హత్యాకాండను కొనసాగిస్తున్నాడు.

దాన్ని ప్రశ్నించినా, హక్కుల సంఘాలు నిజనిర్ధారణ చేస్తామని ప్రయత్నించినా వారిని ప్రధానంగా రబ్బన్ నక్సల్ పేరుతో నిర్బంధాలకు గురి చేసే కుట్ర జరుగుతందనేది వాస్తవం. చివరికి హక్కుల సంఘాలే కాదు జర్నలిస్టులపై కూడా పూర్తి నిర్బంధం కమ్ముకొని ఉంది. ఇప్పటికే వైర్, న్యూస్‌క్లిక్ లాంటి అంతర్జాల పత్రికల్లో కూడా ఎన్నోసార్లు ప్రభుత్వ దాడులకు గురయ్యాయి. దాని ప్రధాన సంపాదకులు కూడా జైలు జీవితం అనుభవించిన స్థితిని కూడా చేశాం. చివరికి వార్త సేకరణ వార్తా ప్రచారం అనేది చత్తీస్‌ఘడ్‌లో చాలా ప్రమాదమని ఎడిటర్స్ గిల్డ్ ప్రకటించే స్థాయికి వెళ్లిన స్థితిలో అక్కడ ఉన్న బస్తర్ జంక్షన్, బస్తర్ టాకీస్ లాంటి య్యూట్యూబ్ ఛానళ్ళ ద్వారానే కనీసం హక్కుల హననం, హత్యాకాండలు బయటి ప్రపంచం చూడగలుగుతున్నాయి. నిర్బంధానికి గురి చేసే అవకాశానికి ఉపయోగపడుతుందని పేర్కొంటు ఆ పేరుతోనే నమోదైన బీమా కొరెగావ్ ఉపా కుట్ర కేసులను ఎత్తివేయాలని ఇప్పటికి తెలంగాణ వ్యాప్తంగా నమోదైన అన్ని అక్రమ ఉపా కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నాం.

ఎన్. నారాయణ రావు,
ప్రధాన కార్యదర్శి, పౌర హక్కుల సంఘం

ప్లేయింగ్ ఇట్ మై వే!

Life is a challenge, accept it.Life is a game,play it. మనకు నిద్రలో ఎన్నో కలలు వస్తుంటాయి.మెలకువ రాగానే అన్నీ మాయమవుతుంటాయి.కానీ కొన్ని కలలు మనలో నిక్షిప్తమై మనల్ని అనుక్షణం వెంటాడుతుంటాయి.మనకు నిద్ర లేకుండా చేస్తాయి.అవి నిజం చేసుకోవాలనే మన ధృడ సంకల్పపు జీవన ప్రవాహంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూడాల్సి వస్తుంది. ఆ కల నిజమయ్యాక మాత్రం కొన్ని తరాలకు స్ఫూర్తి తార అవుతుంది.నిన్ను చరిత్రలో చిరస్థాయిగా నిలు పుతుంది. చిన్నప్పుడు టివిలో గవాస్కర్, కపిల్ దేవ్ ఆటను చూస్తూ భవిష్యత్తులో తన దేశాన్ని విశ్వ విజేతగా చూడాలనుకున్నాడు ఓ పిల్లాడు.వరల్డ్ కప్ తాను పట్టుకున్నట్లు కలలు కనేవాడు. ఆ కల నిజం కావడం కోసం అలుపెరగని 24 సంవత్సరాలు సుదీర్ఘ ప్రయాణం కొనసాగించాడు.ఎన్నో అపజయాలను, అవమానాలను తన కన్నీటి నీడలో కనపడ కుండా భరిస్తూనే ఎదిగాడు. ఓ సందర్భంలో తన తండ్రి చనిపోయిన బాధను సైతం దిగమింగి తన సెంచరీతో మన దేశాన్ని గెలిపించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో వంద సెంచరీలు సాధించడమే కాకుం డా మనందరికీ వన్డే క్రికెట్‌లో వరల్డ్ కప్ అందించాడు. క్రికెట్ పిచ్ పై పరుగుల వరద పారించాడు.రెండు దశాబ్దాలకు పైగా అంతర్జాతీయంగా క్రికెట్ స్టేడియాలు సచిన్ నామస్మరణ తో దద్దరిల్లిపోయాయి. సచిన్ ఔటైతే టి.వి లన్నీ మూగబోయాయి.

ఓ స్థాయిలో సచిన్ ఆట కోసమే యావత్ ప్రపంచం క్రికెట్ చూసింది. సచిన్ ఆటకు వీడ్కోలు పలికినప్పుడు ఐక్యరాజ్య సమితి మొదలు ప్రపంచ ప్రముఖులు సైతం స్పందించారు. బ్రాడ్‌మన్ వంటి ఆటగాడు సైతం సచిన్ ఆటకు ముగ్ధుల య్యారు. నేటి అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు పొందిన క్రికెట్ ఆటగాళ్లకు సచినే ఆరాధ్యుడు. మన దేశ ప్రభుత్వం ఆయనని భారతరత్నతో సత్కరించింది. సచిన్ టెండూల్కర్ తాను ఆడిన ఫస్ట్ వన్డే మ్యాచ్లో తన పరుగుల ఖాతా ఆరంభించకుండానే ఔటయ్యాడు. కానీ అక్కడే ఆగిపో లేదు. నిత్యం తనలోని ఆట నైపుణ్యపు మెరుగుదల కోసం దశాబ్దాల యుద్ధమే చేశాడు మైదానంలో....బ్యాట్ మరియు బంతితో! క్రికెట్‌ను అందరూ గౌరవించే ఓ మతంగా చేశాడు మన దేశంలో! అనుకున్నదీ సాధించి "ప్లేయింగ్ ఇట్ మై వే" అంటూ తన ఆత్మకథలో ఎన్నో తన జీవిత అనుభవాలకు అక్ష ర రూపం ఇచ్చారు. నాపై ఎన్నో రకాల రాళ్లను విసిరారు. నేను అవి నా జీవితానికి మైలు రాళ్ళుగా మార్చుకున్నాను అం టారు సచిన్. మనమంతా జీవన సమస్యల పరిష్కారాల సాధనలో ఎక్కడా ఆగకుండా ఆశావాదంతో, ఆత్మవిశ్వాసంతో ప్రయత్నాల ప్రయాణం కొనసాగిస్తే మనలో వున్న సచిన్ బయటికొస్తాడు. ఎదగాలనే ప్రయత్నం ప్రతి జీవి లక్షణం..! సమస్యను సాధిస్తే ప్రపంచానికి నువ్వు నడిచిన దారే భవిష్యత్తు తరాలకు రహదారి అవుతుంది.నీ గురించి కొత్త చరిత్ర రాస్తుంది! ఆగకు...అలసిపోకు! చావకు...నీ లక్ష్యాన్ని చంపకు! నీ జీవితం చెప్పే ఇలాంటి రాతలే భవిష్యత్తు తరాలకు ప్రేరణ తారలు అవుతాయి.

(బిసిసిఐ సచిన్ టెండూల్కర్‌కు జీవిత కాల సాఫల్య పురస్కారంతో సత్కరించిన సందర్భంగా...)

ఫిజిక్స్ అరుణ్ కుమార్
ప్రయివేటు టీచింగ్ ఫ్యాకల్టీ
9394749536

కం: రాజ్యాంగము రచియించెను
పూజ్యులు నంబేద్కరపుడు పురహిత మొసగన్
రాజ్యము నందున పేదలు
పూజ్యులుగా వెలిగినపుడు పురహిత మనియెన్!!
సీ:అంబవాడయునందు నంబేద్కరునుబుట్టి
. కన్నీటి కష్టాల కడలి యీదె
గుడికిదూరమునయ్యి బడిలోన జేరగ
. కులరక్కసినిజూసి కుమిలి పోయె
విశ్వమంతయుదిగ్గి విజ్ఞానమునుబొంది
సకల చదువులన్ని పెకల జదివె
రాజ్యాంగమును రాసి రత్నమై వెలుగొంది
విశ్వమేధావిగా వినుతికెక్కె!!

రచన: సంఘమిత్ర

"ఒరిజినాలిటీ" లోటుతో ఓటమి!

హెల్మెట్ ధరించకుండా టూ వీలర్, సీటు బెల్టు కట్టుకోకుండా కారుతో ఎపుడూ రోడ్డెక్కని వారుంటారు. ఏదో ఒకసారి విస్మరించినపుడే ట్రాఫిక్ కెమెరా కంటికి చిక్కి జరిమానా పడినప్పుడు వారి మనసు చివుక్కుమంటుంది. ప్రతిసారీ రూల్స్ పాటించే తామే ఇలా ఇరుక్కుపోవడమా? అని నామోషీ, నారాజ్ ఆటోమేటిగ్గా ఆవహిస్తుంది. మూల్యం ఎంతనే దాని కన్నా పెనాల్టీ అనే పదానికే గాఢంగా నొచ్చుకుంటారు. చుక్క తెగినట్టు అరుదుగానే మిస్సయి ఆ కెమెరా బారిన పడినట్టు.. తప్పు చేయను. తప్పు సహించనని శపథం చేసే వారిపైనే లోకం గురి ఎక్కువగా ఉంటుంది. సింపుల్‌గా ఉండే వారిని సింపుల్ గానే చూడ్డానికి లోకం ఇష్టపడుతుంది.

మఫ్లర్ చుట్టిన నేతను మఫ్లర్ చుట్టుకుంటూనే చూస్తుంది. వేగన్ ఆర్‌లో తిరిగిన ముఖ్యమంత్రిని వేగన్ ఆర్‌కే పరిమితం కావాలని కోరుకుంటుంది. అంతకుమించి పోతే ఏమాత్రం సహించదు. ఒరిజినాలిటీ నుంచి ఏమాత్రం పక్కకు జరిగినా, పరిస్థితులు పక్కకు నెట్టినా మన్నించదు. ఒరిజినాలిటీలో లోటే ఓటమి లోయలోకి నిర్దాక్షిణ్యంగా, కనికరం లేకుండా తోసేసిన ట్టు.. ఇప్పుడు ఆమ్ ఆద్మీ పార్టీ పరిస్థితి ఇంచుమించు అలానే ఉంది. ఏ అవినీతికి వ్యతిరేకంగా పురుడు పోసుకున్న దో తుదకు ఆ అవినీతి ఆరోపణల ప్రవాహంలోనే "ఆప్" పుట్టి మునగడం జీర్ణం కానిదే. విధానాల పరంగా బీజేపీకి, మోడీకి వ్యతిరేకంగా గట్టిగా నిలబడి, తలపడిన దేశంలోని లీడర్లలో అరవింద్ కేజ్రీవాల్ ఒకటి లేదా రెండో స్థానంలో ఉంటారంటే అతిశయోక్తి కాదేమో! అలాంటి కేజ్రీవాల్ క్రేజ్ అమాంతం పడిపోయింది.

దేశానికి ముఖద్వారమైన ఢిల్లీలో మూడు పర్యాయాలు (సుమారు 11 ఏళ్ళు) ముఖ్యమంత్రిగా పరిపాలించి, బీజేపీకి కంట్లో నలుసుగా మారిన కేజ్రీవాల్ స్థాపించిన పార్టీ తేలికగా ఓడిపోవడం కాలమహిమే అనుకోవాలి. సగటు మనిషి, కుటుంబాన్ని లేవలేకుండా ఏవైతే రుణగ్రస్తం చేస్తున్నాయో ఆ విద్య, వైద్యం వంటి మౌలికాల్లో సామాన్యులకు ఉపశమనం ఒనగూర్చి పార్టీ పేరును సార్థకం చేసుకున్న ఆమ్ ఆద్మీ పార్టీని, ముఖ్యంగా కేజ్రీవాల్ ప్రతిష్టను లిక్కర్ కేసు మసకబార్చింది. సీఎం నివాసం శీష్ మహల్ అత్యంత విలాసవంతంగా నిర్మించడమూ అగ్నికి ఆజ్యం పోసినట్టయింది. ఇవి మినహా ఎన్నో మంచి పనులు చేసిన ఆప్ పార్టీనే కాదు, కేజ్రీవాల్ కూడా ఓడిపోవడం మరింత విషాదం. మొదట మనం ప్రస్తావించుకున్నట్టు తప్పు చేయనని భీష్మించే వారిపైనే సమాజం నజర్ తీక్షణంగా నెలకొంటుంది. అదే పదే పదే తప్పు చేసే వారిని మాత్రం ఏమంత పట్టించుకోదేమో!

డాబూ దర్పం విలాసం ప్రదర్శిస్తూనే ప్రదర్శించనట్టు కనికట్టు చేసే మహానుభావులకే లోకం జై కొట్టేలా ఉంది. ఢిల్లీ అసెంబ్లీ ఫలితాలు ఇలాంటి వేదాంత ధోరణినే స్ఫురిస్తున్నాయి. కాంగ్రె స్, ఆప్ సుదీర్ఘ ఏలుబడి తర్వాత 27 ఏళ్ల మీదట ఎట్టకేలకు ఢిల్లీలో బీజేపీ సునాయాస అధికారాన్ని అందిపుచ్చుకున్నది. కేంద్రంలో హ్యాట్రిక్‌తో అధికారంలో ఉన్న తమకు దేశ రాజధాని ఢిల్లీ రాష్ట్రంలో పాలన వశమవడం లేదన్న వెలితి మొత్తానికి ఇన్నాళ్లకు తీరింది. జాతీయ స్థాయిలో విస్తరించే క్రమంలో పంజాబ్‌ను ఏలుతున్న ఆప్ మూల స్థావరమైన ఢిల్లీలో ఘోర పరాజయం నుంచి వీలైనంత త్వరగా కోలుకోవా లని ప్రజాస్వామ్యవాదులు ఆశించడంలో తప్పు లేదు. ఇక అసలు బోణీ చూడని కాంగ్రెస్ నిజానికి తమ ఇండియా కూటమిలోని ఆప్ తో ఢిల్లీ ఎన్నికల్లోనూ జట్టు కడితే ఫలితాలు మరోలా ఉండేవేమో! ఒకటి మాత్రం వాస్తవం బీజేపీకి ఇంతటి బ్రహ్మాండమైన మెజారిటీ రాకపోయేది. అదే సమయంలో కాంగ్రెసూ ఖాతా తెరిచేది. అంతటి అపారమైన అనుభవం సొంతమైన పురాతన కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో ఎందుకని అపరిపక్వంతో విడిగా పోటీ పడిందో కానీ నవ్వే వారి ముందు జారి పడినట్లయింది. ఢిల్లీ రిజల్ట్స్ నేపథ్యంలో మన రాష్ట్రంలో సహజంగానే బీజేపీ జోరు హుషారు అవుతుంది.

ఇల్లెందుల దుర్గాప్రసాద్
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్టు
హైదరాబాద్
9440850384

ఆధునిక భారతదేశ గాంధీ 'ఆమ్టే'



ఇప్పటి తరానికి ఈయన తెలికపోవచ్చు !
కానీ తెలియపర్చాల్సిన బాధ్యత మన మీద ఉంది.
కుష్టు వ్యాధిపై యుద్ధం:

బాబా ఆమ్టే అసలు పేరు మురళీధర్ దేవీదాస్ ఆమ్టే.

ఆయన తల్లిదండ్రులు ముద్దుగా ' బాబా ' అని పిలిచేవారు. 26 డిసెంబర్ 1914లో మహారాష్ట్రలోని హింగన్‌ఘాట్‌లో ఒక ఉన్నత దేశస్థ బ్రాహ్మణ జాగిర్దార్ కుటుంబంలో జన్మించారు. ఆయన చిన్నప్పుడు చాలా విలాసవంతమైన జీవితంలో పెరిగారు. ఉన్నత కుటుంబంలో జన్మించి కూడా భోగభాగ్యాలను వదిలి అణగారిన వర్గాల మేలు కొరకై జీవితాంతం కృషిసల్పిన అతని కృషి మరవలేనిది. బాహ్య ప్రపంచంలో ప్రజల బాధలను చూడకుండా ఉండటానికి ఏర్పాటు చేయబడిన భారీ అడ్డంకులకు వ్యతిరేకంగా అతను తిరుగుబాటు చేశారు. కుష్టు వ్యాధిని ఒక వ్యాధిగా చికిత్స చేయడం చుట్టూ ఉండే అజ్ఞానాన్ని తొలగించడానికి అతను పోరాడారు. కుష్టు వ్యాధి అత్యంత అంటువ్యాధి అనే విస్తృతమైన భావనను తోసిపుచ్చే ప్రయత్నంలో అతను కుష్టురోగి నుండి బాసిల్లిని తనలోకి ఇంజెక్ట్ చేయడానికి కూడా అంగీకరించారు. కుష్టు వ్యాధితో బాధపడుతున్న వ్యక్తుల సంరక్షణ, చికిత్సకు ప్రాధాన్యత ఇచ్చి వారిని ప్రధాన స్రవంతిలోకి తీసుకువచ్చారు. బాధితుల మధ్య నివసించారు. వారికి వైద్య సంరక్షణ లభించేలా చూసుకున్నారు. ఇది వారి వ్యాధి దుఃఖానికి ముగింపు పలికింది. చికిత్స పొంది కోలుకున్న రోగుల కోసం చిన్న తరహా హస్తకళల తయారీ, వృత్తి శిక్షణను ఏర్పాటు చేసి, వారు తయారు చేసిన వస్తువులను సేకరించి విక్రయించి వారికి ఆర్థిక స్వావలంబన కలిగించారు.

మూడు ఆశ్రమాలు స్థాపన:

మహారాష్ట్రలో కుష్టు రోగులు, దివ్యాంగులు, నిరుపేద సాధారణ ప్రజల సంరక్షణ, పునరావాసం కోసం మూడు ఆశ్రమాలను స్థాపించారు. 1949 ఆగస్టు 15న తన భార్య సాధన ఆమ్టేతో కలిసి ఆనందవన్లో ఒక చెట్టు కింద కుష్టువ్యాధి ఆసుపత్రిని స్థాపించారు. ఇది కుష్టు, ఆర్థోపెడిక్ వైకల్యాలు, దృష్టి, వినికిడి లోపాలు ఉన్నవారు, ఆదిమ గిరిజన సభ్యులతో సహా వేలాది మంది వెనుకబడిన వ్యక్తులు తమను తాము పోషించుకునే సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడింది. 1973లో గడ్చిరోలి జిల్లాలోని మాడియా గోండ్ గిరిజన ప్రజల కోసం ఆమ్టే లోక్ బిరాదరి ప్రకల్పను స్థాపించారు.

ఆధునిక భారతదేశ గాంధీ :

దీపావళి పండగ నాడు మిఠాయిలు, టపాసులు కొనుక్కోమని తన తల్లి ఇచ్చిన నాణేలతో దుకాణానికి పరిగెడుతున్న బాలుడికి 'ఈ అంధుడికి ఒక్కపైసా ఇవ్వండి భగవాన్' అన్న అంధుని ఆర్తనాదాలు చెవిన పడ్డాయి. ఆ బాలుడు తన దగ్గరున్న పెద్దమొత్తంలో ఉన్న నాణేలన్నీ ఆ బిచ్చగాడి డబ్బాలో వేయగా, ఆ బిచ్చగాడు ' నాకు చూపులేదని నాడబ్బాలో దయచేసి రాళ్ళు వేయొద్దు బాబు ! ' అన్నాడు. ఇవి రాళ్ళు కాదు నిజంగా డబ్బులే, కావాలంటే చేతితో తడిమి చూసుకో అన్న ఆ బాలుడు మాటలు విని బిచ్చగాడు తడిమి చూసి అవి నాణేలు అని తెలియగానే తన కళ్ళవెంట ఆనందభాష్పాలు రాల్చాడు ! ఆ సంఘటన చూసి బాలుడు ఏడుపు ఆపుకోలేక ఇంటికి పరిగెత్తి 'ఇలాంటి వారికోసం పెద్ద అయిన తరువాత ఏదైనా చేయాలి 'అని ఆ పసి హృదయంలో ముద్రిం చుకున్నాడు. ఆయన ఎవరో కాదు ! ఆయనే బాబా ఆమ్టే !

బాబాఆమ్టే గాంధీజీ సిద్ధాంతాలను నమ్మి పూర్తిగా ఆచరించిన మహనీయుడు. గాంధీజీతో పరిచయమైన తరువాత అతనితో పాటు కొద్ది రోజులు సేవాగ్రామ్ ఆశ్రమంలో గడిపి గాం

వనపర్తిలో పారిశుధ్యాన్ని పట్టించుకోని అధికారులు

- రోడ్ల వెడల్పు పనులకు గ్రహణం
- బీఆర్ఎస్ నేతల ధ్వజం

వనపర్తి, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : జిల్లా కేంద్రమైన వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో గత ఆరు నెలలుగా అధికారులు పారిశుద్ధ్యాన్ని పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ నేతలు, మాజీ మున్సిపల్ చైర్మెన్లు గట్టు యాదవ్, పలుస రమేశ్ గౌడ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ఆరోపించారు.శనివారం బీఆర్ఎస్ కు చెందిన తాజా మాజీ కౌన్సిల్ బృందం వనపర్తి పట్టణంలో పర్యటించింది. అన్ని వార్డుల్లో కలియతిరిగి రోడ్లు, డ్రైనేజీల్లో పారిశుద్ధ్యం తీరును పరిశీలించారు. అనంతరం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు .అసెంబ్లీ ఎన్నికల అనంతరం పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి మున్సిపల్ కౌన్సిల్ పాలక వర్గాన్ని చేపట్టిన కాంగ్రెస్ పట్టణ అభివృద్ధికి తిలోదకాలు ఇచ్చిందని అన్నారు. తర్వాత వచ్చిన ప్రత్యేక అధికారుల పాలనలో మరింత నిర్లక్ష్యం వల్ల పారిశుద్ధ్యం పూర్తిగా పడకేసిందని విమర్శించారు. కోటి 30లక్షల రూపాయలతో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసినా ఉపయోగించు కోకుండా చెత్త రోడ్ల ప్రక్కలో వేయడం వల్ల దుర్గంధం వస్తూ ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అన్నారు.మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సాహసోపేతంగా చేపట్టిన రోడ్ల విస్తరణ పనులకు కాంగ్రెస్ హయాంలో గ్రహణం ఏర్పడిందని ఎద్దేవా చేశారు. అసంపూర్తి రోడ్ల విస్తరణతో ప్రజానీకం సతమతం అవుతున్నదని అన్నారు. పానగల్ రోడ్డులో చేపట్టకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్లకు ఇరువైపులా ఉన్న ట్రాన్స్ ఫార్మర్ల వల్ల రాకపోకలకు ఇబ్బందులు జరుగుతున్నాయని అన్నారు. రామా టాకీస్ దగ్గర మొదట ప్రతిపాదించిన విధంగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడం వల్ల భవిష్యత్తులో వచ్చే వరదలతో తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని అన్నారు. ఎప్పటికపుడు కాలువలోని సిల్ట్ ఎత్తిపోయకపోవడం వల్ల దుర్గాంధంగా తయారైందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి పట్టణ పారిశుద్ధం పట్ల శ్రద్ధ చూపి ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చూడాలని కోరారు. కొత్త ప్రభుత్వం వచ్చి 14నెలలు అవుతున్నా మిగిలిపోయిన రోడ్ల విస్తరణ చేపట్టకపోవడం అభివృద్ధి పట్ల వారి చిత్తశుద్ధి తెలుపుతుందని అన్నారు. వెంటనే అసంపూర్తి రోడ్ల విస్తరణ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గత 6నెలలో మున్సిపల్ పాలన అవినీతిమయంగా సాగిందని, ఇష్టానుసారం బిల్లులు పెట్టుకొని లబ్ధిపొందారని ఆరోపించారు.పదవీ కాంక్షతో అధికారం చేపట్టి పాలన గాలికి వదిలేశారని అన్నారు. పట్టణములో ఏర్పడ్డ అపరిశుభ్రత,అసంపూర్తి రోడ్ల విస్తరణ,కరెంట్ స్థంబాల కొరత, కొత్త కాలనీలో ఏర్పడ్డ సమస్యలతో ఒక నివేదిక వనపర్తి మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసరైన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కు అందించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ లక్ష్మినారాయణ, బండారు కృష్ణ,నాగన్న యాదవ్,కంచే రవి, ప్రేమ్ నాథ్ రెడ్డి, స్టార్ రహీమ్,ఇమ్రాన్, నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి,డాక్టర్. డ్యానియాల్, సూర్యవంశం గిరి, హేమంత్ ముదిరాజ్, మంద రాము, తోట శ్రీను పాల్గొన్నారు.

రేషన్ కార్డుల దరఖాస్తులను డిజిటలైజేషన్ చేయాలి

- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్

వనపర్తి బ్యూరో, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : ప్రజా పాలన, గ్రామ సభల్లో రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను డిజిటలైజేశన్ చేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోనే కాన్ఫరెన్స్ హాల్ నుండి కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన దరఖాస్తులపై అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లుతో కలిసి ఎంపీడీవోలు, తహసీల్దారులతో వెబెక్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అతి త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎంపీడీవోలు, మునిసిపల్ సిబ్బంది బిజీగా ఉన్నందున ప్రజా పాలన, గ్రామసభల సమయంలో వచ్చిన రేషన్ కార్డులకు సంబంధించిన దరఖాస్తులను తహసిల్దార్లకు సమర్పించవలసిందిగా ఆదేశించారు. తహసిల్దార్లు ఈ దరఖాస్తులను తమ అందుబాటులోకి తీసుకొని ఫిబ్రవరి 12వ తేదీలోపు డేటా ఎంట్రీ చేసి డిజిటైజ్ చేయించాలని ఆదేశించారు. దరఖాస్తులను డేటా ఎంట్రీ చేసేటప్పుడు జాగ్రత్తగా చేయాలని, బయటకు వెళ్లకూడదని నిర్దేశించారు.సమావేశంలో జడ్పీ సీఈవో యాదయ్య, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకం

- తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.2025 జనం సాక్షి దినపత్రిక నూతన క్యాలెండర్ను హైదరాబాదులోని వారి నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఫోర్త్ పిల్లర్ అయినటువంటి జర్నలిజన్ని కాపాడుకోవడం మనపై ఎంతో ఉందని అన్నారు. సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సమాజ అభివృద్ధి కోసం జర్నలిస్టులు చేస్తున్న కృషి వర్ణించలేనిదని వారు తెలిపారు . జర్నలిస్టుల సంక్షేమ అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాల కృషి చేయలన్నారు. మీడియా రంగంలో ఎన్నో మార్పులు వస్తున్నాయని ఇలాంటి పరిస్థితుల్లో జనం సాక్షి దినపత్రిక ప్రజా సమస్యలపై వార్తలను సేకరిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేస్తుందని అన్నారు. సమాజంలో మీడియా ప్రభావం ఎంతో ఉందని వాటిని కాపాడుకోవడంలో మనం ముందు వరుసలో ఉండాలని అన్నారు. ప్రజా సమస్యలపై ఎన్నో కథనాలు రాస్తున్న జనం సాక్షి దినపత్రికకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ రిపోర్టర్లు నాగేష్, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి బ్యూరో, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, యువత ఉన్నత చదువులతోపాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి పట్టణం 22వ వార్డు బాలాజీ నగర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన బాక్స్ క్రికెట్ క్రీడా ప్రాంగణాన్ని ఆయన శనివారం ప్రారంభించారు.వనపర్తి జిల్లా కేంద్రంలో ఇంత పెద్ద బాక్స్ క్రికెట్ ప్రాంగణాన్ని ఏర్పాటుచేసి క్రీడా శిక్షణను ఇస్తున్న యువకులు చంద్రకాంత్, సాయికాంత్ భాను ప్రకాష్, గిరీష్‌లను అభినందించారు. ఆసక్తిగల క్రికెట్ క్రీడాకారులు ఈ క్రీడా ప్రాంగణాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రీడల వలన జాతీయ అంతర్జాతీయ స్థాయిలోను గుర్తింపు పొందవచ్చునని దాంతో జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, సొంత గ్రామానికి పేరు ప్రఖ్యాతలు చేకూరుతాయని అన్నారు. యువకులు ఉన్నత ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తూనే ఇలాంటి స్వయం ఉపాధి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్ జిల్లాయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, మాజీ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కుట్టుశిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

వనపర్తి పట్టణంలోని 22వ వార్డు బాలాజీ నగర్‌లో గల కుట్టుశిక్షణ కేంద్రాన్ని శనివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాహకురాలు హసీనాతో శిక్షణ కేంద్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో రామానంద తీర్థ స్వచ్ఛంద సంస్థ వారు ఈ కేంద్రంను ఏర్పాటు చేశారని తదనంతరం తామే కొనసాగిస్తూ నేటి వరకు 2 నుంచి 3వేల మంది మహిళలకు కుట్టు శిక్షణను ఇచ్చామని ప్రస్తుతం ఈ కేంద్రంలో 30 కుట్టుమిషన్లు ఉన్నాయని ఇందులోను ఆత్యాధునికంగా లోడింగ్, కాలర్, కాజా, బటన్, కుట్లను కుట్టేందుకు సైతం మిషన్లు ఉన్నాయని ఆమె తెలిపారు. ప్రస్తుతం రెడీమేడ్ దుస్తులకు డీటుగా తాము కూడా డ్రస్సులు కుడుతున్నామని తమకు ప్రభుత్వ సహాయ సహకారాలు ఉండేలా చూడాలని వారు కోరారు. సానుకులంగా స్పందించిన ఎమ్మెల్యే కొత్త శిక్షణ కేంద్రాన్ని బలోపేతం చేసేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని మహిళలకు హామీ ఇచ్చారు.

ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

- ల్యాబ్ టెక్నిషన్స్‌కు షోకాజ్ నోటీసులు
- వైద్యులు అందుబాటులో ఉండి, నాణ్యమైన వైద్యం అందించాలి
- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ హనుమంత రావు

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యాధికారులు, సిబ్బంది నాణ్యమైన వైద్యం అందించి ప్రజలకు అందుబాటులో ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శుక్రవారం రోజున భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్ ను పరిశీలించి టి. ఎస్ విలియమ్స్ ల్యాబ్ టెక్నీషియన్స్ (గ్రేడ్-2) విధులకు హాజరు కాకపోవడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ల్యాబ్ టెక్నిషన్స్ కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఎంతమంది సిబ్బంది ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య అధికారులు సమయపాలన పాటించాలని, లేనిచో చర్యలు తప్పవని హెచ్చరించారు. మందుల కొరత లేకుండా చూడాలని, అత్యవసర విభాగం సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉండాలని ఆదేశించారు. ఓ .పి రిజిస్టర్ ను తనిఖీ చేస్తూ జనవరి నెలలో 23 , ఈడీడి లు ఉండగా 07 డెలివరీలు మాత్రమే చేశారని , ఫిబ్రవరి లో 32 ఈ. డి. డి లు ఉండగా వాటిలో 01 డెలివరీ మాత్రమే చేశారని, వాటి సంఖ్య పెంచాలన్నారు. అనంతరం కలెక్టర్ స్వయంగా ఓ.పి రిజిస్టర్ లో గల నమోదు అయిన రోగులకు ఫోన్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం మంచిగా ప్రభుత్వ వైద్యం గురించి ఆరా తీశారు. ప్రభుత్వ ఆసుపత్రి సేవలు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి కేసులో ఆరుగురు నిందితుల అరెస్ట్

- 508 గ్రాముల గంజాయి స్వాధీనం
- సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను

నంగునూర్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : నంగునూరు మండలంలోని రాంపూర్ ఎక్స్ రోడ్డు వద్ద బస్టాండ్ వెనకాల గల ఖాళీ స్థలంలో ఫిబ్రవరి 7 తారీఖు రోజు మధ్యాహ్నం 1 గంటల సమయంలో గంజాయి విక్రయిస్తున్నారు, తాగుతున్నారని నమ్మదగిన సమాచారము రాగా రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్ సిబ్బందితో అక్కడికి వెళ్ళగా ఆ ఆరుగురు వ్యక్తులు గంజాయి పడేస్తూ పారిపోయే ప్రయత్నం చేయగా వెంబడించి పట్టుకొని వారిని విచారించగా వారిలోని ఇద్దరు వ్యక్తులు నాయిని రాజశేఖర్ రెడ్డి మరియు గుగులోతు ప్రవీణులు గత కొద్ది కాలంగా అసిఫాబాద్ జిల్లా కెరిమేరి మండలం చెందిన 7.రవి జాదవ్ సందీప్ గాదగ్గర కేజీకి 10,000, చొప్పున రెండు కిలోలకు 20,000,ఇచ్చి కొనుగోలు చేసి అట్టి వాటిని చిన్న చిన్న ప్యాకెట్లు చేసి ఒక ప్యాకెట్ 900 రూపాయల చొప్పున మిగతా నలుగురు నరేష్ రాజకుమార్, రాకేష్ రామ్ రెడ్డి లకు అమ్ముతున్న క్రమములో రాజగోపాల్ పేట పోలీసులు వెళ్లి పట్టుకోవడం జరిగింది. వారి అందరి దగ్గర మొత్తం 508 గ్రాముల గంజాయిని,రెండు మోటార్ సైకిల్లు, ఐదు సెల్ ఫోన్లు, 3600/- డబ్బులను స్వాధీన పరుచుకున్నారు ఈ మొత్తం 508 గ్రాముల గంజాయి విలువ సుమారు 5400/- స్వాధీనం చేసుకొని పైనిందితులను అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ పంపించడం జరిగిందని సీఐ శీను ప్రకటనలో తెలిపారు.

తెలుగు ముదిరాజులే తెలంగాణ మూలవాసులు

- ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్ మోహన్ ముదిరాజ్

బిజినేపల్లి, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : తెలంగాణ ప్రాంతంలో తెలుగు ముదిరాజులు మనుగడ అత్యధిక శాతం ఉండడంతోనే ఈ ప్రాంత మూల వాసులైన తెలుగు ముదిరాజుల పేరుతోనే తెలంగాణ పేరు వచ్చిందని ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్ మోహన్ ముదిరాజ్ అన్నారు. మండల కేంద్రంలోని ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో శనివారం జిల్లా మత్స్యకార సహకార సంఘం 2025 నూతన క్యాలెండర్ను మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గం గనమోని కిరణ్, జిల్లా మత్స్యకార సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు వాకిటి అంజనేయులు, ప్రొఫెసర్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్లతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన ద్వారా మరోసారి అత్యధిక జనాభా ఉన్న కులం ముదిరాజులేనని రుజువైందని అన్నారు. ఇంత జనాభా ఉన్న సామాజిక, ఆర్థిక, రాజకీయ చైతన్యం సాదించకపోవడంతోనే అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు చదువుకుంటేనే మత్స్యకార కుటుంబాల్లో వెలుగులు వస్తాయని అన్నారు. అలాగే స్థానిక సంస్థల్లో, చట్ట సభల్లో ప్రాతినిధ్యం పెరగాలంటే ముదిరాజ్లంతా సంఘటితం కావాలని కోరారు. జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గంగనమోని కిరణ్ మాట్లాడుతూ జిల్లాలోని మత్స్యకారులకు ఏచిన్న అవసరము ఉన్న తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. జాతి సంక్షేమం కోసం పోరాడేందుకు ఎప్పుడు ముందుటానని అన్నారు. కార్యక్రమంలో మత్స్యకార సహకార సంఘం డైరెక్టర్లు మంజుల రాములు, మస్కూరి బంగారయ్య, మాజీ సర్పంచ్ అవంతి శంకర్, తిరుపతయ్య, ఇండ్ల శ్రీనివాసులు, గంగనమోని రాములు, సొప్పరి బాలస్వామి, ఈర్ల చంద్రమౌళి, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

రోటిబండ తాండ ప్రశాంతం

- ప్రభుత్వ మిగులు భూమిని వదిలేసిన అధికారులు
- గ్రామంతో సహా 18 ఎకరాలు ఉన్నట్లు గుర్తింపు
- ఊపిరి పీల్చుకున్న తండావాసులు

వికారాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : ఇండస్ట్రియల్ కారిడార్ కోసం నిర్వహించిన భూ సర్వే రెండవ రోజు ప్రశాంతంగా సాగుతుంది. భూ సర్వే కారణంగా ఆందోళన చెందిన గ్రామస్తులు ప్రస్తుతం చల్లబడ్డారు. భూ సర్వే ను వ్యతిరేకించిన తాండవాసుల జోలికి రెవెన్యూ అధికారులు వెళ్ళకపోవడంతో భూ సర్వే సుఖాంతమైంది. వివరాల్లోకి వెళితే. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇండస్ట్రియల్ కారిడార్ కోసం భూ సర్వే శర వేగంగా జరుగుతుంది. శనివారం రెండవ రోజు హకీంపేటలో భూసర్వే నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. శుక్రవారం లగచర్ల రోటిబండ తాండ శివారులో రెవెన్యూ అధికారులు బృందాలుగా ఏర్పడి భూ సర్వే నిర్వహించారు.110.32 ప్రభుత్వ భూమిని గుర్తించారు. కానీ భూ సర్వే ను లగచర్ల గ్రామస్తులు మినహా రోటిబండ తండా రైతులు తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో రెవిన్యూ యంత్రాంగం రోటిబండ తండాలో భూ సర్వే ను నిలిపివేసింది. భూ సర్వే కోసం పోలీసు యంత్రాంగం భారీ బందోబస్తు చేసిన తండావాసులు ఇక్కడ భూ సర్వే జరగకుండా అడ్డుకున్నారు. దీంతో విదిలేక అధికారులు తాండలో భూ సర్వే చేయడం నిలిపివేశారు. రోటిబండ తండాలో దాదాపు 20 ఎకరాల ప్రభుత్వ మిగులు భూమి ఉంది. అందులో 5 ఎకరాలు నివాస గృహాలు ఉన్నాయి. మిగతా భూమి రోటి బండ తండా నివాసులు సాగు చేసుకుంటున్నారు. లగచర్ల రైతుల మిగులు భూమితో పాటు రోటి బండ తండా రైతుల భూములను కలిపి సర్వే చేయాలని అధికారులు నిర్ణయించారు. కానీ వారు అంగీకరించక వ్యతిరేకించడంతో భూ సర్వే చేయడం నిలిపివేశారు. దీంతో తాండ రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రభుత్వం మిగులు భూమిలో తాండతోపాటు సాగు భూములు ఉన్నాయి. ఇండస్ట్రియల్ కారిడార్ పార్కు కోసం ఈ భూములను అప్పగిస్తే తమ తండా మొత్తం నివాసగృహాలతో సహా కారిడార్ పరిధిలోకి వెళ్తుందని గిరిజనులు ఆందోళన చెందారు. ఇప్పుడు వారి పొలాల జోలికి వెళ్లకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. లగచర్ల గ్రామస్తుల రైతుల అంగీకారం మేరకే అక్కడ అధికారులు భూ సర్వే నిర్వహించారు. శనివారం హకీంపేట్ గ్రామంలో ప్రశాంతంగా భూ సర్వే జరుగుతుంది. ఇప్పటివరకు అధికారులు 200కు పైగా ఎకరాల భూమిని గుర్తించిన తెలుస్తుంది. సర్వే సవ్యంగా జరుగుతే త్వరలోనే ఇండస్ట్రియల్ కారిడార్ ప్రాజెక్టు పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. కొడంగల్ పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని నాయకులు ఆశిస్తున్నాను. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ ప్రాంతం అభివృద్ధి అవకాశం ఉంది.

ఉద్యోగుల పాత్ర మరవలేనిది

- ఉద్యోగులకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది
- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : ఉద్యోగులు తన కుటుంబ సభ్యులలాంటి వారిని ఎల్లప్పుడూ వారికి తన వంతు సహకారం ఉంటుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ అన్నారు.ఆమె నల్గొండ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం,నల్గొండ జిల్లా శాఖ రూపొందించిన టిజిఓ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ఉద్యోగుల పాత్ర మరువలేనిదన్నారు. జిల్లాలో టీజీవో భవన నిర్మాణానికి స్థలాన్ని గుర్తిస్తే వెంటనే కేటాయిస్తామని ఆమె తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో గజిటెడ్ అధికారులు ఎప్పటికప్పుడు తమ వంతు కృషి చేస్తూ నల్గొండ జిల్లాను మరింత అభివృద్ధి పథంలో తీసుకు వెళ్ళేందుకు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గజైటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్‌తో పాటు, రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం సభ్యులు,ఈ కార్యక్రమంలో జిల్లా గజిటెడ్ అధికారుల సంఘం సభ్యులు, జిల్లా అధికారులు హాజరయ్యారు. టీఎన్జీవోస్ యూనియన్ డైరీని ఆవిష్కరించిన కలెక్టర్ నల్గొండ జిల్లా టీఎన్జీవోస్ డైరీని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయా ఆదిత్య భవన్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగిళ్ల మురళి, శేఖర్ రెడ్డి,నరసింహ చారి,విజయ్, పర్వతాలు, మాన్య నాయక్, వెంకయ్య డిపిఓ,చరిత,సందీప్ రెడ్డి,వివిధ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
09 ఫిబ్రవరి 2025

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లో కొండచిలువల కలకలం

- కార్యాలయ పక్కనే చెట్లపొదల్లో ఉద్యోగుల కంటపడ్డ కొండచిలువలు
- భయాందోళనతో స్నేక్ క్యాచర్కు సమాచారం

నాగర్‌కర్నూల్ ఆర్సీ, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో కొండచిలువలు కలకలం రేపాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లోని జి8 కార్యాలయ వెనుక భాగంలో చెట్ల పొదల్లో రెండు కొండచిలువలు ఉద్యోగుల కంటపడ్డాయి. శనివారం ఉద్యోగులు కార్యాలయానికి వచ్చిన అనంతరం వెనుక భాగంలో ఏదో కదులుతున్నట్లుగా గమనించారు. పాములు ఉన్నట్లు గుర్తించి వెంటనే స్నేక్యాచారుకు సమాచారం ఇవ్వడంతో వెంటనే వాటిని పట్టుకొని ఓ ప్లాస్టిక్ డబ్బాలో బంధించారు. సుమారు 6 అడుగుల పైకినే రెండు కొండ చిలువలు కనిపించడంతో ఉద్యోగులంతా ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు.

10 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

నారాయణపేట జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : జిల్లా కేంద్రంలో అప్పిరెడ్డిపల్లికి చెందిన అనంతయ్య అనే వ్యక్తి చుట్టుపక్కల ఇళ్ల నుండి రేషన్ బియ్యం సేకరించి సుభాష్ రోడ్ లో రేకుల షెడ్డులో నిల్వ చేస్తుంటే టాస్క్ ఫోర్స్, పోలీసులు దాడులు నిర్వహించి 20 బ్యాగ్ లు 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. డిటి కాళాప్ప పంచనామా అనంతరం అనంతయ్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ అంజిలయ్య తెలిపారు. నారాయణపేట జిల్లాలో అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచిన, రవాణా చేసిన, ఇతరుల ఆమ్మిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

మంత్రి ఉత్తమ్‌ను కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి

మఖ్తల్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిశారు. సోదరుడు వాకిటి శేషగిరితో కలిసి ఎమ్మెల్యే మంత్రిని కలిశారు. నియోజకవర్గ పరిధిలో నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ కు సంబంధించిన పెండింగ్ విషయాలపై చర్చించారు. సంగంబండ ప్రాజెక్టు పరిధిలో దశాబ్దాల నుంచి పెండింగ్ లో ఉన్న బండరాయి సమస్యను అడిగిన వెంటనే పరిష్కరించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు సైతం చేపట్టాలని కోరారు.

రూ:4000 పింఛన్ ఏమైంది సారు..?

న్యాల్‌కల్, ఫిబ్రవరి 8, (జనంసాక్షి) : రేవంత్ రెడ్డి సారూ మాకు నెల నెల రూ:4000 పింఛను ఇస్తానన్నారు ఏమైంది సారు అంటూ మహిళలు వాపోయారు. శనివారం సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, గుంజేటి గ్రామంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల సమావేశంలో హాజరైన స్థానిక ఎమ్మెల్యే కే.మాణిక్ రావు సమావేశ అనంతరం తిరుగు ప్రయాణం కొనసాగిస్తుండగా.. గ్రామానికి చెందిన నర్సమ్మ, బక్కమ్మ, నాగమ్మ, తుక్కమ్మ, సూరమ్మ, నాగమ్మ, తదితర వితంతువులు, వృద్ధ మహిళలు రూ:4000 పించను రావడం లేదని ఎమ్మెల్యేకు విన్నవించారు. మహిళలు, ఎమ్మెల్యే, పార్టీ శ్రేణుల మధ్య కొంతమేర హాస్యాస్పద సన్నివేశం చోటు చేసుకుంది. రేవంత్ సర్కార్ ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు శాసనసభలో సర్కారును ప్రశ్నిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

నిరుపేదలకు వరం సీఎం సహాయ నిధి

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లి, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించి వారి ప్రాణాలను కాపాడటమే తమ ప్రభుత్వ లక్ష్యం అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.తలకొండపల్లి మండలం దేవునిపడకల్ గ్రామానికి చెందిన తుమ్మల ముత్యాలమ్మ అనారోగ్యానికి గురై హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు.వారి ఆసుపత్రి ఖర్చుల కొరకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే సహకారంతో మంజూరైన 60 వేల రూపాయల సీఎం సహాయనిది చెక్కును బాధితురాలు తుమ్మల ముత్యాలమ్మ,కు మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం,తో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవునిపడకల్ మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం,కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబటి బిక్షపతి,రాజమోని కుమార్,తుమ్మల మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

మాదాపూర్ డివిజన్‌ను అద్భుతంగా తీర్చిదిద్దుతా...

- రాష్ట్ర ప్రజాపతుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, అద్భుతంగా తీర్చిదిద్దడమే తన ముందున్న లక్ష్యం అని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు డివిజన్ పరిధి గోకుల్ ఫ్లాట్స్ కాలనీలో 93.50 లక్షల రూపాయల ప్రభుత్వ నిధుల అంచనా వేయంతో నూతనంగా చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణం పనులను శుక్రవారం అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీని నిర్వహించి తెల్లవారు అక్కడే నిలబడి పని జరుగుతున్న తీరును ఆయన తీక్షణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ అరికెపూడి మాట్లాడుతూ గూగుల్ ఫ్లాట్స్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి సి.సి రోడ్డు నిర్మాణ పనులను ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. గోకుల్ ఫ్లాట్స్ కాలనీ అవృద్ధికి కృషి చేస్తామని భరోసాని వ్యక్తం చేశారు. కాలనీలో మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, సిసి రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను కోరారు. రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని ఆశ భావం వ్యక్తంచేశారు. కాలనీ ప్రజలకు అందుబాటులో ఉంటూ రోడ్లు, డ్రైనేజి, మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కాలనీవాసులకు ఆయన హామీని ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం, తద్వారా మాదాపూర్ డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను పూర్తి చేసి ప్రజలకు విడతల వారిగా అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తామని ఆయన భరోసాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఏఈ ప్రశాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ జగదీష్, నాయకులు బ్రిక్ శ్రీనివాస్, గుమ్మడి శ్రీనివాస్, కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు న్యాక్ బీ గ్రేడింగ్

- ఎమ్మెల్యే బాలు నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపిన కళాశాల ప్రిన్సిపల్ హరిప్రియ

దేవరకొండ, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల దేవరకొండకు నేషనల్ అసెస్ మెంట్ అక్రెడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) బి గ్రేడ్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. హరిప్రియ శనివారం ఓ ప్రకటన లో తెలిపారు. నేషనల్ అసెస్మెంట్ అక్రెడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) నిపుణుల బృందం గత నెల 27, 28వ తేదీల్లో కళాశాలను సందర్శించి విద్యా ప్రమాణాలను పరిశీలించిందని పేర్కొన్నారు.ఈ గ్రేడ్ సాధించడానికి సహకరించిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ కు కృతజ్ఞతలు తెలుపి శాలువాతో సత్కరించారు. అనంతరం కీలకంగా వ్యవహరించిన బోధన, బోధనేతర సిబ్బంది, స్టడీ రిపోర్ట్‌ను రూపొందించిన ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ ఆమె అభినందించారు. మొదటి ప్రయత్నంలోనే ఈ విజయాన్ని సాధించిన ఈ కళాశాలలో అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పడానికి, యూజీసీ నిధులు సాధించడానికి మార్గం ఏర్పడిందన్నారు.న్యాక్ బృంద సందర్శన లో భాగంగా డిప్యూటీ సెక్రటరీ పద్మ, ఓఎస్డి డాక్టర్.నీరజ సిన్హ, రీజనల్ కోఆర్డినేటర్ ఈ. బలరాం, న్యాక్ బృంధంతో అకాడమిక్, నాన్ అకాడమిక్ తరగతి గదులను మరియు డార్మెట్రి, ప్రయోగశాలల ను పరిశీలించడంతో పాటు కళాశాల విద్యార్థినుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు.కళాశాలకు బి గ్రేడ్ వచ్చిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. హరిప్రియ మాట్లాడుతూ బి గ్రేడ్ రావడం, మా అధ్యాపకులు విద్యార్థినిలు,సిబ్బంది కృషి ఫలితం అన్నారు. ఈ గ్రేడు మా కళాశాలకు నాణ్యతను ప్రతిబింబిస్తుందని తెలిపారు. కళాశాల విద్యార్థినులు, అధ్యాపకులు ఈ గ్రేడ్‌తో ఉత్సాహంతో పనిచేస్తామని అన్నారు. ఈ గ్రేడింగ్ ప్రకారం మా కళాశాలకు అన్ని అంశాల్లో ప్రత్యేక ప్రాధాన్యత వస్తుందని, సందర్భంగా సెక్రటరీ కె. సీతాలక్ష్మి ఐఏఎస్ మరియు రీజనల్ కోఆర్డినేటర్ ఈ. బలరాం మరియు అడిషనల్ సెక్రటరీ పి. మాధవి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. హరిప్రియ,ఐక్యూఎసి కోఆర్డినేటర్ జ్ఞానేశ్వరి హర్షం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి-రాంసింగ్ నాయక్.వైస్ ప్రిన్సిపాల్ దివ్య. జ్ఞానేశ్వరి. శ్యామల. తదితరులు ఉన్నారు.

రోడ్డు విస్తరణ పనుల్లో కలెక్టర్‌కు ఫిర్యాదు

పెబ్బేరు, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : పెబ్బేరు పట్టణంలో వనపర్తి రోడ్డు విస్తరణ పనుల్లో తమకు అన్యాయం జరిగిందంటూ కొందరు బాధితులు శనివారం జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. 80 ఫీట్ల రోడ్డు గాను రోడ్డుకు ఇరువైపులా 40 ఫీట్ల మేర డ్రైనేజీ, రోడ్డు నిర్మాణం చేపట్టాలని గత పాలకులు, మున్సిపల్ అధికారులు ఆదేశాలు ఇచ్చారు. తమ ఇళ్లను తొలగించుకుంటే ఒక్కో చోట ఒక్కోలా నిర్మాణం చేపట్టారని పట్టణవాసులు ఆరోపించారు. అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై, కమీషన్లకు కక్కుర్తిపడి ఇష్టానుసారంగా లెక్కా పక్కా లేకుండా రోడ్డు, డ్రైనేజీలు నిర్మిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఒక చోట 40 ఫీట్లు మరోచోట 37 ఫీట్లు, హైస్కూల్ రోడ్డు దాటిన తర్వాత 35 ఫీట్లలోనే డ్రైనేజీ నిర్మాణం చేస్తున్నారని ఫిర్యాదులో తెలిపారు. 40 ఫీట్లలో 5 ఫీట్ల సెట్ బ్యాక్ కూడా వదలలేదని, తక్షణమే కలెక్టర్ స్పందించి చర్యలు చేపట్టి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఫార్మాసిటీని రద్దు చేయాలి

- కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపిన నాలుగు గ్రామాల రైతులు
- ఫార్మాసిటీ రద్దు చేసే వరకు ఆందోళన కొనసాగిస్తామన్న రైతులు

యాచారం, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఫార్మాసిటీని రద్దు చేయాలని నాలుగు గ్రామాల రైతులు డిమాండ్ చేశారు. శనివారం మేడిపల్లి, నానక్ నగర్, తాడిపర్తి, కుర్మిద్ద రైతులు మేడిపల్లి లోని ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట స్తూపం నుంచి దాదాపు 300 మంది రైతులు ట్రాక్టర్లపై ఫార్మాసిటీ రద్దు చేయాలని కోరుతూ కలెక్టరేట్‌కు ధర్నాకు బయలుదేరారు. అనంతరం కలెక్టరేట్ వద్ద దాదాపు మూడు గంటల పాటు బైఠాయించి కలెక్టర్ రాజ్యాంగాన్ని రక్షించాలి, కోర్టు ఆదేశాలను పాటించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పలువురు రైతులు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఫార్మాసిటీని రద్దు చేస్తామని హామీ ఇచ్చిందని హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఫార్మాసిటికి భూములు ఇవ్వని రైతుల భూములను టిఎస్ఐఐసి అని పెట్టారని తక్షణమే నిషేదిత జాబితా నుండి తొలగించడంతోపాటు అర్హులైన రైతులందరికి రైతు భీమా, రైతుభరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆన్లైన్లో రైతుల పేర్లు ఎక్కించాలని కోరారు. ఫార్మాసిటికి భూములు ఇవ్వని రైతులకు పలుమార్లు అధికారులకు తెలిపిన మళ్ళీ భూములు ఇవ్వాలని నోటీసులు పంపించడం ఎంతవరకు సమంజనమని అన్నారు. ఫార్మాసిని రద్దు చేసే వరకు అందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. మంగళవారం ఇబ్రహీంపట్నంలో ఎసిపి కార్యాలయంలో డిసిపిని కలుస్తామని అన్నారు. కలెక్టర్ కూడా కలుస్తామని హమీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మావ్యతిరేఖ పోరాట సంఘం నాయకులు, ఫార్మాసిటి గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ టౌన్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : ఉద్యోగులు బాధ్యతాయుతంగా పని చేసి,ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు అందేలా చొరవ చూపాలని పేర్కొన్నారు.శనివారం కలెక్టర్ కార్యాలయంలోని ఉదయా ఆదిత్య భవన్లో టీఎన్జీవోస్ డైరీని ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగుల పట్ల తన సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారులు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ఉద్యోగుల పాత్ర మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగిళ్ల మురళి, శేఖర్ రెడ్డి,నరసింహ చారి,విజయ్, పర్వతాలు, మాన్య నాయక్, వెంకయ్య డిపిఓ,చరిత, సందీప్ రెడ్డి, వివిధ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే తప్పుల తడక...

- బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన దీక్ష...

మల్కాజిగిరి, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కులగనన సర్వే తప్పుల తడకగా ఉందని, బీసీ వర్గాలను తక్కువ చేసి చూపారని సినీ నిర్మాత రాజు పేర్కొన్నారు.బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆనంద్ బాగ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ నిర్మాత టి.రాజు హాజరై మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుల గణన సర్వే తప్పుల తడకగా ఉందని బిసి వర్గాలను తక్కువ చేసి చూపారని ఆరోపించారు. బీసీలు అధిక జనాభా కలిగి ఉండి సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలన్నీటిలో వివక్షకు నిర్లక్ష్యానికి గురైన బీసీలందరూ సంఘటితమై రాజ్యాధికారంలో న్యాయమైన వాటా సాధించేందుకు పాలకులపై సమర శంఖం పూరించాలని పిలుపునిచ్చారు. అనంతరం కామల్ల ఐలన్న మాట్లాడుతూ, రాష్ట్రంలో అధిక సంఖ్యలో బీసీ జనాభా ఉన్నప్పటికీ అడుగడుగునా అన్యాయం జరుగుతుందని, విద్య ఉపాధి రాజకీయ తదితర రంగాల్లో ఎదగ లేకపోతున్నామన్నారని మండిపడ్డారు. అనంతరం బీసీ కులాల ఐక్యవేదిక నాయకులు వికే మహేష్ దీక్షలో కూర్చున్న వారికే నిమ్మరసాన్ని ఇచ్చి దీక్షను విరమింప చేశారు,ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జీనుకుంట్ల రమేష్ గౌడ్, కార్యదర్శిలు చేకూరి రామ్మోహన్, కాసర్ల నాగరాజు, ఉడుత నవీన్, జోగు శ్రీనివాస్, దశరథ్, సిహెచ్ వెంకటయ్య, పిట్టల భాస్కర్, భాగ్యలక్ష్మి, పేపర్ శ్రీను, సంతోష్ కుమార్, కుమ్మరి రాజు, బాలచందర్ గౌడ్, సత్యనారాయణ, రజక సంపత్ పాల్గొన్నారు.

మహిళా సంఘాలను బలోపితం చేయాలి

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : గ్రామాల్లో మహిళలకు అవగాహన కలిగించి మహిళా స్వయం సహాయక సంఘాలకు బలోపేతం చేసేందుకు సి.ఆర్.పి వ్యూహం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివార వికారాబాద్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వీడియో కాన్ఫరెన్సు హాలు నందు ఏర్పాటు చేసిన సి.ఆర్.పి మహిళలతో మాట్లాడారు. మహిళా సంఘాల బలోపేతంకు సిఆర్పి వ్యూహం కార్యక్రమం జిల్లా లో ప్రారంబిస్తున్నట్లు తెలిపారు. మన రాష్ట్రంలో మన ప్రాంతంలో సి.ఆర్.పి.లు గ్రామాల్లో మహిళా సంఘాల బలోపేతం చేసేందుకు సి.ఆర్.పి.వ్యూహం మహా సమాఖ్య, స్తంభాద్రి మహా సమాఖ్య,ఓరుగల్లు మహా సమాఖ్య లకు చెందిన సి.ఆర్.పి.లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఒక గ్రూప్ లో ముగ్గురు చొప్పున 15 బృందాలు, 45 మంది మహిళలు జిల్లా లో ధరూర్, దోమ, వికారాబాద్, మర్పల్లి, మోమిన్పేట్ మండలా లో మహిళా సంఘాలకు సి.ఆర్.పి.లు జిల్లాల్లో మహిళా సంఘాల ఏర్పాటు, ప్రోత్సాహం,బలోపేతం చేయుటకు 8 రోజులు కేటాయించిన గ్రామాలకు వెళ్లి మహిళలకు అవగాహన,శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సి.ఆర్.పి.లు, లద్దక్ ,జార?ండ్, చతీష్ ఘడ్,త్రిపుర, గోవా,ఇతర రాష్ట్రాల్లో మహిళలకు సంఘాల ఏర్పాటు పై శిక్షణ నిచ్చారని, వికారాబాద్ జిల్లా లో కుడా మహిళలకు అవగాహనా కలిపించాలని అన్నారు. గ్రామాలలో మహిళలకు అప్పులు, పొదుపులపై, అవగాహనా కలిపించాలని అన్నారు. ఈ సమావేశములో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, అడిషనల్ డి ఆర్ డి ఎ సరోజ, తదితరులు పాల్గొన్నారు.

మైనర్ బాలికపై అఘాయిత్యానికి ప్రయత్నించిన వ్యాన్ డ్రైవర్‌ను కఠినంగా శిక్షించాలి

- ఇన్ఫాంట్ జీసస్ స్కూల్‌ను ముట్టడించిన విద్యార్థి సంఘాలు

శంషాబాద్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇన్ఫాంట్ జీసస్ స్కూల్ ను శనివారం, విద్యార్థి సంఘాల నాయకులు గర్ల్ ఫౌండేషన్ సభ్యులు ముట్టడించారు. నిన్న జరిగిన ఘటనతో స్కూలుకు సెలవు ప్రకటించడంతో, విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు రాజకీయ నాయకులు గర్ల్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా సభ్యులు రోహిణి నాయుడుతో కలిసి స్కూల్ గేటు ముందు బైఠాయించి ఆందోళన నిర్వహించారు. ఆరు సంవత్సరాల మైనర్ బాలిక పై అగైత్యానికి యత్నించిన జోసెఫ్ రెడ్డిని కఠినంగా శిక్షించాలని స్కూలు ముందు బైఠాయించి నినాదాలు చేశారు. నిందితుడు జోసఫ్ రెడ్డిని తప్పించే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఈ స్కూల్ ప్రిన్సిపల్ సంఘటనపై సరైన సమయంలో స్పందించకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. వ్యాన్ డ్రైవర్‌ని దాచిపెట్టడం మరో అనార్థానికి దారితీస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్ నుండి ర్యాలీగా శంషాబాద్ ఆర్.జిఐ ఏ పోలీస్ స్టేషన్‌కు ర్యాలీగా బయలుదేరారు. సీఐ బాలరాజ్ నిందితుల పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గ్రాడ్యుయేట్లు అండగా నిలవాలి

ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

పట్టబద్రుల సమస్యలే ప్రధాన ఎజెండా : కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి

ఆర్మూర్, ఫిబ్రవరి 8 (జనం సాక్షి):

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల రూపకల్పన జరిగిందని,రానున్న రోజుల్లో రెండు లక్షల ఉద్యోగాలు సాధిస్తామని,గ్రాడ్యుయేట్ లు అండగా నిలబడి గెలిపించాలని ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల అధినేత, కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి అన్నారు.ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో శనివారం పెర్కిట్ చౌరస్తా మీదుగా ఆర్మూర్ అంబేద్కర్ చౌరస్తా వరకు బైకు ర్యాలీగా బాణసంచాతో ఘన స్వాగతం పలికారు. ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలిని అట్టహాసంగా ముగించి గజమాలతో సత్కరించారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నందున ఉద్యోగ, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, విద్యార్థులు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వేలాది మంది యువతకు ఉద్యోగాలు కల్పించిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఆర్మూర్ ప్రాంతంలో ఆధునిక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తానన్నారు. ఆర్మూర్ లో సాంకేతిక కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.అందరికీ అందుబాటు లో ఉండి సేవ చేస్తానన్నారు.కాంగ్రెస్ పార్టీ నియోజ కవర్గ ఇన్చార్జి వినయ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి విజయానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పట్టుదలతో కృషి చేయాలన్నారు.పట్టభద్రులను కలిసి నరేందర్ రెడ్డి మద్దతుగా ప్రచారం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ లావణ్య అయ్యప్ప శ్రీనివాస్ ,గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మార చంద్ర మోహన్,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లు లింగాగౌడ్,మున్నాభాయ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టం జీవన్,ఆర్మూర్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కెర విజయ్, మహిపాల్, రవి,భూమేష్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్, విజయ్ అగర్వాల్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సేఫ్టీ మోకుతో సేఫ్టీగా ఉండాలి

బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి రవీందర్ రెడ్డి.

ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 08 (జనంసాక్షి) :

ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య రక్షణ కిట్స్ (సేఫ్టీ కిట్స్)ను ప్రతి ఒక్క గీత కార్మికుడు ఉపయోగించు కోవాలని బీసీ సంక్షేమ శాఖ జిల్లా అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి అన్నారు. ములుగు మండలం అబ్బాపూర్ గ్రామం లోని తాటి వనంలో శనివారం రోజున మూడో విడత సేఫ్టీ మొకుల ట్రైనింగ్ ట్రైనర్స్ తో గీత కార్మికులకు సేఫ్టీ కిట్స్ పై అవగాహనా ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీసీ సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రమాద మైన వృత్తి కల్లు గీత వృత్తి అని అన్నారు. ప్రమాద నివారణకు ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య రక్షణ కిట్స్ ను గీత కార్మికులు ఉపయోగించు కోవాలని అన్నారు. కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ మాట్లాడుతూ వృత్తి చేస్తున్నా ప్రతి గీత కార్మికునికి ఏజెన్సీ నాన్ ఏజెన్సీ అనే తేడా లేకుండా అందరికి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ట్రైనర్స్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, పులి రమేష్ గౌడ్, రంగు సత్యనారాయణ గౌడ్, అరెల్లి రవి గౌడ్, మొటపోతుల రఘు పతి గౌడ్, కక్కెర్ల సమ్మయ్య గౌడ్, ఉయ్యాల మొగిలి గౌడ్, తాళ్లపల్లి శంకరయ్య గౌడ్, అరెల్లి సదానందం గౌడ్, ఉయ్యాల మధుకర్ గౌడ్, మోటపోతుల శ్రీనివాస్ గౌడ్, మోటపోతుల వెంకటేష్ గౌడ్, మోలుగురి మొగిలి అనిల్ తో పాటు 25 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి: కలెక్టర్

భూపాలపల్లి (జనంసాక్షి)

కాళేశ్వర శ్రీ ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం జరుగనున్న మహా కుంభాభిషేకం చివరి రోజు మహోత్సవానికి భక్తులు భారీ సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భక్తుల రద్దీ దృష్ట్యా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా విధులు కేటాయించిన అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా ఉదయం 6 గంటల వరకు విధులకు హాజరై, తమ విధులను నిర్వర్తించాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. 9వ తేదీ ఆదివారం ఉదయం 7.30 గంటల నుండి 10 గంటల వరకు ప్రాత:సూక్త మంత్ర పఠనం, ప్రాత:కాల పూజలు, రుద్రహవనము, జయాదులు, బలిప్రధానము, మహా పూర్ణాహుతి ఉంటుందని, 10.42 నిమిషాలకు మహా కుంభాభిషేకం, హారతి, మంత్ర పుష్పం, ఆశీర్వచనం, తీర్థ ప్రసాద వినియోగములు అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమర్థంగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. భక్తులు గోదావరిలో కి స్నానాలకు వెళ్ళొద్దని, ఏర్పాటు చేసిన పంపుల వద్ద. మాత్రమే పుణ్య

స్నానాలు ఆచరించాలని సూచించారు. గజ ఈతగాళ్ళు నిరంతర గస్తీ నుర్వహించాలని, భక్తులు గోదావరిలోకి స్నానాలకు వెళ్లకుండా నియంత్రణ చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు జిల్లా యంత్రాంగం సలహాలు సూచనలు పాటించాలని ఏదైనా ఇబ్బంది ఎదుర్కొంటే వెంటనే సహాయ శిబిరాలను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

ఆసియా రోడ్ పారాసైక్లింగ్ లో విజయయాత్ర

రెండోరోజు మరో నాలుగు పతకాలు

హైదరాబాద్ (జనంసాక్షి)

థాయ్‌లాండ్‌లోని ఫిచిట్ నగరంలో జరుగుతున్న ఆసియా రోడ్ పారాసైక్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారతీయ పారాసైక్లిస్టు లు రెండో రోజు కూడా అద్భుత ప్రదర్శన కనబరిచారు. వీరి సంకల్పం, నైపుణ్యం, పట్టుదల అంతర్జాతీయ వేదికపై దేశాన్ని గర్వపడేలా చేసింది. భారత జట్టు మొదటి రోజు నాలుగు పతకాలు కైవసం చేసుకున్న విషయం విదితమే. వీటిలో ఒక స్వర్ణం, రెండు రజత పతకాలు, ఒక కాంస్యం ఉన్నాయి. ఇక రెండో రోజు కూడా నాలుగు పతకాలు సాధించారు. జ్యోతి గడేరియా (మహారాష్ట్ర) మహిళల సీ2 రోడ్ రేస్ ఈవెంట్ లో స్వర్ణ పతకం, ప్రశాంత్ అర్కల్ (మహారాష్ట్ర) పురుషుల హెచ్4 హ్యాండ్ సైక్లింగ్ రోడ్ రేస్ ఈవెంట్ లో రజత పతకం, అర్షద్ షేక్ (ఆంధ్రప్రదేశ్) పురుషుల సీ2 రోడ్ రేస్ ఈవెంట్ లో రజత పతకం, జలాలుద్దీన్ అంసారీ (బీహార్) పురుషుల సీ2 ఈవెంట్ లో కాంస్య పతకం గెలుచుకున్నారు. ఈ విజయం పారాథ్లెట్ల నైపుణ్యానికి, కోచ్ ఆదిత్య మెహతా మార్గదర్శకత్వానికి, ఆదిత్య మెహతా ఫౌండేషన్ మద్దతుకు నిదర్శనం.

ఇన్వెస్కో, ఆదిత్య మెహతా ఫౌండేషన్, ఆల్కాన్, జీఎంఎంసీఓ వంటి సంస్థలు భారత పారాథ్లెట్లకు శిక్షణ, సామగ్రి, పునరావాస సదుపాయాలు కల్పిస్తూ కీలక భూమిక పోషిస్తున్నాయి. ఈ విజయాలు భారత పారాస్పోర్ట్స్‌లో మైలురాయిగా నిలవనుంది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లు, 2028 పారాలింపిక్స్ వంటి గొప్ప వేదికలకు సిద్ధమవడానికి మార్గదర్శిగా నిలుస్తాయి.

తెలంగాణాలో క్రైస్తవుల సంఖ్య ఎంత?

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కుల గణనలో క్రైస్తవుల పేరు లేకపోవడం బాధాకరం

క్రైస్తవ హక్కుల రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు డా.ఇ.ఎలీషా

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 08 (జనంసాక్షి) :

తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కుల గణనలో క్రైస్తవుల పేరు లేకపోవడం బాధాకరమని క్రైస్తవుల ఉనికి లేకుండా చేసే కుట్రగా భావిస్తున్నామని విలేఖరుల సమావేశంలో క్రైస్తవ హక్కుల సమితి రాష్ట్ర అధ్యక్షులు డా.ఇ.ఎలీషా , రాష్ట్ర సహాయా కార్యదర్శి , జిల్లా అధ్యక్షులు డా. సంతోష్ కుమార్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... ఈ చర్యను క్రైస్తవ హక్కుల రక్షణ సమితి తీవ్రంగా ఖండిస్తుందని తెలంగాణలో క్రైస్తవులు లేరా, కులగణనలో క్రైస్తవుల పేరు ఎందుకు తీసుకురాలేకపోయారని, తెలంగాణ క్రైస్తవ మైనార్టీ ఆఫీసులో రిజిస్టర్డ్ చర్చిల పూర్తి సమాచారం ఉందన్నారు. అయినప్పటికిని క్రైస్తవులను చులకనగా చేయడాన్ని క్రైస్తవ సమాజం తప్పుగా భావిస్తున్నదని, అతి త్వరలో తెలంగాణ ప్రభుత్వం క్రైస్తవుల సంఖ్య ఎంత ఉందని ప్రజలకు తెలుపాలన్నారు. ఈ కుల గణనను క్రైస్తవ సమాజం తప్పుల తడకగా భావిస్తుందని, క్రైస్తవుల జనాభా ఎంత ఉందో ప్రభుత్వం ప్రకటించాలని లేని పక్షంలో 33 జిల్లాల క్రైస్తవులు ఉద్యమాలు చేయడానికి, అన్ని జిల్లాల కలెక్టరేట్లు, సీఎం కార్యాలయ ముట్టడికి వెనుకాడమని తెలుపుతున్నామని అన్నారు. భారతదేశంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులు అంతా ఇంత కాదని మార్చి 1న చత్తీస్గడ్ రాష్ట్రంలో బీజాపూర్ గ్రామంలో ఉన్న క్రైస్తవులను, క్రైస్తవ ఆడబిడ్డలను, చిన్న పిల్లలు, వృద్ధులని చూడకుండా, ఆడబిడ్డలను అత్యాచారం చేసి రోడ్డుపైకి తీసుకువచ్చి వస్త్రహీనులను చేసి నగ్నంగా ఊరేగిస్తామని ఆదేశ్ సోన్ అనే మతోన్మాది హిందువులకు పిలుపునిస్తూ.. మార్చి 1న ఆ గ్రామంలోనికి 5 వేల నుండి 50 వేల మంది వరకు హిందువులు వచ్చి అక్కడున్న క్రైస్తవులను చంపడానికి సిద్ధం కావాలని పిలుపునిస్తూ.. అక్కడి పోలీస్ డిపార్ట్మెంట్ మనకు అండగా ఉందని తెలుపుతున్నాడని ఇంత భయంకరమైన పరిస్థితులు కేంద్ర ప్రభుత్వానికి, అక్కడి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియడం లేదా? వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అతడిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని క్రైస్తవ సమాజం కోరుతున్నదన్నారు. లేని పక్షంలో తెలంగాణ, భారతదేశంలో ఉన్న క్రైస్తవులందరు మార్చి 1వ తేదీన చత్తీస్ ఘడ్ రాష్ట్రం బీజపూర్ గ్రామంలోకి రావాలని క్రైస్తవ హక్కుల పోరాట సమితి, ఆర్కెపి రాష్ట్ర నాయకత్వం ఖండిస్తూ.. పిలుపునిస్తున్నదని జిల్లా కలెక్టర్, సీపీ లకు వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో

ఆర్కెపి రాష్ట్ర నాయకులు పాస్టర్ శ్రీధర్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు క్రైస్తవ హక్కుల రక్షణ సమితి పోస్టర్ బెన్నీ , క్రైస్తవ మత గురువులు తదితరులు పాల్గొన్నారు.

టీచర్లు, నిరుద్యోగ పట్టభద్రులకు ఇచ్చిన ఒక్క హామీనైనా అమలు చేశారా?

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 08 (జనంసాక్షి) :

మోసాల కాంగ్రెస్‌కు ఢిల్లీ ప్రజలు 'గాడిద గుడ్డు' ఇచ్చారు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కేంద్ర మంత్రి బండి పిలుపు

బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడం వెనుక పెద్ద కుట్ర ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడంవల్ల భవిష్యత్తులో తెలంగాణలోని బీసీలో పోటీ చేసే స్థానాల్లో హిందూ సమాజం గెలిచే పరిస్థితి ఉండబోదని హెచ్చరించారు. గతంలో జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శమన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం 4 శాతం రిజర్వేషన్లను అమలు చేయడంతో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీసీలు గెలవాల్సిన స్థానాల్లో ముస్లింలు గెలిచారన్నారు. "ఒకవైపు కుల గణన సర్వేలో బీసీల జనాభా శాతాన్ని తగ్గించి దెబ్బతీస్తున్నారు. ఇంకోవైపు బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి యావత్ హిందూ సమాజాన్నే దెబ్బతీసే ఘోరమైన కుట్ర జరుగుతోంది. ఇంత అన్యాయం జరుగుతుంటే బీసీ సంఘాలు ఎందుకు స్పందించడం లేదు? వాళ్ల నోళ్లు ఎందుకు మూతపడ్డాయి?"అని మండిపడ్డారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణ పాఠం చెప్పాలంటే బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రోజు సాయంత్రం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని రాంనగర్ చౌరస్తా నుండి గీతాభవన్ చౌరస్తా వరకు "పట్టభద్రుల సంకల్ప యాత్ర" నిర్వహించారు. యాత్రకు బండి సంజయ్ తోపాటు మెదక్, ఆదిలాబాద్ ఎంపీలు రఘునందన్ రావు, గోడం నగేశ్, ఎమ్మెల్యేలు పాయల శంకర్, కాటేపల్లి వెంకరమణారెడ్డి, పాల్వాయి హరీష్ బాబు, రామారావు పటేల్, ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త, ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య, జిల్లా అధ్యక్షులు గంగడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల బీజేపీ మేనిఫెస్టోను బండి సంజయ్ ఆవిష్కరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడారు.

ఆరు హామీల అమలు ఓ బూటకం

న్యాల్ కల్, ఫిబ్రవరి 08, (జనం సాక్షి)

రాష్ట్రంలో మార్పు తీసుకువస్తాం అంటూ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఓ బూటకమని, అధికారంలో వచ్చిన వెంటనే అమలు చేస్తామని హామీ ఇచ్చారని, ప్రభుత్వం ఏర్పాటై 14 నెలలు గడిచిన అమలు చేయడంలో రేవంత్ సర్కార్ పూర్తిగా వైఫల్యం చెందిందని జహీరాబాద్ ఎమ్మెల్యే కె.మాణిక్ రావు ప్రభుత్వ పాలనపై విమర్శలు గుప్పించారు. శనివారం సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, గుంజేటి గ్రామంలో.. గ్రామానికి చెందిన భాజపా నాయకుడు దేశట్టి పాటిల్, మరియంపుర్ కు చెందిన లోకేష్ పాటిల్ తో పాటు గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిజెపి శ్రేణులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 2023 లో జరిగిన ఎన్నికల్లో మార్పు తీసుకువస్తామని, పేద ప్రజలకు అండగా ఉంటామని, 6 గ్యారంటీలను అమలు చేసి ఆదుకుంటామని చెప్పి.. అధికారంలో వచ్చిన అనంతరం అమలు చేయడంలో పూర్తిగా ప్రభుత్వం, రేవంత్ సర్కార్ వైఫల్యం చెందిందని అసహనం వ్యక్తం చేశారు. అస్పష్టంగా రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు, ఆసరా పింఛన్లు, తదితర పథకాల అమలులో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. నాటి ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి తెలంగాణకు ఒక్క పైసా కూడా

ఇవ్వను అంటూ గంభీరంగా ప్రసంగించిన నాటి తెలంగాణ మంత్రులు మాత్రం కనీసం ప్రశ్నించలేని పరిస్థితి నెలకొంది అన్నారు.14 సంవత్సరాల కేసిఆర్ పోరాట ఫలితమే నేటి ప్రత్యేక తెలంగాణ అంటూ గుర్తు చేశారు. ప్రజా సంక్షేమం కోసం కేసిఆర్ రుణ మాఫీ, రైతు బంధు, కళ్యాణ లక్ష్మి, ఆసరా పింఛన్లు, రైతు భీమా, తదితర పథకాలను

సకాలంలో అమలు చేసి ఇతను ఆదుకున్న ప్రభుత్వం బీఆర్ఎస్ దే అన్నారు. పార్టీలో చేరిన శ్రేణులకు మార్గదర్శనం చేశారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు శ్రీకాంత్ రెడ్డి, దేశెట్టి పార్టీ, లోకేష్ పాటిల్, ప్రభాకర్, శ్రీనివాస్, మానయ్య, జగ్గు, సిద్ధప్ప, తుల్జారాం, తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
09 ఫిబ్రవరి 2025

ఢిల్లీ గడ్డపై బీజేపీ జెండా..

- దేశ విచ్ఛిన్నకర శక్తులను ఢిల్లీ ప్రజలు తన్ని తరిమేశారు
- జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి

కల్వకుర్తి, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఎన్నికలలో బిజెపి పార్టీ భారీ విజయం సాధించిన సందర్భంగా కల్వకుర్తి పట్టణం పాలమూరు చౌరస్తాలో బిజెపి నాయకులు స్వీట్లు పంచుకొని టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ జాతియ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా ఆచారి మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో దేశవిచ్ఛిన శక్తులైన ఆమ్ ఆద్మీ పార్టీ కాంగ్రెస్ పార్టీలను ఢిల్లీ ప్రజలు పని తన్ని తరిమేశారు గత కొంతకాలంగా దేశ రాజధానిని పీడిస్తున్న రెండు పార్టీలను పక్కకు పెట్టి ఢిల్లీకి రక్షణగా నిలిచే బిజెపి పార్టీని గెలిపించారు. తీవ్ర అవినీతిలో కుడుకపోయినా కేజ్రీవాల్‌ని సైతం ఓడగొట్టారు అని దేశ రాజధానిలోనే నివాసముండే సోనియాగాంధీ రాహుల్ గాంధీ మేనకాగాంధీ ముగ్గురు కూడా కనీసం మూడు సీట్లను గెలిపించుకోలేకపోయారు అని అన్నారు. ఢిల్లీ గాడిద గుడ్డు అని విమర్శించిన రేవంత్ రెడ్డికి ఢిల్లీ ప్రజలు గాడిద గుడ్డు చేతిలో పెట్టారు అని విమర్శించారు. అలాగే రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో స్థానిక నాయకులు కార్యకర్తలు కలిసి కష్టపడి గల్లిలో బిజెపి ఢిల్లీలో బిజెపి నినాదాన్ని నిజం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కల్వకుర్తి కన్వీనర్ ఎన్నం శేఖర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బండల రామచందర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దుర్గాప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు నీరు కంటి రాఘవేందర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేంద్ర శేఖర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండోజు గంగాధర్, కల్వకుర్తి మండల అధ్యక్షులు నరేష్ గౌడ్, కల్వకుర్తి మున్సిపాలిటీ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్, బిజెవైఎం మాయని రాజశేఖర్, సోషల్ మీడియా లక్ష్మీనరసింహ, శక్తి కేంద్రం ఇంచార్జీలు కుడుముల రాంరెడ్డి, కొల్లూరి శ్రీధర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో భాష్యం విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

- రామనుజన్ ప్రతిభాశాలి పోటీ పరీక్షలో పాల్గొన్న బోడుప్పల్ భాష్యం విద్యార్థులు

బోడుప్పల్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ రామానుజన్ జయంతి సందర్భంగా రామానుజన్ అకాడమీ జాతీయ స్థాయిలో పోటి పరీక్షలు నిర్వహించారు. రామనుజన్ ప్రతిభాశాలి పోటి పరీక్షలలో భాష్యం స్కూల్ బోడుప్పల్ శాఖ విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటారు.మూడవ తరగతి విద్యార్థి జి.కీర్తన్ జాతీయ స్థాయిలో రెండవ స్థానంలో నిలిచి వెయ్యి రూపాయల నగదు బహుమతిని అందుకున్నాడు.నాలుగవ తరగతి ఆర్.సాయి సంజన్,అయిదవ తరగతి డి.రోహిత్ పి.యశ్వంత్ తొమ్మిదవ తరగత శివచేతన్,లోకేశ్ రెడ్డిలతో పాటు పదవ తరగతి విద్యార్థులు జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో నిలిచారు.ఈ సందర్భంగా భాష్యం పాఠశాల చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ మున్ముందు ఇలాంటి బహుమతులు మరెన్నో పొంది ప్రఖ్యాతిగాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరైనా రామానుజన్ లాగా ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆశీర్వ దించారు.విద్యార్థులు ఇలాంటి పోటీ పరీక్షలలో పాల్గొని తమ మెదడుకు పదును పెట్టాలన్నారు.విద్యార్థులను వారి తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర భాష్యం పాఠశాలల సి.ఈ.ఓ చైతన్య,జోనల్ ఇంచార్జి అంకమ రావు, ఉప్పల్ శాఖ భాష్యం స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో క్రీడలో సిల్వర్ మేడం సొంతం చేసుకున్న పాయం హర్ష ప్రద

ఆళ్లపల్లి, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : 38వ జాతీయ క్రీడలో తెలంగాణ తరుపున తైక్వాండో క్రీడాకారిణి పాయం హర్ష ప్రద, ఆళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన గిరిజన బిడ్డ సిల్వర్ మేడల్ సొంతం చేసుకుంది. ఈ పోటీలు డెహ్రాడూన్ లో జరుగుతున్నాయి.తైక్వాండ్ 73 కిలోల కియోర్గి విభాగంలో సిల్వర్ మెడల్ తీసుకుంది. దీంతో మండల వాసులు వర్షం వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు.

పోలీసులకు ఉచిత కార్డియాలజీ స్క్రీనింగ్ టెస్టులు

మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : ప్రతి ఉద్యోగంలో ఒత్తిడిలు ఉంటాయని ,పోలీస్ ఉద్యోగంలో అవి సహజమని, పోలీస్ ఉద్యోగం అనేక సవాళ్లతో కూడినదని ,వాటిని సమర్థవంతంగా ఎదుర్కొని ముందుకు వెళ్లాలని డిసిపి భాస్కర్ అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎం కన్వెన్షన్ హాల్ లో శనివారంనాడు టచ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో పోలీసులకు కార్డియాలజీ స్క్రీనింగ్ కు సంబంధించిన ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మంచిర్యాల పట్టణ సిఐ ప్రమోద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల డిసిపి భాస్కర్ హాజరై మాట్లాడుతూ.. పోలీసులు తమ పిల్లల్ని ఉన్నత చదువులు చదివించి, కుటుంబ సభ్యులను కాపాడుకుంటు సంతోషంగా జీవితాన్ని గడపాలన్నారు. మన ఆలోచన పద్ధతులు ,అలవాట్లను మార్చుకొని ,ఆర్థిక స్తోమత తగ్గట్టు జీవితాన్ని సంతోషంగా గడపాలని సూచించారు.గుండెకు , సంబందించిన ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితులలో సొంత వైద్యం చేసుకోరాదని సూచించారు. ఈ శిబిరంలో ప్రతి రోజుకు 20మందికి చొప్పున దాదాపు 500 మంది సిబ్బందికి ఆస్పత్రిలో వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించనునట్లు తెలిపారు. అనంతరం టచ్ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ రాజేష్ బుర్కుండే గుండె సంబంధిత వ్యాధులపై పోలీసులకి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసిపి రత్నపురపు ప్రకాష్,బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ,జైపూర్ ఏసిపి వెంకటేశ్వరరావు, టచ్ హాస్పిటల్ డాక్టర్లు తిరుమల్ రావ్ ,డాక్టర్ వికాస్,డాక్టర్ సుమన్,సిఇఓ రాజ్ పాల్ మేనేజింగ్ డైరెక్టర్ మాటేటి శ్రీనివాస్,డైరెక్టర్లు శేఖర్,శ్రీనివాస్ రెడ్డి,జాన్కర్ రెడ్డి సుభాష్ రెడ్డి,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు పహారా మధ్య హకీంపేట గ్రామంలో కొనసాగిన భూ సర్వే

బొంరాస్‌పేట, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : దుద్యాల మండలంలో ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న పారిశ్రామిక వాడ భూసేకరణలో భాగంగా శనివారం హకీంపేట గ్రామంలోని పట్టా భూములను రెవిన్యూ అధికారులు సర్వే చేశారు.237 నుండి 251 సర్వే నెంబరు వరకు 246 సర్వే నెంబర్ ను మినహాయించి 187 మంది రైతులకు చెందిన 146.34 ఎకరాల పట్టా భూమి భూ సర్వే నిర్వహించినట్లు తహసిల్దార్ కిషన్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వీరేష్ బాబు, ఆర్ఐలు నవీన్ కుమార్, రవి చారి, డీఎస్పీ శ్రీనివాస్, కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి, ఆయా మండలాల ఎస్సైలు పాల్గొన్నారు.

తాండూరు పట్టణం ఓ విలేఖరి ఇంట్లో చోరీ

- సుమారు 17 తులాల బంగారం, రూ.5 లక్షల నగదు

తాండూరు, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : పట్టణంలోని ఓ ఇంట్లో జరిగిన చోరీ కవరేజీకి వెళ్లిన విలేకరి ఇంటికే కన్నం వేసి బంగారం, నగదును దోచుకెళ్లిపోయారు. ఈ సంఘటన శనివారం పట్టణంలో చోటుచేసుకుంది.మున్సిపల్ పరిధి పాత తాండూరుకు చెందిన బస్వరాజ్ గౌడ్ ప్రజాతంత్ర పత్రికలో విలేకరిగా పనిచేస్తున్నారు. ఆయన భార్య అంగన్ వాడి టీచర్ గా పనిచేస్తున్నారు. శనివారం ఎవరి విధులకు వారు వెళ్లారు. అదే సమయంలో పట్టణంలో సాయిపూర్ ప్రాంతంలో ఓ ఇంట్లో దొంగతనం జరిగిందని బస్వరాజ్ కవరేజీ కోసం వెళ్లారు. అక్కడి నుంచి మధ్యాహ్నం ఇంటికి వెళ్లి చూసే సరికి ఇంట్లో వస్తువులు చిందర వందరగా పడి ఉన్నాయి.లోపలికి వెళ్లి పరిశీలించగా తమ బందువులకు చెందిన సుమారు 7 తులాల బంగారం, వారికి చెందిన మరో 10 తులాల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. దీంతో పాటు బందువులు ఇంట్లో దాచుకున్న రూ. 2లక్షలకు, వారికి చెందిన చీటీ డబ్బులు మరో రూ. 3లక్షలు మొత్తం రూ. 5లక్షల వరకు దొంగలు దోచుకెళ్లినట్లు గుర్తించారు. వెంటనే విషయాన్ని పోలీసులకు తెలపడంతో విషయం తెలుసుకున్న తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, సీఐ సంతోష్ కుమార్, ఎస్ఐ రమేష్ లు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీంను రప్పించి ఆధారాలను సేకరించారు.

ఘనంగా 'రెసో దర్పణ్' వేడుకలు

- రెసోనెన్స్ గురుకుల స్కూల్లో వార్షికోత్సవం

హైదరాబాద్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : రెసోనెన్స్ గురుకుల స్కూల్ పటాన్ చెరువు క్యాంపస్‌లో 'రెసో దర్పణ్' పేరుతో వార్షిక వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా సంగారెడ్డి డీఈఓ ఎస్ వెంకటేశ్వర్లు, పటాన్ చెరువు ఎంఈఓ నాగేశ్వర్ నాయక్, ప్రత్యేక అతిథులుగా ప్రఖ్యాత రచయిత, దర్శకుడు, నటుడు తనికెళ్ల భరణి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ స్వామి గౌడ్ హాజరయ్యారు. హైదరాబాద్‌లోని పటాన్ చెరువు దగ్గర ఉన్న రెసోనెన్స్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఐఐటీ జేఈఈ, నీట్, జేఈఈ (మెయిన్స్ ం అడ్వాన్స్‌డ్), ఇతర ఇంజనీరింగ్, మెడికల్, కామర్స్, లా ప్రవేశ పరీక్షలలో శిక్షణ ఇచ్చే ఇనిస్టిట్యూట్. ఈ సందర్భంగా రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్, తెలంగాణ %డ% ఏపీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ఈ వేడుక విజయాలను గుర్తించడమే కాకుండా ఉత్సాహంతో జరుపుకునే ఒక ప్రయాణం అన్నారు. అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. విద్యార్థులకు మార్గనిర్దేశం చేయడంలో, స్ఫూర్తిని నింపడంలో ముందుంటున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ పూర్తి సామర్థ్యాన్ని చేరుకునేలా చేస్తున్నారన్నారు. వాళ్ల అచంచలమైన నిబద్ధత మా విజయానికి మూలస్తంభం అన్నారు. రెసోనెన్స్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ప్రేరణ, సంరక్షణ అనేవి కేవలం సంచలన పదాలు మాత్రమే కాదని, అవి మా విధానంలో అంతర్భాగాలని తెలిపారు. విద్యార్థులను విద్యాపరంగానే కాకుండా వ్యక్తిగతంగా కూడా ఎదగడానికి ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. 'మీలో ప్రతి ఒక్కరూ మన గొప్ప కథలో ఓ అంతర్భాగం, ఈ ఆనందోత్సవాన్ని ముందుకు తీసుకెళ్దాం, ఉజ్వల భవిష్యత్తును సృష్టిద్దాం. ఈ అద్భుత ప్రయాణంలో మీరు ఓ ముఖ్యమైన భాగమైందందుకు హృదయపూర్వక ధన్యవాదాలు' అని తెలిపారు.

క్షేత్రస్థాయిలో పాలన యంత్రాంగం

పాపన్నపేట, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : మహా శివరాత్రికి మూడు రోజులు జరిగే ఏడుపాయల వనదుర్గమ్మ వనజాతర ఏర్పాట్ల గూర్చి శనివారం క్షేత్ర స్థాయిలో వివిధ పాలన విభాగ అధికారులు పరిశీలించారు.మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు భక్తులకు ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రత్తల కై చర్యలు చేపట్టనున్నారు.పకడ్బందీగా సౌకర్యాల కల్పన చేయాలని నిర్ణయించారు.ఈసందర్భంగా మెదక్ డిఎస్పీ ప్రసన్న కుమార్,ఆర్డీవో రమాదేవి,ఆలయ ఈవో చంద్రశేఖర్,మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్,ఆర్టీసీ డిఎం సురేఖ,పాపన్నపేట ఎమ్మార్వో సతీష్ కుమార్,ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,ఆలయ సిబ్బంది ఉన్నారు.

గన్నుల రాజ్యం కావాలా..? పెన్నుల రాజ్యం కావాలా..? ఆలోచించండి

హైదరాబాద్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : అర్బన్ నక్సల్స్ చేతిలో తెలంగాణలోని విద్యా వ్యవస్థ బందీగా మారిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. నరేంద్రమోదీ ప్రభుత్వం న్యూ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకొచ్చి అమలు చేస్తుంటే.... తెలంగాణలో మాత్రం అర్బన్ నక్సల్స్ చేతిలో విద్యా వ్యవస్థ బందీ అయ్యింది. నక్సల్స్ భావజాలాన్ని జొప్పించి విద్యార్థులను చంద్ర పుల్లారెడ్డి, కొండపల్లి సీతారామిరెడ్డి లాగా తయారు చేయాలని చూస్తోంది"అని మండిపడ్డారు. కరీంనగర్‌లోని అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ లో జరిగిన వార్షికోత్సవ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను, డ్యాన్స్ షోలను వీక్షించారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

న్యాల్‌కల్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : అనారోగ్యంతో ఆర్థికంగా, ఆరోగ్యపరంగా నష్టపోయిన కుటుంబానికి ముఖ్య మంత్రి ఆర్థిక సహాయం నుండి బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే కే.మాణిక్ రావు చొరవతో కొంతమేర ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ మేరకు శనివారం మండలంలోని హదునూర్ గ్రామానికి చెందిన బాధితుడు పల్ల అశోక్ కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు రాజ్ కుమార్, ప్రవీణ్ కుమార్, మహేష్ కుమార్, పల్లె రవీందర్ పాల్గొన్నారు.

సహకార సంఘాల బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి

శంకర్‌పల్లి, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) : సహకార సంఘాల బలోపేతానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు.శంకర్ పల్లి మండలం జనవాడ, మహాలింగాపురం గ్రామాలలో గోదాముల ప్రారంభోత్సవం, శంకర్పల్లి సహకార సంఘభవనంలో లాకర్, మీటింగ్ హాల్‌ను శనివారం ఎమ్మెల్యే కాలె యాదయ్య ప్రారంభించారు. అనంతరం సభలో మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా రైతులకు పంట రుణాలతో పాటు ఎరువులు విత్తనాలు సబ్సిడీ ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. సహకార సంఘాలు మార్కెటింగ్ సంస్థలు అధికంగా బలోపేతం చేయడానికి గోదాముల నిర్మాణం దుకాణాల నిర్మాణం చేపట్టి వాటి ద్వారా వచ్చే ఆర్థిక పరిపుష్టిత సాధించే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు త్వరలో రైతు భరోసాన్నిధులు కూడా వారి వారి ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే కాలే యాదయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి అధ్యక్షుడు కొత్త కుర్మ సత్తయ్య, డీసీఎంఎస్ చైర్మన్ బట్టల కృష్ణారెడ్డి, శంకర్పల్లి ,మోకిలా సహకార సంఘాల అధ్యక్షులు బద్దం శశిధర్ రెడ్డి, గోపాల్, వైస్ చైర్మన్ సంజీవరెడ్డి, డైరెక్టర్లు ప్రతాప్ రెడ్డి, కాడిగారి రాజశేఖర్ రెడ్డి,పాండు, మోహన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, అనంతయ్య, రామ లక్ష్మయ్య, జంగయ్య, పద్మమ్మ,శారద,పద్మమ్మ సీఈవో రాంరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

విలీనం చేసిన మున్సిపాలిటీలో పర్యటించిన కరీంనగర్ కమిషనర్

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : నగరపాలక సంస్థలో విలీనం చేసిన గ్రామాలతో పాటు, కొత్తపల్లి మున్సిపాలిటీలో పారిశుధ్యంను మెరుగు పరచాలని సానిటేషన్ అధికారులు, సిబ్బందిని కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పారిశుధ్యంలో భాగంగా శనివారం రోజు ఇటీవల విలీనం చెందిన కొత్తపల్లి మున్సిపాలిటీ తో పాటు బొమ్మకల్ విలీన గ్రామంలో కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ పర్యటించారు. కొత్తపల్లి ప్రాంతంలో పలు కాలనీల్లో పర్యటించి, ప్రాంత పరిశుభ్రతను పరిశీలించారు. ఓపెన్ డ్రైనేజీలను తనిఖీ చేసి పారిశుధ్య అధికారులు, సిబ్బందితో పాటు ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్లకు పరిశుభ్రత పనులపై ఆదేశాలు జారీ చేశారు. మరో వైపు బొమ్మకల్ ప్రాంతంలో నగరపాలక సంస్థ మురుగు నీటి శుద్దీకరణ కేంద్రం సమీపంలో గల డంపు యార్డు ప్రదేశాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ... కరీంనగర్ నగరపాలక సంస్థలో ఉన్న 60 డివిజన్లలో పారిశుధ్య పనులు కొనసాగుతున్న విధంగానే విలీనం చెందిన గ్రామాలు, మున్సిపాలిటీలో జరగాలని అధికారులకు ఆదేశించారు. సంబంధిత ప్రాంతాల్లో కూడ పిన్ పాయింట్ పద్ధతిని అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు ఉదయం కార్మికుల హాజరును బయోమెట్రిక్ పద్ధతిలో సేకరించాలని, బయోమెట్రిక్ యంత్రాలను త్వరగా అమర్చాలని అన్నారు. జవానులు, వార్డు ఆఫీసర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్లు ప్రతి రోజు పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని సూచించారు. కాలనీల్లో పర్యటిస్తూ... అపరిశుభ్ర ప్రాంతాలను గుర్తించి కార్మికులతో శుభ్రం చేయించాలన్నారు. ప్రతి రోజు డ్రైనేజీలలో సిల్టును తొలగించడంతో పాటు చుట్టు ఉన్న కలుపు మొక్కలు, చెత్తను తొలగించాలని కోరారు. పరిసర ప్రాంతాల్లో చెత్తను ఎవరు వేయకుండ ప్రత్యేక చర్యలు తీస్కోవాలని కోరారు. పరిశుభ్రత విషయంలో స్థానిక ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి రోజు చెత్త వాహనాల ద్వారా తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి అందించేలా ప్రజలకు అవగాహన చెయ్యాలని చెత్తను వేరు చేసేలా చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. పారిశుధ్య పనులు సక్రమంగా జరిగేలా జవానులు చర్యలు తీస్కోవాలని పారిశుధ్య పనుల విషయంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండ చర్యలు తీస్కోవాలని కోరారు. చెత్తను తడి పొడి వేరు చేసి కార్మీకులకు అందించాలని, పరిసర ప్రాంతాలు డ్రైనేజీల్లో చెత్త వేయరాదన్నారు. చెత్తను వేసే సమయంలో సిబ్బంది దృష్టి కి వస్తే సంబంధిత వ్యక్తులపై నగరపాలక సంస్థ చట్టం ప్రకారం జరిమాన విధించడం జరుగుతుందని తెలిపారు. మీ పరిసర ప్రాంతాలను మీరు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే అనారోగ్య సమస్యలకు చాలా దూరంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ స్వామీ, వార్డు ఆఫీసర్, జవానులు పాల్గొన్నారు.

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

వచ్చేవారం లోక్ సభలో నూతన ఆదాయం పన్ను బిల్లు

న్యూఢిల్లీ (జనంసాక్షి).. వచ్చేవారం లోక్సభలో నూతన ఆదాయం పన్ను బిల్లు-2025ను ప్రవేశ పెడుతామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. ఆరు దశాబ్దాల నాటి పాత ఆదాయం పన్ను చట్టం స్థానంలో కొత్త బిల్లు ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు. రాజ్యసభలో బిల్లును ప్రవేశ పెట్టిన తర్వాత పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పరిశీలనకు నూతన ఆదాయం పన్ను చట్టం వెళుతుందన్నారు. నూతన ఆదాయం పన్ను బిల్లుకు శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. 'నిన్న (శుక్రవారం) నూతన ఆదాయం పన్ను బిల్లు ప్రతిపాదనకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. నేను వచ్చేవారం లోక్సభలో బిల్లు ప్రవేశ పెడతానని ఆశాభావంతో ఉన్నా. తదుపరి పార్లమెంటరీ స్థాయీ సంఘం పరిశీలనకు వెళుతుంది' అని చెప్పారు.

శనివారం ఆర్బీఐలో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లతో సమావేశమైన తర్వాత నిర్మలా సీతారామన్ మీడియాతో మాట్లాడారు. పార్లమెంటరీ స్థాయీ సంఘం సిఫారసులు చేసిన తర్వాత తిరిగి మళ్లీ బిల్లును కేంద్ర క్యాబినెట్ ఆమోదిస్తుందన్నారు. తిరిగి మళ్లీ పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రవేశ పెడతామన్నారు. నూతన ఆదాయం పన్ను బిల్లు ఆమోదానికి మూడు కీలక దశలు ఉన్నాయని నిర్మలా సీతారామన్ తెలిపారు. 2024 జూలైలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి పూర్తిస్థాయి బడ్జెట్ను పార్లమెంట్కు సమర్పించినప్పుడే పాత ఆదాయం పన్ను వేర్వేరు అంశాలను పరిశీలించడానికి 22 ప్రత్యేక సబ్ కమిటీలు పని చేశాయని తెలిపారు. కస్టమ్స్ సుంకాల హేతుబద్ధీకరణకు గత రెండేండ్లుగా చర్యలు తీసుకుంటున్నట్లు ఈ నెల ఒకటో తేదీన బడ్జెట్ సమర్పణ సందర్భంగా చెప్పారు.

రాజ్యసభలో బిల్లును ప్రవేశ పెట్టిన తర్వాత పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పరిశీలనకు నూతన ఆదాయం పన్ను చట్టం వెళుతుందన్నారు. నూతన ఆదాయం పన్ను బిల్లుకు శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు.

చట్టాన్ని సమగ్రంగా సమీక్షిస్తామని ప్రకటించినట్లు ఓ ప్రశ్నకు సమాధానంగా ఆమె చెప్పారు.

వివాదాలు, వ్యాజ్యాలు తగ్గించడంతోపాటు పన్ను చెల్లింపులో ఖచ్చితత్వం కోసం కొత్త ఆదాయం చట్టం సులభంగా అర్థం చేసుకోవడానికి సంక్షిప్తంగా, స్పష్టంగా రూపొందించడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) అంతర్గతంగా కమిటీలు వేసిందన్నారు.

వచ్చేవారం 8 కొత్త ఐపీఓలు.. 6 లిస్టింగ్ లు

బిజినెస్ డెస్క్ (జనంసాక్షి)... స్టాక్ మార్కెట్లో వచ్చేవారం 8 ఐపీఓలు సందడి చేయనున్నాయి. వీటిలో రెండు మెయిన్ బోర్డ్ ఐపీఓలు కాగా, 6 ఎస్ఎంఈ ఐపీఓలు. వీటితో పాటు 6 లిస్టింగ్ లు కూడా ఉన్నాయి. మెయిన్ బోర్డ్ సెగ్మెంట్ లో అయితే అజాక్స్ ఇంజినీరింగ్, హెక్సావేర్ టెక్నాలజీస్ సబ్ స్క్రిప్షన్ కోసం అందుబాటులోకి రానున్నాయి. ఈ ఐపీఓలకు సంబంధించిన వివరాలు ఇప్పుడు చూద్దాం.

అజాక్స్ ఇంజినీరింగ్ ఐపీఓ

ఈ ఐపీఓ ఫిబ్రవరి 10న సబ్ స్క్రిప్షన్ ప్రారంభిస్తుంది. ఒక్కో షేరు ధరల శ్రేణి రూ. 599-629 గా ఉంది. ఇది పూర్తిగా 2.01 కోట్ల ఈక్విటీ షేర్ల ఆఫర్ ఫర్ సేల్. కొత్త షేర్ల జారీ లేదు. కాబట్టి ఐపీఓ ద్వారా వచ్చే ఆదాయం మొత్తం షేర్ హోల్డర్లకే వెళ్తుంది. ఐపీఓకు ఐసీఐసీఐ సెక్యూరిటీస్, సిటి గ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా, జేఎం ఫైనాన్షియల్, నువామా వెల్త్ మేనేజ్మెంట్, ఎస్బీఐ క్యాపిటల్ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా ఉన్నాయి. ఫిబ్రవరి 12న సబ్ స్క్రిప్షన్ గడువు ముగుస్తుంది. ఒక్క లాట్ లో 23 షేర్లు ఉంటాయి. రిటైల్ ఇన్వెస్టర్లు అయితే కనీసం ఒక్క లాట్ కోసం రూ. 14,467 తో సబ్ స్క్రిప్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. షేర్ల కేటాయింపు ప్రక్రియ ఫిబ్రవరి 13న, స్టాక్ మార్కెట్ లిస్టింగ్ ఫిబ్రవరి 17న ఉంటుంది.

హెక్సావేర్ టెక్నాలజీస్ ఐపీఓ

ఈ కంపెనీ ఐపీఓ ద్వారా రూ. 8,750 కోట్లు సేకరించనుంది. ఒక్కో షేరు ప్రైస్ బ్యాండ్ రూ. 674-708 గా ఉంది. ఇది కూడా పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్. ఐపీఓ తర్వాత ప్రమోటర్ల వాటా 95 శాతం నుంచి 74.1 శాతానికి తగ్గుతుంది. 2020 సెప్టెంబర్ లో డీలిస్ట్ అయి, ఐదేళ్ల విరామం తర్వాత ఈ కంపెనీ మళ్లీ స్టాక్ మార్కెట్లోకి ఎంట్రీ ఇస్తోంది. డీలిస్ట్ అయినప్పుడు షేరు ధర రూ. 475 గా ఉంది. ఈ ఐపీఓ గడువు ఫిబ్రవరి 14న ముగుస్తుంది. ఒక్క లాట్ లో 21 షేర్లుంటాయి. రిటైల్ ఇన్వెస్టర్లు అయితే ఒక్క లాట్ కోసం కనీసం రూ. 14,868 తో బిడ్డింగ్ లో పాల్గొనాల్సి ఉంటుంది. షేర్ల కేటాయింపు ప్రక్రియ ఫిబ్రవరి 17న పూర్తవుతుంది. స్టాక్ మార్కెట్లో ఫిబ్రవరి 19న లిస్ట్ అవుతుంది.

ఎస్ఎంఈ ఐపీఓలు

వచ్చేవారం ఐపీఓకు రానున్న ఎస్ఎంఈల జాబితాలో చందన్ హెల్త్ కేర్, పీఎస్ రాజ్ స్టీల్స్, వోలర్ కార్, మ్యాక్స్ ఓల్ట్ ఎనర్జీ, ఎల్ కే మెహ్తా పాలిమర్స్, షన్ముగ హాస్పిటల్ ఉన్నాయి. వీటిలో చందన్ హెల్త్ కేర్ అత్యధికంగా 107 కోట్లు సమీకరించనుంది. ఆ తర్వాత మ్యాక్స్ ఓల్ట్ ఎనర్జీ రూ. 54 కోట్లు సేకరించనుంది.

మళ్లీ పెరిగిన ఫారెక్స్ నిల్వలు

వెల్లడించిన ఆర్బీఐ గణాంకాలు

ముంబై (జనంసాక్షి).. విదేశీ మారక నిల్వలు 1.05 బిలియన్ డాలర్లు పెరిగి 630.61 బిలియన్ డాలర్లకు చేరినట్లుగా ఆర్బీఐ గణాంకాలు తెలిపాయి. జనవరి 31తో ముగిసిన వారంలో ఫారెక్స్ నిల్వలు పెరిగినట్లు గణాంకాలు పేర్కొన్నాయి. అంతకుముందు వారంలో విదేశీ మారక నిల్వలు 5.57 బిలియన్ డాలర్లు పెరిగి 629.56 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. విదేశీ మారకద్రవ్య నిల్వలు వరుసగా రెండోవారం కూడా పెరిగాయి. వాస్తవానికి గత కొద్దిరోజుల కిందట వరుసగా ఫారెక్స్ నిల్వలు భారీగా పడిపోయాయి. రీవాల్యుయేషన్తో పాటు రూపాయి మారకంలో హెచ్చుతగ్గులను తగ్గించేందుకు ఆర్ బీఐ జోక్యపడమే ఈ పతనానికి కారణంగా విశ్లేషకులు భావించారు. గతేడాది సెప్టెంబర్ చివరినాటికి విదేశీ మారక నిల్వలు అత్యధికంగా 704.88 బిలియన్ డాలర్లకు పెరిగాయి. శుక్రవారం రిజర్వ్ బ్యాంక్ విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. జనవరి 31తో ముగిసిన వారంలో విదేశీ మారక నిల్వల్లో ప్రధాన భాగమైన విదేశీ కరెన్సీ ఆస్తులు 207 మిలియన్ డాలర్లు తగ్గి 537.68 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. డాలర్ రూపంలో పేర్కొన్న విదేశీ కరెన్సీ ఆస్తులు యూరో, పౌండ్, యెన్ వంటి యూఎసేయేతర కరెన్సీల్లో హెచ్చుతగ్గులు దీనికి కారణం. సమీక్షస్తున్న వారంలో బంగారం నిల్వల విలువ 1.24 బిలియన్ డాలర్లు పెరిగి 70.89 బిలియన్ డాలర్లకు చేరుకుంది. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ 29 మిలియన్లు పెరిగి 17.89 బిలియన్లకు చేరింది.

చైనాలో బంగారు గని

ప్రావిన్స్ (జనంసాక్షి).. చైనాలోని హునాన్ ప్రావిన్స్లో ఉన్న పింగ్జియాంగ్ కౌంటీలో దాదాపు 78 బిలియన్ యూరోలు విలువైన ఒక ముఖ్యమైన బంగారు గనిని గుర్తించారు. ఈ గనిలో సుమారు 1,000 టన్నుల బంగారం ఉంటుందని అంచనా వేస్తున్నారు. నిజంగా ఇక్కడ అంచనాలకు అనుగుణంగా బంగారం లభిస్తే చైనా బంగారు పరిశ్రమతో ప్రపంచ మైనింగ్ రంగం ఓ మైలు రాయిగా మారుతుంది. చైనాలోని వాంగులో బయటపడిన ఈ బంగారు గని ఆ దేశ ఆర్థిక వృద్ధిని పెంచుతుందని అందరూ భావిస్తున్నారు. హునాన్ ప్రావిన్స్ జియోలాజికల్ బ్యూరో వాంగు బంగారు క్షేత్రంలో 40 కి పైగా గోల్డ్ వెయిన్స్ను గుర్తించింది. ఇవి భూ ఉపరితలం కింద దాదాపు 2,000 మీటర్ల లోతులో ఉన్నాయి. ఈ వెయిన్స్లో ఈ లోతులో దాదాపు 300 మెట్రిక్ టన్నుల బంగారం ఉంటుందని అంచనా. అయితే, 3,000 మీటర్లకు చేరుకునే వరకు తవ్వకాలు జరపడం వల్ల అదనపు ఆశాజనకమైన నిల్వలు బయటపడ్డాయి. అందువల్ల మొత్తం నిల్వలు 1,000 మెట్రిక్ టన్నులను మించి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ స్థాయి నిల్వ భౌగోళిక అన్వేషణలో అసాధారణ సంఘటన అని నిపుణులు పేర్కొన్నారు. కొన్ని నమూనాల్లో మెట్రిక్ టన్ను ధాతువుకు 138 గ్రాముల వరకు బంగారం ఉంటుంది.

కువైట్ వేధింపులు తాళలేకపోతున్నా రక్షించాలని మంత్రికి వేడుకోలు

అమరావతి,ఫిబ్రవరి8(జనంసాక్షి) : ఉపాధి కోసం కువైట్ వెళ్లి పని ప్రదేశంలో తాను పడుతున్న ఇబ్బందులను బాధితురాలు తెలిపింది. బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశం కువైట్కు వెళ్లిన ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది 'నన్ను చాలా ఇబ్బందులు పెడుతున్నారు.. కాపాడండి' అంటూ వీడియోలో వాపోయింది. చాలీచాలని జీతాలతో బతుకుభారంగా మారిన కొందరు సగటు జీవుల కష్టాల కడలి నుంచి గట్టెక్కడానికి ఎడారి దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో మోసపోతున్నారు. ఇబ్బందుల్లో ఉన్నామంటూ బాధితులు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తున్నారు.

తాజాగా కోనసీమ జిల్లాకు చెందిన మహిళ వీడియో అందరినీ కదిలిస్తోంది. బతుకుదెరువునకు కువైట్ వెళ్లిన ఓ మహిళకు అగచాట్లు తప్పలేదు. తనను ఓ గదిలో బంధించి చిత్రహింసలు పెడుతున్నారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. తన ఏజెంట్ తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని తెలిపింది. తనను కువైట్ తీసుకెళ్లిన ఏజెంట్ పెట్టే బాధలు భరించలేక స్వదేశానికి రప్పించేలా ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ , మంత్రి నారా లోకేశ్ చర్యలు తీసుకోవాలని వేడుకుంటూ ఆ మహిళ వీడియో విడుదల చేసింది. కోనసీమ జిల్లా మండపేటకు చెందిన అమ్ములు ఆరు నెలల క్రితం ఓ ఏజెంట్ ద్వారా కువైట్కు వెళ్లింది. అక్కడ ఇళ్లలో పని చేసేందుకు ఓ ఏజెంట్ బాధితురాలని నియమించాడు. అక్కడ ఇళ్లలో పరిమితికి మించి పనులు చెప్పడంతో బాధిత మహిళ ఆ పనులు చేయలేకపోయింది. పనిలో నుంచి తీసేసి రూ.2 లక్షలు కట్టే వరకు వదిలేది లేదని ఆ ఏజెంట్ గదిలో బంధించాడు. తన పరిస్థితిని వివరిస్తూ కాకినాడ జిల్లా ఉప్పాడలోని తన కోడలు దుర్గకు ఆ మహిళ వీడియో పంపించింది. ఈ వీడియో చూసిన వారు బంధుమిత్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత మహిళను స్వదేశానికి తీసుకు వచ్చేలా ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వెళ్తున్న తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ఏజెంట్ల చేతిలో మోసపోతున్నారు. మరికొందరేమో పని ప్రదేశంలో తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఉపాధి పేరుతో ఆయా దేశాలకు తీసుకెళ్లిన తర్వాత పని ఇప్పించకపోవడం, లేదా ఎవరూ చేయలేని అతికష్టమైన పనులను అప్పగిస్తూ బాధితులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో మోసపోతున్న ఘటనలు ఇటీవల కాలంలో ఎక్కువ అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు కువైట్, మస్కట్, సౌదీ వెళ్లి అక్కడ మోసపోయి.. దేశం కాని దేశంలో ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా, ఉపాధికోసం కువైట్కు వెళ్లి.. అక్కడ నరకయాతన అనుభవిస్తోన్న కొంతమంది బాధితులను ఏపీ ప్రభుత్వం క్షేమంగా స్వదేశానికి తీసుకొచ్చింది. అలాగే కోనసీమ జిల్లా మండపేటకు చెందిన అమ్ములు అనే మహిళ కూడా పనిచేసే చోట తాను ఎదుర్కొంటున్న ఇబ్బందులను వీడియో ద్వారా వివరించింది. స్వస్థలానికి సురక్షితంగా తీసుకురావాలని వీడియోలో వేడుకుంది. కాగా, ఇటీవల తెలుగు రాష్ట్రాలకు చెందిన బాధితులు ఎడారిలో తమ కష్టాలను వివరిస్తూ రక్షించాలని వేడుకున్న ఘటనలు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే.

అప్పుడు కూటమి ఏర్పాటు అవసరమేముంది?

1ఢిల్లీ ఫలితాల తీరుపై జమ్మూకశ్మీర్ సిఎం ఓమర్ అబ్దుల్లా 1ఆప్, కాంగ్రెస్ల తీరుపై అసహనం

శ్రీనగర్,ఫిబ్రవరి8 (జనంసాక్షి) : దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన దిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగానే ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్ను దాటి దూసుకుపోతోంది. అధికార ఆమ్ఆద్మ ఓడిపోగా, కాంగ్రెస్ పార్టీ ఖాతా కూడా తెరవలేదు. దీనిపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందిస్తూ ఆప్, కాంగ్రెస్లకు చురకలు అంటించారు. దిల్లీలో బలం ఉన్న ఆప్కు కాంగ్రెస్ సహకరించలేదని, అందువల్లే ఎన్నికల ఫలితాల్లో వెనకబడిపోతున్నారని మండిపడ్డారు. ఇంకా మీలో మీరే కొట్టుకుంటూ ఉండండి అంటూ వారి తీరుపై అసహనం వ్యక్తంచేశారు. దిల్లీ ఎన్నికల విషయంలో 'ఇండియా' కూటమిలో భాగమైన కాంగ్రెస్, ఆమ్ఆద్మీ పార్టీల మధ్య విభేదాలు తలెత్తాయి. దాంతో ఇరుపార్టీలు వేరువేరుగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించాయి. అంతేకాకుండా ఎన్నికల ప్రచారాల సమయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ ఆప్పై పలు ఆరోపణలు చేశారు. లోక్సభ ఎన్నికల తర్వాత ఇండియా కూటమికి ప్రాముఖ్యం తగ్గిపోయిందంటూ ఆప్ సహా కూటమి నేతలు అసహనం వ్యక్తంచేశారు. దీనివల్ల ఆగ్రహానికి గురైన ఒమర్అబ్దుల్లా కలసికట్టుగా లేకపోతే కూటమికి ముగింపు పలకాలంటూ వ్యాఖ్యానించారు. కేంద్రంలోని ఎన్డీయే సర్కారును గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి ఇండియా కూటమిగా ఏర్పడ్డాయి. ఎన్నికల సమయంలో స్థానిక పార్టీలు బలంగా ఉన్న ప్రాంతాల్లో కాంగ్రెస్ పోటీ చేయకుండా వారికే అవకాశం ఇవ్వాలనే ఒప్పందంతో ఈ కూటమి ఏర్పడింది. కాగా ఆప్ అధికారంలో ఉన్న దిల్లీలో తమకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అయితే అప్పటికే జరిగిన లోక్సభ ఎన్నికలు, మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పరాజయాన్ని ఎదుర్కోవడంతో ఆప్ దానికి అంగీకరించలేదు. దీంతో రెండు కూటమి పార్టీలు ఒంటరి పోరుకు సిద్ధమయ్యాయి. ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం పేలవమైన పనితీరుపై ప్రతిపక్ష వర్గాల మధ్య మేధోమథనం తీవ్రమైంది. ఇండియా అలయన్స్లో ముఖ్యమైన భాగస్వామి అయిన నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ నేత, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఢిల్లీ ఫలితాలపై సోషల్ మీడియా వేదికగా పోస్ట్ను పంచుకున్నారు. రామాయణాన్ని షేర్ చేసిన ఒమర్ అబ్దుల్లా, 'మీలో మీరు మరింత పోరాడండి' అని రాశారు. దీని ద్వారా, ఎన్నికల సమయంలో ఇండియా అలయన్స్లో స్పష్టంగా కనిపించిన విభేదాలపై ఆయన వ్యంగ్య వ్యాఖ్య చేశారు. ఇంకా కొట్లాడుకోండి, ఇంకా దారుణ ఫలితాలు చూస్తారంటూ ఒమర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఢిల్లీ ఫలితాలపై స్పందిస్తూ.. రామాయణం వీడియోని షేర్ చేశారు ఒమర్ అబ్దుల్లా..ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రారంభ ట్రెండ్స్లో, భారతీయ జనతా పార్టీ మెజారిటీ సాధిస్తున్నట్లు కనిపిస్తోంది. అదే సమయంలో, ఆమ్ ఆద్మీ పార్టీ బీజేపీ నుంచి గట్టి పోటీని ఎదుర్కొంటోంది. ఢిల్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 36 సీట్లు అవసరం. ఈ నేపథ్యంలో ఢిల్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు కావల్సిన మేజిక్ ఫిగర్ను బీజేపీ దాటేసినట్లు కనిపిస్తుంది.

ఏపీ ప్రభుత్వం మరోనిర్ణయం

మహానాడు రోడ్డు పేరును యథాయథంగా కొనసాగించాలని నిర్ణయం

అమరావతి,ఫిబ్రవరి8(జనంసాక్షి) : మహానాడు రోడ్డు పేరును యథాతథంగా ఉంచాలంటూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో దేవినేని అవినాష్ ప్రోద్బలంతో మహానాడు రోడ్డు పేరును దేవినేని రాజశేఖర్ రెడ్డి పేరుగా మార్చారు. మహానాడు పేరు కొనసాగించాల ంటూ స్థానికుల నుంచి పెద్దఎత్తులో విజ్ఞప్తులు ప్రభుత్వానికి వచ్చాయి. స్థానికుల విజ్ఞప్తితో పాటు రోడ్డు చరిత్రను వివరిస్తూ మున్సిపల్ కమిషనర్కు విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు లేఖ రాశారు. ఈ లేఖపై స్పందించి రికార్డును పరిశీలించి, సమగ్ర నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి మున్సిపల్ కమిషనర్ నివేదించారు. కౌన్సిల్ తీర్మానం వివాదాస్పదంగా ఉండటంతో ఆ తీర్మానాన్ని రద్దు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

మా అమ్మను గృహనిర్బంధం చేశారు

మెహబూబా కూతురు ఇల్తిజా ఆరోపణ

శ్రీనగర్,ఫిబ్రవరి8 (జనంసాక్షి) : తనను, తన తల్లి, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ పిడిపి అధినేత్రి మెహబూబా ముఫ్తీలను శనివారం గృహ నిర్బం ధంలో ఉంచినట్లు పిడిపి నాయకురాలు ఇల్టిజా ముఫ్తీ పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో వీడియోను పోస్టు చేసారు. బుధవారం సైన్యం కాల్పుల్లో మరణించిన ట్రక్ డ్రైవర్ కుటుంబాన్ని పరామర్శించడాని కి పిడిపి అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ సోపోర్కు వెళ్ళాలని అనుకున్నారు. ఆమె మాట్లాడతూ 'నా తల్లిని, నన్ను గృహ నిర్బంధంలో ఉంచారు. సైన్యం వసీం మీర్ను కాల్చి చంపిన సోపోర్ను సందర్శించడా నికి ఆమె వెళ్లాల్సి ఉన్నందున మా గేట్లు మూసివేశారు' అని ఇల్టిజా ముఫ్తీ ఎక్స్ లో ఒక పోస్ట్లో తెలిపారు. మఖాన్ దిన్ కుటుంబాన్ని కలవడానికి నేను కథువాను సందర్శించా లనుకున్నాను. నన్ను బయటకు వెళ్లడానికి కూడా అనుమతించడం లేదు. ఎన్నికల తర్వాత కూడా కాశ్మీర్లో ఏమీ మారల దు. ఇప్పుడు బాధితుల కుటుంబాలను ఓదార్చడం కూడా నేరంగా పరిగణించ బడుతోందని ఆమె పేర్కొన్నారు.

ఆప్ ఓటమి స్వయంకృతాపరాధం

కేజ్రీవాల్అ వినీతే కొంపముంచిందన్న హజారే

ముంబయి,ఫిబ్రవరి8 (జనంసాక్షి) : ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై అన్నా హజారే స్పందించారు. అధికార దాహంతోనే మాజీ ముఖ్యమంత్రి కేజీవ్రాల్ హారే ఓడిపోయారని ధ్వజమెత్తారు. కేజీవ్రాల్పై అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయన్నారు. లిక్కర్ స్కామ్తో కేజీవ్రాల్ అప్రతిష్ఠపాలయ్యారని, అందుకే ఆప్ ను ప్రజలు ఓడించారరని దుయ్యబట్టారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి దూసుకుపోతోంది. ఇప్పటివరకు జరిగిన ఓట్ల లెక్కింపులో బిజెపి మ్యాజిక్ ఫిగర్ 36 దాటింది. ప్రస్తుతం బిజెపి 46స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతుండగా అధికార పార్టీ ఆప్ 24 సీట్లలో ముందంజలో ఉంది. కేజ్రీవాల్తో పాటు సిఎం అతిషి కూడా ఓటమి చెందారు. ఈ క్రమంలో సామాజిక కార్యకర్త అన్నా హజారే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమిపై స్పందించారు. ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తికి మంచి క్యారెక్టర్ ఉండాలని, మంచి ఆలోచనపరులనే ప్రజలు ఎన్నుకుంటారంటూ మాజీ సీఎం అరవింద్ కేజీవ్రాల్ పార్టీ ఓటమిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఎప్పటి నుంచో ఎన్నికల విషయంపై కేజీవ్రాల్ ను హెచ్చరించినా, వాటిని పెడచెవిన పెట్టారని.. దాని ఫలితమే ఇదన్నారు అన్నా హజారే. ఎన్నికల్లో పోటీ చేయడంపై పలుమార్లు హెచ్చరించాను. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థికి మంచి వ్యక్తిత్వంతో పాటు, మంచి ఆలోచనలు ఉండాలని నేను భావిస్తాను. వ్యక్తికి సంబంధించిన క్లీన్ ఇమేజ్ ఉండాలి. లేకపోతే ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఆప్ నేతలు అవినీతి ఆరోపణల్లో చిక్కుకుని జైలుకు వెళ్లారు. ఇలాంటివి ఉండకూడదని చాలా కాలం నుంచి చెబుతున్నాను. ఆప్ నేతలు లిక్కర్ స్కామ్, అనివీతి ఆరోపణలలో చిక్కుకున్నారు. వాటి ఫలితంగా అరవింద్ కేజీవ్రాల్ ఇమేజ్ దెబ్బతింది. అందువల్లే ఆప్ నేతలకు, కేజీవ్రాల్కు ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు వస్తున్నాయని అన్నారు. ప్రజలకు సేవ చేయడం భగవంతుడికి సేవచేయడమేనని, అలాంటి భావన లేకుంటే ఏ పార్టీ కూడా రాణించదని అన్నారు.

ఢిల్లీ ఫలితాలు మోడీపై నమ్మకానికి నిదర్శనం

అమరావతి,ఫిబ్రవరి8 (జనంసాక్షి) : ఢిల్లీ ఫలితాలు ప్రధాని నరేంద్ర మోడీపై ప్రజల విశ్వాసానికి నిదర్శన మని ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తెలిపారు. మోడీ లక్ష్యాల ను అందుకోవడంలో ఢిల్లీ పాత్ర కీలకమని ప్రశంసించారు. డిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ఘన విజయం సాధించడంతో జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి విజయం శుభపరిణామం అని కొనియాడారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారానే అభివృద్ధి సాధ్యమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బిజెపి హామీలను ప్రజలు నమ్మారని, మిత్రపక్ష నాయకులకు అభినందనలు తెలిపారు.

ఇష్టారీతిగా ఇంటర్నల్స్

తనిఖీలతో బ్రేక్ పడేనా..?

సోమవారం నుండి పరిశీలన షురూ

20 వరకు పక్కగా లెక్కలు.. 28 న ఆన్లైన్ నమోదు

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 8 (జనంసాక్షి)

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పదో తరగతి విద్యార్థులకు ప్రతి ఏటా నమోదు చేసే ఇంటర్నల్ మార్కులు యిస్టరీతిగా నమోదు చేస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలోని విద్యార్థులు 10 ఏళ్ల నుంచి ఒకే రీతిగా రికార్డుల నిర్వహిస్తూ ఇంటర్నల్ మార్కులను అప్పనంగా అందుకుంటున్నట్లు తెలుస్తోంది.ఇందులో ప్రైవేట్ విద్యాసంస్థల ఆగడాలు అధికంగా ఉన్నాయని సమాచారం.దీనిని అడ్డుకునేందుకు జిల్లా విద్యాశాఖ నిర్లక్ష్యం చేస్తుంది. నిజాయితీగా రికార్డులను రాసి అభ్యసన చేసిన విద్యార్థులు, ఎలాంటి రికార్డు రాయుని విద్యార్థులు సమాన స్థాయిలో రాణిస్తున్నట్లు పలువురు విద్యార్థులు విమర్శిస్తున్నారు.

తూతూ మంత్రంగా పరిశీలనలు ...

జిల్లాలోని విద్యాలయాల్లో 10 వ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల రికార్డులను పరిశీలించేందుకు ఏర్పాటు చేసిన పరిశీలన బృందాలు ప్రేక్షక పాత్రగా మారాయి పాఠశాలకు వెళ్లడం ముచ్చటించడం అవకాశం దొరికితే అందిన కాడికి డబ్బులు తీసుకోవడం పరిపాటిగా మారింది.పలు పాఠశాల యజమాన్యాలు విందులు,వినోదాలను పరిశీలన బృందాలకు ఆఫర్ చేసేందుకు సిద్ధమవుతున్నట్టుగా విశ్వసనీయ సమాచారం. దీనిని కట్టడి చేయాల్సిన విద్యాశాఖ నిర్లక్ష్య ధోరణి వల్ల చదివినా,చదవని విద్యార్థులు అందరూ ఒకే గాడిన పడుతున్నట్లుగా విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

ముగ్గురితో పరిశీలన బృందం

పదవ తరగతి విద్యార్థులకు కేటాయించే ఇంటర్నల్ మార్కుల తనకి కోసం జిల్లా విద్యాశాఖ ఒక ప్రధానోపాధ్యాయుడితో పాటు ఒక లాంగ్వేజ్ టీచర్, మరో సబ్జెక్టు టీచర్ ను ఇస్తూ ముగ్గురితో తనిఖీ బృందాన్ని ఒక్కో పాఠశాలకు పంపేందుకు ఆదేశాలు వెలుపడ్డాయి. ఈ నెల 10 నుండి బృందాలు జిల్లాలోని ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలో తనిఖీలు నిర్వహించనున్నారు. విద్యార్థులు ఫార్మేటివ్ అసెస్మెంట్ మార్కులతో పాటు రికార్డు రాసిన తీరును తనకి బృందాలు క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ఇంటర్నల్ మార్కులను అధికారికంగా ధ్రువీకరిస్తారు. అనంతరం ఆ మార్కులను రాష్ట్ర పరీక్షల బోర్డు వెబ్సైట్లో ఈనెల 28 వరకు నమోదు చేయనున్నట్లు విద్యాశాఖ అధికారులు వెల్లడించారు.

పదో తరగతి చదువుతున్న విద్యార్థులు

ప్రైవేట్ పాఠశాలల్లో 1452 విద్యార్థులు,ప్రభుత్వ పాఠశాలల్లో 3144,ఆదర్శ పాఠశాలల్లో 590, కేజీబీవీలో 508,గురుకుల విద్యాలయాల్లో- 1074 విద్యార్థులు చదువుతున్నారు.జిల్లాలో 146 ప్రభుత్వ పాఠశాలలు,48 ప్రైవేట్ పాఠశాలలు వున్నాయి.

మూడేళ్లలో సాధించిన ఉత్తీర్ణత శాతం

2021-22 లో 96.34 శాతం కాగా,2022-23 లో 94.37 శాతం, 2023-24 లో 98.27 శాతం అయింది.

రాజన్నను దర్శించుకున్న కరీంనగర్ జిల్లా కలెక్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 8 (జనంసాక్షి)

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని శనివారము కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కుటుంబ సమేతంగా దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.దర్శనానంతరం ఆలయ అర్చకులు నమిలికొండ రాజేశ్వర్ శర్మ నాగిరెడ్డి మండపంలో వేదొక్త ఆశీర్వచనం చేసి స్వామివారి శేష వస్త్రాలు ప్రసాదాలను అందజేశారు.వారి వెంట రాజన్న ఆలయ ప్రోటోకాల్ ఏఈఓ జి.అశోక్, పర్యవేక్షకులు శ్రీకాంత్ చారి,ఆలయ ఇన్స్పెక్టర్ నూగురి నరేందర్,ఆలయ సిబ్బంది ఉన్నారు.

బీసీ కులగణన తప్పుల తడక

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 08 (జనం సాక్షి) :

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కులగణన పూర్తిగా తప్పుల తడక అని మున్నూరు కాపు సంఘం కొండ దేవయ్య పెర్కొన్నారు. శనివారం కరీంనగర్ ప్రెస్భవన్లో విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల కాపులున్నప్పటికి ఇప్పుడు కేవలం 13 లక్షల 60వేలు మాత్రమే ఉన్నట్లుగా చూపించడం సరికాదన్నారు. 2014లో చేసిన సర్వేలో 28లక్షల మున్నూరు కాపులున్నట్లు సర్వేలు వెల్లంచడగా ఇప్పుడు తప్పుడు లెక్కలు చూపిస్తు ప్రభుత్వం తన పబ్బం గడుపుకోవాలని చూస్తుందని ఆయన ఆరోపించారు. చల్లా హరిశంకర్ మాట్లాడుతూ... సమగ్ర సర్వే సరిగ్గా నిర్వహించలేదని, బీసీ కుల గణన పూర్తిగా తప్పని ప్రస్తుత సర్వేలో 15లక్షల మందిని తగ్గించి చూపించారని ఆయన ఆరోపించారు. బీసీలు రాజకీయంగా ఎదుగుతున్నరనే అక్కసుతో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల వివక్ష చూపుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. సర్వే తిరిగి చేయాలని, లేని పక్షంలో ఇందిరా పార్కు వద్ద భారీ ఎత్తున ధర్నా చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్నూరుకాపు కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల రవీందర్, రాష్ట్ర మున్నూరు కాపు యూత్ ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘం నాయకులు ఆవుల శ్రీనివాస్, మ్యాడం శివకాంత్, మహేష్ , శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక మున్నూరుకాపుల తప్పుడు లెక్కలు తిరిగి సర్వే నిర్వహించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తాం
మున్నూరుకాపు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య.

బీసీలకు రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలు నిర్వహించాలి

బీసీ సాధికార సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 8 (జనంసాక్షి)

తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని బీసీ సాధికార సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం వారు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలన్న ఆలోచనతో ఎన్నికల నిర్వహణకు పలు ఏర్పాట్లు చేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను అమలు చేయాలని,బీసీలకు ఇస్తానన్న 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన తదుపరి స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలన్నారు. బీసీలకు పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఆనడం హాస్యాస్పదమని, ఇచ్చిన హామీని నెరవేర్చు కొనుటకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం పొందేలా,ఎలాంటి కోర్టు చిక్కులు రాకుండా చట్టబద్ధ రిజర్వేషన్లు కల్పించుటకై కృషి చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వంను కోరారు. సమగ్ర కుటుంబ కుల సర్వే తప్పుల తడకగా ఉందని, సర్వేను రాష్ట్రంలోని బీసీ సంఘాలు అంగీకరించడం లేదని, గత ప్రభుత్వ సర్వేలో బీసీల జనాభా 51 శాతం ఉందని,నేటి సర్వేలో బీసీ జనాభా 46 శాతం ఉందని,గతంలో కంటే బీసీ జనాభా పెరగాల్సింది ఉండగా,5 శాతం తగ్గడం విడ్డూరంగా ఉందని, ఇప్పటికైన నిపుణుల కమిటీని వేవాలని, అన్ని అంశాలపై చర్చించి ఆ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదుర్కొనుటకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం పక్షాన సమావేశాన్ని నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు.

ప్రాచీన నైమిషారణ్య పరిక్రమణ అద్భుతం

వేదవ్యాస పీఠాధీశులు అనిల్ కుమార్ శాస్త్రి గురూజీ

ఖైరతాబాద్, ఫిబ్రవరి 08 (జనం సాక్షి)

: ప్రపంచంలో మానవ జీవితం ఉత్కృష్ట మైనదని, మోక్ష మార్గానికి నైమిషారణ్య పరిక్రమణ అద్భు తం అని నైమిషారణ్యం వేదవ్యాస పీఠాధీశులు అ నిల్ కుమార్ శాస్త్రి గురూజీ అభిభాషణం చేశారు. దధీచి నైమిషారణ్య పరిక్రమణ మహోత్సవంలో పాల్గొనేందుకు సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించేం దుకు ఆయన శనివారం హైదరాబాద్ వచ్చారు.ఈ సందర్భంగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన వి లేకరుల సమావేశంలో ఆయా వివరాలు వెల్లడిం చారు. మార్చి 1 నుంచి 13 వరకు నైమిషారణ్య పరిక్రమణ జరుగుతుందన్నారు. లక్షలాది భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మోక్ష పుణ్య ప్రాప్తి పొందాలని అనిల్ కుమార్ శాస్త్రి గురూజీ పిలుపునిచ్చారు. స త్య యుగంలో ప్రజా శ్రేయస్సు లోక కళ్యాణం కో సం తన శరీరాన్ని దానం చేసిన దధీచి మహర్షి 88 వేల మంది ఋషులకు, 33 కోట్ల మంది దేవతలకు ప్రదక్షిణ చేశారన్నారు. అదే సంప్రదాయంగా పుణ్య ప్రాప్తి కోసం 84 కోసుల అతి ప్రాచీన పరిక్రమణ కొ నసాగుతున్నదని ఆయన వివరించారు. ఈ పరిక్ర మణ కార్యక్రమంలో ఋషులు, సాధువులు, గురు వులు కూడా భక్తులతో కలసి పాల్గొంటారని, మన సుతో పాటు సంపద ఆరోగ్యం వృద్ధికి దోహదప ప డుతుందన్నారు. భక్తుల నమ్మకం అని అనిల్ కు మార్ శాస్త్రి గురూజీ తెలిపారు. పరిక్రమణ మహో త్సవం ప్రతి రోజు ఉదయం 7 గంటలకు ప్రారంభ మై సాయంత్రం 4 గంటలకు ఆయా ప్రాంతాల్లో ఏ ర్పాటు చేసే వసతి గుడారాలకు చేరుకుంటారని చెప్పారు. భక్తులకు బోలెరో వాహనాలు ఏర్పాటు చేస్తారు. వసతి భోజన సౌకర్యంతో పాటు సాయం త్రం నుంచి కీర్తనలు, భజనలు, ప్రవచనాలు సాం స్కృతిక ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు కన్వీనర్ రంజిత్ కుమార్ దీక్షిత్ తెలిపారు. ఈ స మావేశంలో కర్ణాటక మాణికేశ్వరి మాతాజీ శిష్య లు వీర ధర్మేంద్ర స్వామి, వేదవ్యాస పీఠం అధికార ప్రతినిధి కృష్ణవేణి శఠకోపన్ పాల్గొన్నారు. పరిక్రమ ణ అన్నదానం ఇతరత్రా వ్యయం కోసం దాతలు ముందుకు రావాలని కోరారు. పరిక్రమణలో పాల్గొ నే ఆసక్తిగల భక్తులు వారు ఫోన్ : 9919922869, 9936285629 నెంబర్ లో సమాచారం ఇస్తే తగిన వసతి భోజన ఏర్పాట్లు చేస్తారని వీర ధర్మేంద్ర స్వా మి తెలిపారు.

స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించే లక్ష్యంతో స్వదేశీ మేళా

9న సైకిల్ ర్యాలీని ,10న 5 కె రన్, 11 నుండి 16 వరకు..

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 08 (జనంసాక్షి) :

స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుండి 16 వరకు కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో తలపెట్టిన 'స్వదేశీ మేళా' ప్రారంభం కోసం శనివారం రోజున భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వదేశీ మేళా బాధ్యులు చల్మెడ రాజేశ్వరరావు, ముక్క హరీష్ బాబు లు మాట్లాడుతూ... స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించే లక్ష్యంతో స్వదేశీ మేళ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా 6 రోజుల పాటు జరిగే ఈ స్వదేశీ మేళాలో దాదాపు 2 లక్షల మంది పాల్గొనేలా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రధానంగా దేశీయ ఉత్పత్తులను ప్రదర్శించనున్నారు. 210కి పైగా స్టాల్స్ ను ఏర్పాటు చేయనున్నట్లు, ఉద్యోగాల కల్పన కోసం 120 కంపెనీలు స్వదేశీ మేళాలో స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నాయని తెలిపారు. అలాగే 9వ తేదీన ఉదయం 6 గంటలకు కరీంనగర్లోని పలు ప్రాంతాల మీదుగా సైకిల్ ర్యాలీని,10 తేదీన 5 కె రన్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు తెలిపారు. స్వదేశీ మేళా ను విజయవంతం చేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ మేళా బాధ్యులు మాధవరావు, నిరంజనా చారి , ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, గంప వెంకట్, కళ్లెం వాసుదేవ రెడ్డి , గోపికృష్ణ , పాక సత్యనారాయణ, నాగమల్ల వేణుమాధవ్, పుల్లూరి సంతోష్ , అభిలాష్ , మునీందర్, వేద పండితులు మంగళపల్లి శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆహార శుద్ధి పరిశ్రమకు సహకరిస్తాం

నాబార్డ్ ఏజీఎం సంఘ రవి

30 కోట్లతో పరిశ్రమ 200 మందికి ఉపాధి

జిల్లా వ్యవసాయ సంక్షేమ సంఘం సొసైటీ అధ్యక్షులు సిరికొండ తిరుపతిరావు

రేగొండ, ఫిబ్రవరి 08 (జనం సాక్షి):

జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యవసాయ సంక్షేమ సంఘం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఆహార శుద్ధి పరిశ్రమకు సహకరిస్తామని నాబార్డ్ ఏజీఎం సంఘ రవి అన్నారు.రేగొండ మండల కేంద్రంలో భూపాలపల్లి జిల్లా వ్యవసాయ సంక్షేమ సంఘం రైతు సొసైటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు తిరుపతిరావు అధ్యక్షతన రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాబార్డ్ ఏజీఎం సంఘ రవి హాజరై మాట్లాడారు. రైతుల కోసం సొసైటీ పనిచేయడం బాగుందని,ఆహారశుద్ధి పరిశ్రమ వలన రైతులకు, నిరుద్యోగులకు లాభం జరుగుతుందన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఆహారశుద్ధి పరిశ్రమ కోసం తమవంతుగా సహకారం అందించేందుకు కృషి చేస్తామన్నారు. సొసైటీ అధ్యక్షులు సిరికొండ తిరుపతిరావు ఆహారశుద్ధి పరిశ్రమ ఏర్పాటు కోసం సొసైటీ డైరెక్టర్ల సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. భూపాలపల్లి, ములుగు జిల్లాలోని రైతు సోదరులతో అగ్రిమెంట్ చేయించుకుని ఆహారశుద్ధి పరిశ్రమ ఏర్పాటుకు భూపాలపల్లి జిల్లా వ్యవసాయ సంక్షేమ సంఘం తరఫున ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు ఆయన తెలిపారు. జిల్లాలో పండుతున్న పంటలు, రైతుల అభిప్రాయాలను తెలుసుకునే విధంగా నాబార్డ్ ఎజిఎం తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినదన్నారు.

ఈ ప్రాంత రైతులకు ఉపయోగపడేలా రైతుల తోటి అగ్రిమెంట్ చేపిస్తున్నామని తెలిపారు. 30 కోట్లతో ఆహారశుద్ధి పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు క్రుశిచేస్తున్నామని,దీని ద్వారా స్థానికంగా ఉన్న 200 మంది యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.ఆహార శుద్ధి పరిశ్రమతో వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు అందిస్తామని సొసైటీ అధ్యక్షులు సిరికొండ తిరుపతిరావు అన్నారు. ఈ కార్యక్రమంలో నాభార్డు అధికారులు, సొసైటీ డైరెక్టర్లు ఏనుగు రవీందర్ రెడ్డి, కిరణ్, రాజు, మధు తదితర రైతులు పాల్గొన్నారు.

ట్రాన్స్ జెండర్ల బలవంతపు వసూళ్లు చేస్తే కఠిన చర్యలు

గద్వాల్ రూరల్ ఫిబ్రవరి 8 (జనంసాక్షి)

జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో ట్రాన్స్ జెండర్ల ఆగడాలు మితిమీరి పోయాయని గద్వాల్ సిఐ టంగుటూరి శ్రీను మండిపడ్డారు.శనివారం జిల్లా కేంద్రంలో ట్రాన్స్ జెండర్లతో సమావేశం నిర్వహించి రోడ్లపై బలవంతపు వసూళ్లు,శుభకార్యాల్లో ఇండ్లకు వెళ్లి హల్చల్ చేయడం వంటి పనులు చేయకూడదన్నారు.ఆగడాలు ఆపకుంటే కఠిన చర్యలు ఉంటాయని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.గ్రామ పట్టణ ప్రజలు ట్రాన్స్ జెండర్లతో ఇబ్బందులు ఎదురవుతే పోలీసులకు సమాచారం ఇవ్వవలసిందిగా తెలిపారు.

తొర్రూర్లో ఇంజక్షన్ వికటించి 14 ఏండ్ల బాలుడి మృతి

తెలంగాణ వైద్య మండలి సీరియస్

హైదరాబాద్ (జనంసాక్షి)

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణంలో ఓ బాలుడికి వేసిన ఇంజక్షన్ వికటించిన ఘటనపై తెలంగాణ వైద్య మండలి తీవ్రంగా స్పందించింది. ఇటీవల మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణంలోని బాలాజీ నర్సింగ్ హోమ్లో చికిత్స పొందిన 14 ఏళ్ల బాలుడు ఇంజక్షన్ వేసిన కొద్ది సేపటికే మృతి చెందాడు. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన తెలంగాణ వైద్య మండలి.. సంబంధిత దవాఖాన నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. ఈ విషయమై తెలంగాణ వైద్య మండలి అధికారులు రిజిస్ట్రార్ డాక్టర్ డీలాలయ్య, డాక్టర్ మహేష్ కుమార్ దర్యాప్తు చేపట్టారు. చికిత్స అందించిన డాక్టర్ పీ వికాస్, కన్సల్టెంట్ డాక్టర్ బాల్నే పూర్ణిమ, బాలాజీ నర్సింగ్ హోమ్ మెడికల్ డైరెక్టర్ లకు నోటీసులు జారీ చేశారు. ఈ ముగ్గురూ వారం రోజుల్లోగా వ్యక్తిగతంగా హాజరై లిఖిత పూర్వక వాంగ్మూలం, బాలాజీ నర్సింగ్ హోమ్ అనుమతిపత్రాలు, డాక్టర్ల నమోదిత ధృవపత్రాలు (రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు) సమర్పించాలని ఆదేశించారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలి

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమన్వయం తో పని చేయాలి

రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 8, జనంసాక్షి :

ములుగు మండలం లోని ఇంచేర్ల ఎంఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ అధ్యక్షతన నిర్వహించిన ములుగు, వెంకటాపూర్ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంతరెడ్డి అభివృద్ధి, సంక్షేమంతో పాటు పేదల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందన్నారు నేను మంత్రి అయిన నాటి నుండి ఇప్పటి వరకు ములుగు నియోజక వర్గం లో సుమారు 30 కోట్ల సీడీఎఫ్ నిధులతో దళిత గిరిజన వాడల్లో సిసి రోడ్స్ డ్రైనేజీలు కల్వర్టు లు మంజూరు చెయ్యడం జరిగిందని అదే విధంగా ములుగు నూతన బస్ స్టాండ్ ఏటూరునాగారం లో బస్ డిపో కు నిధులు 80 కోట్ల రూపాయలతో టూరిజం డెవలప్మెంట్ పంచాయితీ రాజ్ శాఖ నుండి బిటి రోడ్లకు సుమారుగా 310 కోట్ల రూపాయలు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని ఇలా అనేక రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అని నాయకులకు కార్యకర్తలకు మధ్యలో విభేదాలుంటే నా ద్రుష్టికి తీసుకురావాలిని సీతక్క అన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల మధ్యలో ఉండాలి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల మధ్యలోకి తీసుకెళ్లాలి మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉండాలి గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కానీ ఎక్కడా మాట్లాడకూడదు పార్టీ కోసం పనిచేసిన వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీట్ చేయడం కోసం అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలి పార్టీ కోసం కష్టపడే వారికే స్థానిక సంస్థలలో టికెట్లు ఇవ్వడం జరుగుతుంది అని

రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. భూమి లేని రైతు కూలీలను అధ్వానంగా చూశారని, రూ. కోట్లు ఉన్న ఆసాములకు మాత్రం రైతు బంధు సాయం ఇచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదల అభ్యున్నతికి దృష్టిలో పెట్టుకుని కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తుండటంతో బీఆర్ఎస్ నేతలకు కడుపు మంటగా ఉన్నట్లుందని మంత్రి వర్యులు సీతక్క అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, టిపిసిసి సభ్యులు మల్లాడి రాంరెడ్డి, గొల్లపల్లి రాజేందర్ గౌడ్, బైరెడ్డి భగవాన్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఈలో మాగెల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్ లిస్టింగ్

ఖైరతాబాద్, ఫిబ్రవరి 08 (జనం సాక్షి)

: మాగెల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ లో తాము లిస్టింగ్ చేసినట్లు మాగెల్లానిక్ క్లౌడ్ లి మిటెడ్ యొక్క గ్లోబల్ ఎండీ, సీఈఓ మేనేజింగ్ డై రెక్టర్ జోసెఫ్ సుధీర్ శనివారం ఒక ప్రకటనలో పే ర్కొన్నారు. ఇది సాంకేతిక రంగంలో అసాధారణ మైన వృద్ధి, ఆధిపత్యాన్ని నొక్కి చెబుతూ కంపెనీ యొక్క అవిశ్రాంత ప్రయత్నాలను వెల్లడించే ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందన్నారు. మాగెల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్ యొక్క వృద్ధి పథంలో ఇది కొత్త అధ్యాయంగా నిలవటంతో పాటుగా సాం కేతిక రంగంలో దాని స్థానాన్ని బలోపేతం చేసే ఒక చోదక శక్తిగా ఉంటుందన్నారు.

ఎన్ఎస్ఈలో జాబి తా చేయడం మాగెల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్ కి ఒక చిర స్మరణీయ సందర్భం అన్నారు. ఆవిష్కరణ, శ్రేష్ఠత పట్ల తమ బృందం యొక్క అచంచలమైన నిబద్ధ తకు ధృవీకరణ అని పేర్కొన్నారు. సాంకేతిక ఆవి ష్కరణలలో మాగెల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్ ముందం జలో ఉందనీ, ఇ-సర్వైలెన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఐటీ-ఆధారిత సేవలు, డ్రోన్ తయారీలో ప్రత్యేకత కలిగి ఉందని వెల్లడించారు.

నిబంధనలు పాటిస్తేనే భవన నిర్మాణ అనుమతులు

హనుమకొండ వరంగల్ ప్రాంతాలలో నిర్మాణాల అనుమతుల కోసం పరిశీలన..

వరంగల్ ఎంజీఎం, ఫిబ్రవరి 8(జనంసాక్షి):

నిబంధనలు పాటిస్తేనే భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేస్తామని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బల్దియా పరిధిలోని హనుమకొండ వరంగల్ ప్రాంతాలలో నిర్మాణాల అనుమతుల మంజూరు కోసం దరఖాస్తులు సమర్పించిన నేపథ్యం లో కమిషనర్ క్షేత్ర స్థాయి లో పర్యటించి పరిశీలించారు.భవన నిర్మాణ అనుమతుల కోసం హన్మకొండ పరిధి లో హంటర్ రోడ్,కాకతీయ యునివర్సిటీ సమీపం లోగల శ్రీ సాయినగర్ కాలనీ,వరంగల్ పరిధి మెట్ల బావి, ఆరేపల్లి ప్రాంతాలలో కమిషనర్ పర్యటించి కొలతలు వేసి పరిశీలించారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ నగరవాసులు భవన నిర్మాణాలు చేపట్టడానికి టిజీ-బిపాస్ ద్వారా అనుమతుల జారీ కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, వారు నమోదు చేసిన వివరాలు సరి పోల్చుకొని వాస్తవ సమాచారం నమోదు జరిగిందో లేదో తెలుసుకొని చట్టం లో పేర్కొన్న నిబంధనల మేరకు నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తే, బడా భవన నిర్మాణాలకు అక్యుపెన్స్ సర్టిఫికెట్ తో పాటు నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేస్తామని కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడెకర్ ఏసీపీ రజిత పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ భస్మాసుర హస్తమే..

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పరాజయానికి కారణం మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్ (జనంసాక్షి)

బిఆర్ఎస్ పార్టీ భస్మాసుర హస్తం ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీని నిండా ముంచిందని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల పై మంత్రి కొండా సురేఖ స్పందించారు. మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవితతో కేజ్రివాల్ లిక్కర్ వ్యాపారం ఆమ్ ఆద్మీ పార్టీని ప్రజలకు దూరం చేసిందని మంత్రి సురేఖ పేర్కొన్నారు. ఫలితంగానే అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ చతికిలపడిందని తెలిపారు. రాష్ట్రాన్ని అగాధంలోకి నెట్టిన బిఆర్ఎస్ పార్టీ, ఆ పార్టీ నాయకులు దేశంలోని మిగతా పార్టీలను భ్రష్టు పట్టిస్తూ బిజెపిని నిలబెడుతున్నారని ప్రజలు అనుమానిస్తున్నారని తెలిపారు. లిక్కర్ స్కాంతో ఆప్ ప్రభుత్వం, కేజ్రివాల్ పై వ్యతిరేకతే ఆప్ పరాజయానికి దారితీసిందన్న ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నా హజారే వ్యాఖ్యల్ని గుర్తు చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ కాంగ్రెస్ పార్టీతో కలిసి నడిస్తే అసెంబ్లీ ఎన్నికల ఫలితం మరోలా వుండేదని మంత్రి సురేఖ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, ఆప్ విడివిడిగా పోటీ చేయడం వల్ల బిజెపి పార్టీకి మేలు జరిగిందని అన్నారు. కేజ్రివాల్ వ్యూహాత్మక తప్పిదాలే బిజెపికి కలిసి వచ్చాయని మంత్రి సురేఖ తేల్చి చెప్పారు. ఈ ఫలితాలన్నింటికి కేజ్రివాల్ స్వయం కృపారాదమే కారణమని పేర్కొన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల పై రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ కెటిఆర్ చేసిన వ్యాఖ్యలు అహంకారపూరితమైనవని మంత్రి సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అహంకారమే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓటమికి, పార్లమెంటు ఎన్నికల్లో సున్నా సీట్లకు పరిమితమవడానికి కారణమైందని స్పష్టం చేశారు. పోరాటానికి ప్రత్యామ్నాయ పదమే కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గెలుపోటములు కాంగ్రెస్ పార్టీకి కొత్త కాదని, అధికార పక్షమైన, ప్రతిపక్షమైన నిత్యం ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాట పంథాను వీడదని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా భయపడే బిఆర్ఎస్ పార్టీ గెలుపోటములు గురించి మాట్లాడటం విడ్డూరంగా వున్నదని అన్నారు. ప్రజల ఆదరణతో కాంగ్రెస్ పార్టీ పునర్వైభవం సాధిస్తుందని మంత్రి సురేఖ ధీమా వ్యక్తం చేశారు.

వరంగల్ జిల్లా రవాణా అధికారి గంధం లక్ష్మీ సస్పెండ్

వరంగల్ ప్రతినిధి: ఫిబ్రవరి 8 (జనంసాక్షి)

వరంగల్ జిల్లా రవాణా అధికారి గంధం లక్ష్మిని విధుల నుండి సస్పెండ్ చేస్తూ అదే కార్యాలయంలో పని చేస్తున్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆర్. శోభన్ కుమార్ కు డిటిఓ వరంగల్ గా పూర్తి ఆదనపు బాధ్యతలు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు జిల్లా రవాణా అధికారి గంధం లక్ష్మిను ఇటీవల జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రభుత్వానికి సరెండర్ చేయగా, ప్రభుత్వం లక్ష్మి ని విధుల నుండి సస్పెండ్ చేస్తూ రాష్ట్ర రవాణా కార్యాలయంలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించింది.

పదవికి తప్ప ప్రజాసేవకు విరమణ లేదు

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 08 (జనంసాక్షి)

ప్రభుత్వ ఉద్యోగులకు వారి పదవికి విరమణ ఉంటుందని వారు చేసే ప్రజాసేవకు మాత్రం విరమణ ఉండదని శేష జీవితం మొత్తం ప్రజాసేవకు అంకితం చేయవచ్చునని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు.గోపాల్పేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా విధులు నిర్వహించిన రమాకాంత్ పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని ప్రధానోపాధ్యాయుడు రమాకాంత్ దంపతులను ఆయన శాలువాలతో సత్కరించారు ప్రశంసించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు పదవి విరమణ పొందిన రమాకాంత్ శేష జీవితం మొత్తం ప్రజాసేవకు అంకితం చేయాలని ఆయన సేవలను తాము ఎల్లవేళలా సద్వినియోగం చేసుకుంటామని అన్నారు.అనంతరం ఆయన పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ప్రముఖ వైద్యులు భూపేష్, మండల నాయకులు సత్య శీలా రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల్లో 'ఆదర్శం'గా నిలవాలి

ఆదర్శ పాఠశాల అడిషనల్ డెట్కరెక్టర్ శ్రీనివాసాచారి

పెబ్బేరు ఫిబ్రవరి 8 (జనం సాక్షి)

పెబ్బేర్ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలను అడిషనల్ డెట్కరెక్టర్ ఆకస్మికంగా శనివారం తనిఖీ చేశారు.కళాశాలలో జరుగుతున్న ప్రాక్టికల్స్ ను పరిశీలించారు.జాతీయ స్థాయిలో క్రికెట్ లో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులను అభినందించారు.విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...ప్రతిరోజు వేకువ ఝూమునే లేచి కఠినమయిన సబెక్ట్ లను సాధన చేయాలని, కోరారు. ఉపాధ్యాయులు ఇచ్చిన ముఖ్యమెట్కన ప్రశ్నలను సాధన చేయాలని సూచించారు. పదో తరగతి,ఇంటర్ లో 100% ఉత్తీర్ణత సాధించాలన్నారు.ప్రిన్సిపాల్ స్టాఫ్ పిల్లల అభివృద్ధికి బాటలు వేయాలని..మోడల్ స్కూల్ ఎన్ రోల్ మెంట్ ను పెంచడానికి కృషి చేయాలని సూచించారు..ఇంగ్లీష్ ల్యాబ్ ను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి డెట్కరెక్టర్ దుర్గాప్రసాద్ ,ఎ.ఎ.ఎమ్ ఓ రవికుమార్ ,యం.ఈ.ఓ జయరాములు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ టి.నరేశ్ కుమార్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఈ నెల 13 వరకు కేంద్రాలలో పత్తి కొనుగోలు

సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 8 (జనం సాక్షి)

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మార్కెట్ కమిటీ పరిధిలోని అన్ని పత్తి కొనుగోలు కేంద్రాలలో ఈనెల 13 వరకు పత్తిని కొనుగోలు చేస్తారని రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి సూచించారు. శనివారం మండలంలోని బుదేరా చౌరస్తాలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో పత్తి కొనుగోలు కేంద్రాలు ముసినప్పటికీ రాయికోడు మార్కెట్ పరిధిలోని పత్తి మిల్లులు మాత్రం ఈనెల 13 వరకు పత్తి కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశం రైతులు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ సూచించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా బుధవారం వరకు పత్తి కొనుగోలు కేంద్రాలకు పత్తి అమ్ముకునే అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహేష్ ఉన్నారు.

మార్క్ ఫేడ్ ద్వారానే మిర్చి కొనుగోళ్ళు చేపట్టాలి

మిర్చి ధర తగ్గడానికి సిండికేటే కారణం

ప్రభుత్వం మిర్చి రైతును ఆదుకోవాలి

నడికూడ, ఫిబ్రవరి 8 (జనం సాక్షి):

ఆరుగాలం శ్రమించి, లక్షల్లో పెట్టుబడి పెట్టి మిర్చి పండిస్తున్న రైతులను వ్యాపారులు, దళారులు, అధికారులు కుమ్మక్కై సిండికేట్ గా మారి మిర్చి రైతులను దోచుకుంటున్నారని తెలంగాణ రైతు రక్షణ సమితి(టి ఆర్ ఆర్ ఎస్) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కిషన్ రావు అన్నారు. శనివారం రోజున ఆయన టి ఆర్ ఆర్ ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ తో కలిసి నడికూడ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మిర్చి పంటను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. అనంతరం కిషన్ రావు మాట్లాడుతూ రాష్ట్ర సర్కారు మార్క్ ఫేడ్ ను వెంటనే రంగంలోకి దించి మిర్చి పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మిర్చి ధరలు తగ్గడానికి అంతర్జాతీయ మార్కెట్లో ధర తగ్గడం కారణం కానే కాదని స్పష్టం చేశారు. మార్కెట్లో దళారులు సిండికేట్ గా మారి మిర్చి రైతులకు నష్టం చేకూరుస్తున్నారని ఆరోపించారు. కోల్డ్ స్టోరేజీల్లో సైతం రైతులకు అవకాశం ఇవ్వడం లేదని, అక్కడ కమిషన్ ఏజెంట్లతో కుమ్మక్కై రైతులు తమ పంటను నిలువ చేసుకునేందుకు అవకాశం లేకుండా చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న ధరను చూసి రైతులు ఆవేదనతో ఉన్నారని తెలిపారు. తమకు ఆత్మహత్యే శరణం అనే రీతిలో పరిస్థితులు ఏర్పడ్డాయని విచారం వ్యక్తం చేశారు. ఒక ఎకరానికి 35 నుండి 40 క్వింటాళ్లు సాధారణ దిగుబడి వచ్చేదని, ఇప్పుడు 15 నుంచి 25 క్వింటాళ్లు మాత్రమే వస్తుందని తెలిపారు. ఒక ఎకరానికి సుమారు రెండు లక్షల రూపాయల పెట్టుబడిని రైతులు మిరప పంటపై దార పోశారని, ప్రస్తుతం మార్కెట్లో ధర చూస్తే రైతులకు కంటిమీద కునుకు రావడం లేదన్నా రు. తమది రైతు సర్కార్ అని చెప్పుకునే ప్రభు త్వం మిర్చి రైతుల విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని అభ్యర్థించారు. సిండికేట్ వ్యవ స్థకు అడ్డుకట్ట వేసి మిర్చి రైతులను ఆదుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో, మండల ప్రధాన కార్యదర్శి టింకురాల రాజు, మోకిడి రాజయ్య, సురావు శంకర్రావు, మోకిడి రాజ్ కుమార్, టింకురాల దేవా రావు, నాగుర్ల రాజీ వ్, కర్ణాకర్ ,బొంపల్లి శంకర్రావు, రైతులు పాల్గొన్నారు.

పర్యాటక రంగ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి:ఫిబ్రవరి 8(జనంసాక్షి)

జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద చైర్ పర్సన్ జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ లతో కలిసి జిల్లా పర్యాటక ప్రమోషన్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను పర్యాటక రంగం అభివృద్ధి చెందడానికి అనేక అవకాశాలు కలవని, ఆ దిశగా పర్యాటక ప్రదేశాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం వలన పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. జిల్లాలోని మొగిలిచర్ల గ్రామంలో ఏకవీర దేవాలయాన్ని ప్రణాళిక బద్ధంగా పునరుద్ధరణ చేసి యునెస్కో లో గుర్తింపు పొందే స్థాయికి తీసుకోరావాలన్నారు. దీనికిగాను రెవెన్యూ, పురావస్తు శాఖ, కూడా అధికారులు, చరిత్రకారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏకవీర దేవాలయం పునరుద్ధరణకు చెప్పట్టాల్సిన పనులు, కావలసిన నిధులపై సవివరమైన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.దేవాలయ ప్రాంతాన్ని రెవిన్యూ శాఖ హద్దులను ఏర్పాటు చేసినందున చెట్లతో గ్రీన్ ప్రహరీని ఏర్పాటు చేయాలని, ఆ ప్రాంతాన్ని చదును చేసి, పురాతన బావిని పరిశుభ్రం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఏకవీర దేవాలయం సమీపంలో ఉన్న ప్రాశస్త్యం గల వివిధ రకాల 55 శిల్పాలను దేవాలయ ప్రాంగణంలోకి తరలించి శిల్పాల పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో గల 20 ప్రాంతాలలో ఐదు ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా మరింత అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వానికి నిధుల మంజూరి కొరకు ప్రతిపాదనలు పంపాలన్నారు. పాకాలలో బోటింగ్, బట్టర్ ఫ్లయ్ పార్క్, కాటేజ్ లు ఏర్పాటు చేసి ఇప్పటికే ఎకో టూరిజం గా అభివృద్ధి చేయడం జరిగిందని, వివిధ రకాల పక్షులతో ప్రత్యేకంగా పక్షుల పార్క్, పురావస్తు శాఖ మ్యూజియం కూడా ఏర్పాటు చేసి మరింత బలోపేతానికి చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం పర్యాటక రంగం ప్రోత్సహిస్తున్న హోమ్ స్టేలో భాగంగా పాకాల సమీపంలో కోయ తెగ ఉన్న గ్రామాన్ని గుర్తించాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో శిల్పారామం ఏర్పాటు 3 నుండి 5 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల్లో సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండాప్రతి పర్యాటక ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం కార్యాచరణ రూపొందించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలలు, కళాశాలలో ఏర్పాటుచేసిన సుమారు 500 యువ టూరిజమ్ క్లబ్ లకు పర్యాటక రంగ అభివృద్ధి దిశగా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఇంటాక్ట్ కో కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారావు, రెవెన్యూ, పురావస్తు, దేవాదాయ, అటవీ, గిరిజన సంక్షేమ , జి డబ్ల్యూ ఎం సి, శాఖల అధికారులు, చరిత్రకారులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల ఆరోగ్యానికి భరోసా సీఎం రిలీఫ్ ఫండ్

-ఎమ్మెల్యే కేపీ వివేకానంద

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 8 (జనం సాక్షి)

ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు భరోసగా ఉంటుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జగద్గిరిగుట్ట డివిజన్ దేవమ్మబస్తీకి చెందిన వై రమేష్, సూరారం కాలనీ డివిజన్ కు చెందిన సునంద ల కు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల ఆసుపత్రి ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, జగద్గిరిగుట్ట డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు రుద్రా అశోక్, పోలే శ్రీకాంత్, ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బల్క్ సప్లైలో మైహోం ఇండస్ట్రీస్ ముందడుగు

అందుబాటులోకి భారీ ట్రక్కులు, ట్రైలర్స్

ఖైరతాబాద్, ఫిబ్రవరి 08 (జనం సాక్షి)

: బల్క్ సప్లైలో మై హోం ఇండస్ట్రీస్ మరో ముందడుగు వేసింది. ఇందుకు ఉపయోగపడే భారీ ట్రక్కులు, ట్రైలర్స్ ను అందుబాటులోకి తెచ్చింది. సూర్యా పేట జిల్లా మేళ్లచెరువు శ్రీనగర్ లోని కంపెనీ కొత్త ప్లాంట్ లో వీటిని ప్రారంభించినట్లు సంస్థ మార్కె టింగ్ సీనియర్ ప్రెసిడెంట్ కె.విజయ్ వర్ధన్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వాహనాలను ఫ్లా గ్ ఆఫ్ చేశారు. 30 ఎం.టి కెపాసిటీ కలిగిన వంద 14 వీల్స్ ట్రక్కులు, బల్క్ 35 ఎం.టి సామర్థ్యము న్న వంద 16 వీల్స్ ట్రక్కులు అందులో ఉన్నాయ న్నారు. అలాగే బల్క్ 41 ఎం.టి కెపాసిటీ కలిగిన 50 ట్రైలర్స్ ను కూడా ప్రారంభించినట్లు తెలిపా రు.మై హోం ఇండస్ట్రీస్ అందించే సేవలను మరిం త మెరుగుపర్చేందుకు మార్కెట్ లో ఈ సంస్థ స్థా నం బలోపేతం మయ్యేందుకు ఇవి ఉపయోగప డనున్నాయన్నారు.

వినియోగదారులకు వేగంగా, సమయానుకూలంగా సప్లై చేయడంలో కీలకంగా మారనున్నాయని పేర్కొన్నారు. మన దేశంలో లా జిస్టిక్ విభాగం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో మౌలిక సదుపాయల కల్పనలో మై హోంఇండస్ట్రీస్ తీసుకున్న ఈ చొరవ కీలకంగా మారనుందన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
9 ఫిబ్రవరి 2025

ఇథనాల్ పరిశ్రమ యమపాశమే..

రద్దు చేయకపోతే ధర్నాలు తీవ్రతరం చేస్తాం

- ఎన్నికలప్పుడే మేం గుర్తొస్తామా అంటూ ఫైర్
- 17వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్ష

రాజోలి, ఫిబ్రవరి 08 (జనంసాక్షి) : తమ గ్రామాలకు యమపాశంగా మారుతున్నదన్న కారణంతో ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ధన్వాడ, చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు చేస్తున్న రిలే నిరాహార దీక్ష శనివారం నాటికీ 17వరోజుకు చేరుకుంది. కంపెనీ నుంచి వచ్చే కాలుష్యం, వ్యర్థాలతో క్యాన్సర్‌తోపాటు శ్వాసకోశ సంబంధిత రోగాలు వచ్చే అవకాశం ఉందని, పచ్చని భూములు బీళ్లుగా మారడంతోపాటు సమీపంలోని తుంగభద్ర జలాలు కలుషిత మయ్యే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు. ఫ్యాక్టరీ ఏర్పాటుకు ముందే ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని, కానీ ఏకపక్ష నిర్ణయాలతో నిర్మిస్తున్నారని ఆరోపించారు. 'ఎన్నికలప్పుడే మేం గుర్తొస్తామా..నాలుగు నెలల నుంచి ఆందోళన చేస్తున్నా పట్టించుకున్న నాథుడే లేడు' అని మండిపడ్డారు. ప్రభుత్వం ఇప్పటికైనా పరిసర గ్రామాల ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని ఫ్యాక్టరీ నిర్మాణ అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రిలే నిరాహార దీక్షలో వివిధ గ్రామాలకు చెందిన రైతులతో పాటు మహిళలు మార్తమ్మ, మాణిక్యమ్మ, సువార్తమ్మ, కరుణమ్మ, సువర్తమ్మ, జయమ్మ, చిట్టెమ్మ, రవి శాస్త్రి, నారాయణ, సత్యారెడ్డి, మార్కు, సుధాకర్ రెడ్డి, వెంకటేష్, కార్తీక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మోడీపై విశ్వాసం మరోమారు రుజువైంది

- ఢిల్లీ ఫలితాలపై పవన్ కళ్యాణ్ వ్యాఖ్య

అమరావతి, ఫిబ్రవరి8 (జనంసాక్షి) : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయాన్ని అందుకోవడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ఢిల్లీలో బీజేపీ విజయంపై స్పందించిన జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై విశ్వాసం మరోమారు రుజువైందన్నారు.. 2047 నాటికి మన దేశం అభివృద్ధి చెందిన దేశంగా నిలిచేలా నరేంద్ర మోడీ చిత్తశుద్ధితో పరిపాలన సాగిస్తున్నారు. సంక్షేమాన్ని విస్మరించని అభివృద్ధి కార్యక్రమాలతో దేశ ఆర్థిక వ్యవస్థకు జవసత్వాలు ఇస్తున్నారు. నరేంద్ర మోడీ నిర్దేశిరచిన లక్ష్యాన్ని అందుకోవడంలో దేశ రాజధాని ఢిల్లీ పాత్ర అత్యంత కీలకంగా పేర్కొన్నారు.ఈ తరుణంలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కూటమి ఘన విజయం సాధించడం స్వాగతించదగ్గ పరిణామం అన్నారు పవన్ కల్యాణ్.. డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా దేశ రాజధానిలో సమ్మిళిత అభివృద్ధి, సంక్షేమం క్షేత్ర స్థాయికి చేరతాయి. ఢిల్లీ అభివృద్ధికి, దేశ రాజధానిలోని ప్రజల శ్రేయస్సు, సంక్షేమం కోసం వికసిత సంకల్ప్ పత్రం ద్వారా బీజేపీ ఇచ్చిన హామీలు ప్రజల మెప్పు పొందాయి. నరేంద్ర మోడీపై ఢిల్లీ ప్రజలు ఉంచిన విశ్వాసానికి ప్రతీక అక్కడి ఘన విజయం. ఆర్థిక అవకతవకలకు ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాల అమలు, పరిపాలన సాగుతాయని అక్కడి ప్రజలు విశ్వసించారు. కేంద్ర హోం శాఖామాత్యులు అమిత్ షా.. దేశ రాజధాని ప్రజల ఆకాంక్షలు అర్థం చేసుకొన్నారు. ఆయన రాజకీయ అనుభవం, చాతుర్యం సత్ఫలితాలను ఇచ్చాయి. కేంద్ర ఆరోగ్య శాఖామాత్యులు, బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా.. కూటమిని ముందుకు తీసుకువెళ్లడంలో సఫలీకృతులయ్యారని పేర్కొన్నారు.. ఇక, ఢిల్లీ శాసన సభ ఎన్నికల్లో విజయానికి మూల కారకులైన ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా, జేపీ నడ్డా, బీజేపీ, దాని మిత్ర పక్ష నాయకులకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ.. జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఓ ప్రకటన విడుదల చేశారు..

కెకె సర్వే అట్టర్‌ఫ్లాప్

ఢిల్లీ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి8 (జనంసాక్షి) : తెలుగు రాష్ట్రాల్లో పొలిటికల్ సర్వేల్లో అనూహ్యంగా దూసుకొచ్చిన కేకే సర్వే మరోమారు విఫలం అయ్యింది. ఓటరు నాడి పట్టుకోవడంలో తడబడింది. ఏపీ ఎన్నికల ఫలితాల తర్వాత అతను ఓ ట్రెండ్.. ఎవరూ ఊహించని విధంగా అతను చెప్పినట్లే వైసీపీ సీట్లు రావటం అనేది సంచలనంగా మారింది. ఆ తర్వాత నుంచి కేకే సర్వేపై అంచనాలు భారీగా పెరిగాయి. హర్యానా ఫలితాలు భిన్నంగా వచ్చినా.. మహారాష్ట్రలో మాత్రం అతని ఎగ్జిట్ పోల్ సర్వే నిజం అయ్యింది. ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కేకే ఎగ్జిట్ పోల్ కు భిన్నంగా వచ్చాయి. రివర్స్ అయ్యాయి. ఎగ్జిట్ పోల్ లో ఆప్ పార్టీ 44 సీట్లు.. బీజేపీ 26 సీట్లలో విజయం సాధిస్తుందని చెప్పగా.. ఫలితాలు మాత్రం వేరుగా వచ్చాయి. బీజేపీ 48 స్థానాల్లో, ఆప్ 22 సీట్లలో గెలుపొందింది. కేకే ఎగ్జిట్ పోల్ సర్వేకు క్వయిట్ ఆపోజిట్ లో ఎన్నికల ఫలితాలు రావటం విశేషం.ఏడాది కాలంలో కేకే సర్వే ఫలితాలు రెండు రాష్ట్రాల్లో ఆయన చెప్పినట్లు జరిగితే.. మరో రెండు రాష్ట్రాల్లో మాత్రం రివర్స్ అయ్యాయి. ఏపీ, మహారాష్ట్ర ఫలితాలు కేకే సర్వే నిజం అయితే.. హర్యానా, ఢిల్లీలో మాత్రం తప్పయ్యాయి. మొత్తానికి ఢిల్లీ ఫలితాలు మాత్రం కేకే సర్వేకు వ్యతిరేకంగా రావటం చర్చనీయాంశం అయ్యింది. కేకే సర్వే 50 శాతం మాత్రమే నిజం.. బొమ్మా బొరుసా అన్నట్లు ఉంటుందని కొందరు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

శంషాబాద్‌లో నాలుగు విమానాల అత్యవసర ల్యాండింగ్

హైదరాబాద్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌లో నాలుగు అంతర్జాతీయ విమానాలు ల్యాండింగ్ అయ్యాయి. వాతావరణం అనుకూలించకపోవడంతో వాటిని ఇక్కడే ల్యాండ్ చేశారు. చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో వాతావరణం అనుకూలించకపోవడం కారణంగా అక్కడికి వెళ్లే విమానాలను శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు దారి మళ్లించారు. ఈ క్రమంలో.. సింగపూర్- చెన్నై, చెన్నై-సింగపూర్, లండన్- చెన్నై, ముంబయి-చెన్నై విమానాలను శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో ల్యాండింగ్ చేశారు. ఉదయం 7 గంటల నుండి చెన్నైలో దట్టమైన పొగమంచు కురుస్తోంది. ఈ క్రమంలో చాలా విమానాలను ఇతర ఎయిర్ పోర్టుకు దారి మళ్లించారు అధికారులు. ఈ క్రమంలో వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం చెన్నై విమానాశ్రయంలో ఖతార్ ఎయిర్‌వేస్ కార్గో విమానం ల్యాండింగ్ ప్రయత్నం విఫలం కావడంతో బెంగళూరు ఎయిర్ పోర్టుకు మళ్లించారు. మరోవైపు.. పొగమంచు కారణంగా దృశ్యమానత తక్కువగా ఉందని, రన్‌వేను చూడటం కష్టమవుతుందని చెన్నై విమానాశ్రయ అధికారులు తెలిపారు. భద్రతా కారణాల దృష్ట్యా విమానాలను దారి మళ్లించామని చెబుతున్నారు. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి అధికారులు విచారం వ్యక్తం చేశారు.

రవాణాశాఖ కార్యాలయ ప్రక్షాళనపై ప్రభుత్వం దృష్టి

- వరంగల్ డీటీఓ లక్ష్మిపై బదిలీ వేటు

హైదరాబాద్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : వరంగల్ రవాణా శాఖ కార్యాలయ ప్రక్షాళనపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. డీటీసీ శ్రీనివాస్ ఇళ్లల్లో ఏసీబీ దాడులు, అరెస్టు తర్వాత మరో అధికారిపై చర్యలు తీసుకుంది. తాజాగా వరంగల్ డీటీఓ లక్ష్మిపై బదిలీ వేటు వేసింది. హైదరాబాద్‌లోని కమిషనర్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశించింది. ఎంవీఐ శోభన్ బాబును వరంగల్ ఇంఛార్జ్ డీటీఓగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి వరంగల్ జిల్లా రవాణా శాఖ ఉప కమిషనర్ (డీటీసీ) పుప్పాల శ్రీనివాస్ ఇళ్లల్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించి ఆదాయానికి మించి ఆస్తులున్నాయని గుర్తించి అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

కేజ్రీవాల్‌కు యమునా శాపం

- భాజపా ఎంపీ మనోజ్ తివారీ విమర్శలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి8 (జనంసాక్షి) : దేశ రాజధాని దిల్లీలో జరిగిన ఎన్నికల ఫలితాల్లో భాజపా తిరుగులేని ఆధిక్యం సాధించింది. ఆధిక్యాల్లో మ్యాజిక్ ఫిగర్ దాటి జోరు ప్రదర్శించింది. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ , మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియా పరాజయం పాలయ్యారు. వెనుకంజలో ఉన్న ఆప్‌పై కాషాయ పార్టీ విమర్శలు గుప్పిస్తోంది. యమునా నది శాపం తగలడం వల్లే వారు ఓడిపోయారంటూ వ్యాఖ్యానించింది. కేజ్రీవాల్ ప్రజలకు తీరని ద్రోహం చేశారు. మంచి నీటికి బదులుగా మద్యం పంపిణీ చేశారు. యమునా నది శాపం వారికి తగిలింది. కాంట్రాక్టు కార్మికులు, ఉపాధ్యాయులు జీవితాలను అతలాకుతలం చేశారు. బస్సు డ్రైవర్లను తొలగించి.. వారి పెన్షన్‌ను నిలిపివేశారు. ఆయుష్మాన్ భారత్ ప్రయోజనాలను ప్రజలకు అందనివ్వకుండా అడ్డుపడ్డారు. భాజపా ప్రభుత్వం ఏర్పాటుచేశాక.. తొలి కేబినెట్ సమావేశంలో ఆరోగ్య పథకాల అమలుపై దృష్టిసారిస్తుంది' అని భాజపా ఎంపీ మనోజ్ తివారీ పేర్కొన్నారు. 'మా పార్టీ యమునా నదిని పరిశుభ్రంగా మారుస్తుంది. ప్రజలు ఎప్పుడు కావాలంటే అప్పుడు నదీ తీరాలకు వెళ్లేలా సౌకర్యాలు కల్పిస్తుంది. నీటిలో మునిగేలా శభ్రపరుస్తాం. దిల్లీ సీఎం అభ్యర్థి అంశంపై భాజపా అతిత్వరలో నిర్ణయం తీసుకుంటుంది. 20 ఏళ్ల పాటు ప్రభుత్వాన్ని నడిపించే సామర్థ్యం ఉన్న వ్యక్తినే నియమించే అవకాశం ఉంటుంది. ఇక కేజ్రీవాల్ పంజాబ్‌కు పారిపోక తప్పదు' అని ఎద్దేవా చేశారు. న్యూదిల్లీ అసెంబ్లీ స్థానంలో భాజపా అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ చేతిలో ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ పరాజయం పాలయ్యారు. జంగ్‌పురలో మనీశ్ సిసోదియా ఓడిపోయారు. ఈ స్థానంలో భాజపా అభ్యర్థి తర్వీందర్‌సింగ్ గెలిచారు. మరోవైపు, కాషాయ పార్టీ అభ్యర్థి రమేశ్ బిధూరిపై స్వల్ప తేడాతో సీఎం ఆతిశీ విజయం సాధించింది. ముందునుంచి

ఆమ్ ఆద్మీ.. అమీర్ బన్‌గయే

- కేజ్రీవాల్ తీరుతో జనంలో గుస్సా
- అందుకే ఆప్ ఘోరంగా ఓటమిపాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : అరవింద్ కేజ్రీవాల్.. దేశ రాజకీయాల్లో ఈ పేరు ఒక సంచలనంగా దూసుకుని వచ్చారు. అవినీతికి వ్యతిరేకంగా జన్‌లోక్‌పాల్ వ్యవస్థను తీసుకురావాలని గాంధేయవాది అన్నా హజారే చేసిన దీక్షతో ఒక్కసారిగా క్రేజ్ సంపాదించారు. మధ్యతరగతికి ప్రతిబింబంగా అందరి దృష్టిని ఆకర్షించిన ఆయన.. అన్నా హజారే ఉద్యమంతో ఎదిగి ఆ తర్వాత ఆప్‌ను నెలకొల్పి ఢిల్లీ గద్దెనెక్కారు. కామన్ మ్యాన్ ప్రోత్సాహంతో సింహాసనాన్ని అధిష్టించిన కేజ్రీవాల్.. ఇప్పుడు వాళ్లు కొట్టిన దెబ్బకు తల్లడిల్లుతున్నారు. తాజా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఈ మాజీ సీఎం దారుణ ఓటమిని మూటగట్టుకున్నారు. ఢిల్లీలో మధ్యతరగతి ప్రజలు ఎక్కువ. దేశం నలుమూలల నుంచి వచ్చిన మిడిల్ క్లాస్ జనాల్లో చైతన్యం కూడా ఎక్కువే. అందుకే మార్పుకు శ్రీకారం చుడతారు, తమ జీవితాలు మారుస్తారనే నమ్మకంతో కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్‌కు మద్దతుగా నిలిచారు. కానీ ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో ఆప్ జాతీయ కన్వీనర్ పూర్తిగా విఫలమయ్యారు. అవినీతిని నిర్మూలిస్తారని అనుకుంటే అదే ఆరోపణలతో పరువు పోగొట్టు కున్నారు. లిక్కర్ స్కామ్‌తో ఏకంగా జైలుకు వెళ్లొచ్చారు. కేజ్రీవాల్‌తో పాటు ఆప్ ముఖ్య నేతలు మనీష్ సిసోడియా, సత్యేంద్ర జైన్ కూడా కటకటాల పాలయ్యారు. దీనికి తోడు ఢిల్లీ సీఎం అధికార నివాసానికి సుమారుగా రూ.33 కోట్ల ప్రజాధనంతో మరమ్మతులు చేపట్టినట్లు కాగ్ నివేదికలో తేలింది. ఇవన్నీ చూసిన ప్రజలు తట్టుకోలేకపోయారు. మార్పు తీసుకొస్తారని భావిస్తే ఢిల్లీని మరింత అగాధంలోకి కేజ్రీవాల్ నెట్టేశారనే భావన ప్రజల్లో పెరిగిపోయింది. అవినీతిని అంతమొందిస్తాడని భావిస్తే అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోవడం, జైలు పాలవడం, గెలుపు కోసం సాధ్యం కాని అడ్డగోలు హామీలు ఇవ్వడం, విశ్వసనీయత కోల్పోవడం, లెఫ్టినెంట్ గవర్నర్‌తో వరుస వివాదాలు, యమునా నది ప్రక్షాళన చేయకపోవడం, వాతావరణ కాలుష్యం పెరగడం లాంటివన్నీ కేజ్రీవాల్ మీద ప్రజల్లో వ్యతిరేకత పెరిగేలా చేశాయి. దీంతో ఇన్నాళ్లూ ఆప్‌కు సపోర్ట్‌గా ఉన్న మధ్యతరగతి ప్రజలు ఒక్కసారిగా రివర్స్ అయ్యారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి మద్దతు తెలిపారు. అందుకే ఆ పార్టీ 27 ఏళ్ల తర్వాత ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోంది. కేజ్రీవాల్‌తో సహా జైలుకు వెళ్లొచ్చిన ఆప్ నేతలను మధ్యతరగతి ప్రజలు ఓడించారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఢిల్లీ జనాభాలో 40 శాతం ఉన్న మిడిల్ క్లాస్ ప్రజలు కొట్టిన దెబ్బ నుంచి కేజ్రీవాల్ కోలుకోవడం అసాధ్యమనే కామెంట్స్ వస్తున్నాయి.

కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేశ్ వర్మ

- 4,089 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానంలో పర్వేశ్ వర్మ 4,089 ఓట్ల భారీ ఆధిక్యంతో ఆప్ అధినేత, మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించారు. కాగా.. గెలుపు అనంతరం ఆయన ఓ ట్వీట్ చేశారు. హిందీలో 'జైశ్రీరామ్' అని రాసుకొచ్చారు. ప్రస్తుతంపర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ పేరు దేశ వ్యాప్తంగా సంచలనం కావడంతో ఆయన ట్వీట్ కూడా వైరల్ అవుతోంది. ఇదిలా ఉండగా.. పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మను ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి పోటీదారుగా చెబుతున్నారు. ప్రవేశ్ వర్మ 1977 నవంబర్ 7న ఢిల్లీలో జన్మించారు. ఆయన భారతీయ జనతా పార్టీ (బిజెపి) సీనియర్ నాయకుడు, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి దివంగత సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు. అతని తల్లి పేరు రాంప్యారి వర్మ. ప్రవేశ్ వర్మ స్వాతి సింగ్‌ను వివాహం చేసుకున్నారు. ప్రవేశ్ వర్మ తన ప్రాథమిక విద్యను ఢిల్లీ పబ్లిక్ స్కూలులో పూర్తి చేశారు. దీని తరువాత అతను కిరోరి మాల్ కళాశాల నుంచి గ్రాడ్యుయేషన్ డిగ్రీని పొందారు. అంతర్జాతీయ వ్యాపారంలో ఎంబీఏ పూర్తి చేశారు.

ఢిల్లీ అభివృద్ధి కోసం బీజేపీకి పట్టంకట్టిన ప్రజలు

- కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

అమరావతి, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : ఢిల్లీ అభివృద్ధి కోసం ప్రజలు ప్రధాని మోదీకి పట్టంకట్టారని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. సంక్షేమం, తాయిలాలతో ప్రజలను మభ్యపెట్టాలని కేజ్రీవాల్ చూశారని విమర్శించారు. ప్రజల్లో స్పష్టమైన మార్పు తాము ప్రచారం చేసినప్పుడే కనిపించిందని అన్నారు. ఢిల్లీలో వెహికల్ పొల్యూషన్‌తో పాటు పొలిటికల్ పొల్యూషన్ ఉందని అన్నారు. బీజేపీ గెలుపుతో పొలిటికల్, వెహికల్ పొల్యూషన్ పోతాయని చెప్పారు. సీఎం చంద్రబాబు, తాను ఢిల్లీ ఎన్నికల్లో ప్రచారం చేసిన చోట బీజేపీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిచారని గుర్తుచేశారు. ఎన్నికల్లో ఓడిపోయిన వారు ఏం మాట్లాడాలనేది ముందుగానే నిర్ణయించుకుంటారని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్‌ను కోరుకున్నారని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీ మాటలు ప్రజలు విశ్వసించడం లేదన్నారు. ఢిల్లీ ప్రజలు మార్పు కోరుకున్నారని అన్నారు. కేజ్రీవాల్ ఢిల్లీ ప్రజలకు తాగునీరు, సరైన రోడ్లు కూడా ఇవ్వలేకపోయారని మండిపడ్డారు. కేజ్రీవాల్ మంచి చేస్తారని రెండుసార్లు గెలిపిస్తే అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నారని చెప్పారు. నీతి నిజాయితీతో రాజకీయం చేస్తానని గెలిచిన కేజ్రీవాల్ ఆ విధంగా చేయలేకపోయారని .. అందుకే ప్రజలు ఆప్‌ను ఘోరంగా ఓడించారని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

27 ఏళ్ల తరువాత బీజేపీ అధికారంలోకి వచ్చింది: అడ్డూరి శ్రీరామ్

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడంతో ఏపీ కమలం నేతలు సంబురాలు చేసుకుంటున్నారు. బీజేపీ ఏపీ కార్యాలయంలో ఆనందోత్సవాలు మిన్నంటాయి. ఢిల్లీ గడ్డ బీజేపీ అడ్డా అనే నినాదాలతో బాణసంచా కాల్చి, బీజేపీ నాయకులు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నేత అడ్డూరి శ్రీరామ్ మీడియాతో మాట్లాడారు. 27 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఢిల్లీలో బీజేపీ అధికారం చేపట్టిందని గుర్తుచేశారు. అవినీతి, అక్రమాల ఆరోపణలు ఎదుర్కొవటంతో ఆమ్ ఆద్మీ పార్టీని ప్రజలు తిప్పి కొట్టారని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఢిల్లీలో అధికారంలో ఉన్నా అవినీతి పార్టీలను ప్రజలు తరిమి కొట్టారని చెప్పారు. రానున్న రోజుల్లో దక్షిణాది రాష్ట్రాల్లో కూడా బీజేపీకి ప్రజలు అధికారం ఇస్తారని తెలిపారు. ఢిల్లీలో బీజేపీకి అధికారం కట్టబెట్టిన ప్రజలకు అడ్డూరి శ్రీరామ్ ధన్యవాదాలు తెలిపారు.

అవినీతే ఆప్ కొంప ముంచింది: శివన్నారాయణ

బీజేపీకి అన్నివర్గాల నుంచి ఆదరణ లభించిందని ఏపీ బీజేపీ అధికార ప్రతినిధి శివన్నారాయణ తెలిపారు. అవినీతి అంతం అంటూ అధికారంలోకి ఆమ్ ఆద్మీ పార్టీ వచ్చిందని.. కానీ ఆ అవినీతిలోనే కేజ్రీవాల్ కూరుకుపోయారని విమర్శించారు. యమున నది కాలుష్యం అంటూ బీజేపీపై విమర్శలు చేశారని.. కానీ ప్రజలు మాత్రం బీజేపీ భారతదేశం విలువలు పెంచిన పార్టీ అని తెలుసుకున్నారని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ సాధారణ పార్టీ అని చెప్పి... ఇక్కడ జగన్ ఏ విధంగా ప్యాలెస్‌లు కట్టుకున్నారో... ఢిల్లీలో కేజ్రీవాల్ కూడా అదే విధంగా వ్యవహరించారని ఆరోపించారు.

కొత్తవారు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

- డబ్బులు పడకపోతే అధికారులను సంప్రదించాలని సూచనలు

హైదరాబాద్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన పథకాల్లో రైతు భరోసా ఒకటి. ఈ పథకం కింద రాష్ట్రంలోని రైతులకు ఏడాదికి రెండు సీజన్ లలో ఎకరానికి రూ. 6వేలు చెప్పున పెట్టుబడి సాయం అందిస్తోంది. తొలి విడతలో ఎకరం భూమి ఉన్న రైతుల ఖాతాల్లో నగదు జమ చేయడం ప్రారంభించారు. క్రమంగా సాగుకు యోగ్యమైన భూమి ఉన్న అన్నదాతల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులను జమ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. రైతుల సంఖ్య పెరిగింది.. బీఆర్ఎస్ హాయాంలో తీసుకొచ్చిన రైతు బంధు పథకాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసి సాగుకు యోగ్యం కాని భూములను తొలగించారు. దీంతో రైతు భరోసా నిధుల జమకు కొంత ఆలస్యం అయింది. అయితే పెట్టుబడి సాయం పొందే రైతుల సంఖ్య మాత్రం పెరిగినట్లు అధికారుల లెక్కలు చెప్తున్నాయి. జనవరి 26న రైతు భరోసా పథకం ప్రారంభోత్సవంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాలో 563 గ్రామాల్లో 9లక్షల 48వేల 333 ఎకరాలకు రూ.4,41,911 మంది అన్నదాతలకు రూ. 6వేల చొప్పున రూ. 569 కోట్ల పెట్టుబడి సాయం అందించారు. తొలుత ఎకరం భూమి ఉన్న రైతులు, ఆ తర్వాత ఆపైన ఉన్నవారికి క్రమంగా నగదు జమ అవుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. రైతు భరోసా డబ్బులు రాలేదా..? రైతు భరోసా డబ్బులు జమ కాని రైతులు సంబంధిత ఏఈఓ,ఏఓ లను సంప్రదించాలి. వాళ్లు సాంకేతిక కారణాలు ఏమైనా ఉన్నాయా ? చూసి వాటిని పరిష్కరించి సంబంధిత రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారని అధికారులు సూచించారు. అంతేకాక కొత్తగా అంటే జనవరి 1 వరకు పాసు పుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. దీంతో మరి కొంత మంది అన్నదాతలకు రైతు భరోసా అందనుంది.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370